RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక








ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 271, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 05 - జనవరి - 2026 , వెల రూ.5/-


### వెనిజులాకు నెల రోజుల ఉచిత ఇంటర్నెట్..
## ఎలాన్ మస్క్ కీలక ప్రకటన




వెనిజులా ప్రజలకు ఎలాన్ మస్క్ ఉచిత ఇంటర్నెట్ కానుక

నెల రోజుల పాటు స్టార్‌లింక్ సేవలు ఫ్రీ

అధ్యక్షుడు మదురో అరెస్ట్ నేపథ్యంలో మస్క్ కీలక నిర్ణయం

### మదురో అరెస్టు వేళ కొలంబియా అధ్యక్షుడికి ట్రంప్ వార్నింగ్
మదురోకు పట్టిన గతి చూశారు కదా అని హెచ్చరిక




అమెరికాలోకి మాదకద్రవ్యాలు పంపిస్తే ఎవరికైనా అదే గతి

కొలంబియాలోని డ్రగ్ లేబరేటరీలపై దాడులు చేస్తామంటూ పరోక్ష హెచ్చరిక

### కోమా నుంచి బయటకొచ్చిన ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం
కోమా నుంచి కోలుకున్న ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డామియన్ మార్టిన్




వారం రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైనం

ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడించిన ఆడమ్ గిల్‌క్రిస్ట్

మార్టిన్ కోలుకోవడం ఒక అద్భుతం అన్న సహచర ఆటగాడు

# దేవుడి మీద ఒట్టు... ఇదే నా కమిట్ మెంట్

- ★ కేసీఆర్ మాటలతోనే చంద్రబాబు బనకచర్ల ప్రతిపాదన చేశారన్న సీఎం రేవంత్ రెడ్డి
- ★ తెలంగాణ ప్రయోజనాలకు భిన్నంగా తాను ఎప్పటికీ వ్యవహరించనని వెల్లడి
- ★ తనకు సొంత ప్రాంత ప్రయోజనాల తర్వాతనే పార్టీ అని పేర్కొన్న రేవంత్ రెడ్డి



హైదరాబాద్: గోదావరిబనకచర్ల ప్రాజెక్టు అంశంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభ వేదికగా ఘాటుగా సమాధానమిచ్చారు. తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా తాను ఎప్పటికీ వ్యవహరించనని స్పష్టం చేస్తూ, గత పాలకుల నిర్ణయాలే నేటి వివాదాలకు కారణమని వివరించారు. నీళ్లు నిజాలు అనే అంశంపై శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో సీఎం రేవంత్ రెడ్డి గోదావరి జలాలు, బనకచర్ల ప్రాజెక్టు, కృష్ణా జలాల పంపకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. గోదావరిలో మిగులు జలాలు ఉన్నాయని, వాటిని వినియోగించుకోవాలంటూ 2016లోనే జల్‌శక్తిశాఖ సమావేశంలో అప్పటి సీఎం కేసీఆర్ మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. మిగతా.. 2లో




### మా పునాది వల్లే ఈ మైలురాయి: భోగాపురం ఎయిర్ పోర్టుపై జగన్ ట్వీట్

- భోగాపురం విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండింగ్‌పై స్పందించిన జగన్
- ఇది ఏపీ అభివృద్ధిలో ఒక మైలురాయి అని వ్యాఖ్య
- మా హయాంలోనే భూసేకరణకు రూ. 960 కోట్లు ఖర్చు చేశామని వెల్లడి
- వేగవంతమైన అనుమతులతో పనులకు బలమైన పునాది వేశామంటూ ట్వీట్

### భోగాపురం ఎయిర్‌పోర్టుకు
## తొలి విమానం...
మంత్రి నారా లోకేశ్ స్పందన

భోగాపురం ఎయిర్‌పోర్టులో విజయవంతంగా తొలి విమానం ల్యాండింగ్

ఢిల్లీ నుంచి వచ్చిన విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, అధికారులు

రన్‌వే, సిగ్నలింగ్ వ్యవస్థలను పరీక్షించేందుకు ట్రయల్ రన్ నిర్వహణ

2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమవుతాయన్న మంత్రి లోకేశ్

వచ్చే 4-5 నెలల్లో సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు




అమరావతి: ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక ముందడుగు పడింది. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం తొలిసారి విమానం ల్యాండ్ అయింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఎయిర్ ఇండియా ఏ320 కమర్షియల్ వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా భోగాపురం ఎయిర్ పోర్టులో ల్యాండ్ అయింది. ఇందులో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి మిగతా.. 2లో

### 2036 ఒలింపిక్స్ నిర్వహణ కోసం
# గట్టిగా ప్రయత్నిస్తున్నాం

- వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్
- క్రీడాకారులను ఉద్దేశించి వర్చువల్ గా ప్రసంగించిన ప్రధాని మోదీ
- భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ: భారతదేశం క్రీడా రంగంలో సరికొత్త శిఖరాలను అధిరోహించే దిశగా అడుగులు వేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మిగతా.. 2లో

### భోగాపురం ఎయిర్ పోర్టుకు
# 2014-19లోనే పనులు ప్రారంభించాం
భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌లో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం

- వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభం
- ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఇది కీలక మైలురాయి అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- 2014-19 ఎన్డీఏ హయాంలోనే విమానాశ్రయానికి ప్రణాళికలు వేశామన్న సీఎం
- రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు



అమరావతి: భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి 2014-19 మధ్య ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే ప్రణాళికలు రచించి, పనులు ప్రారంభించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టులో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా జరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర విమానయాన రంగంలో ఒక కొత్త మైలురాయి అని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని, ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేస్తుందని అన్నారు. మిగతా.. 2లో




### కేసీఆర్‌ను తిడుతున్న వారిని ఎన్నిసార్లు ఉరితీయాలి?: కేటీఆర్

- కరువు నేలల్లో సిరులు పండించిన పరిపాలకుడు కేసీఆర్
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- చెక్ డ్యాములు పేల్చేసే చెత్త ప్రభుత్వమంటూ కాంగ్రెస్ పై ఫైర్

### హరీశ్ రావును మరోసారి
## టార్గెట్ చేసిన కవిత

మాజీ మంత్రి హరీశ్ రావుపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు

ఒక్క మాటకే అసెంబ్లీని బహిష్కరించడం సరికాదని వ్యాఖ్య

హరీశ్ పార్టీలో సొంతంగా గ్రూపు తయారు చేస్తున్నారని ఆరోపణ

కృష్ణా జలాలపై కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని విమర్శ

కర్ణాటక ప్రాజెక్టులపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్



హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సూర్యాపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అసెంబ్లీ బహిష్కరణ నిర్ణయంపై హరీశ్ రావును లక్ష్యంగా చేసుకున్నారు. వ్యక్తిగతంగా హరీశ్ రావును ఒక మాట అన్నందుకే అసెంబ్లీ సమావేశాలను మిగతా.. 2లో

### 108 సర్వీసులపై
## వైసీపీ ప్రచారం...

- ఆధారాలతో తిప్పికొట్టిన కూటమి ప్రభుత్వం
- 108 అంబులెన్సులపై వైసీపీది తప్పుడు ప్రచారమని ప్రభుత్వం వెల్లడి
- రణస్థలం ఘటనలో 7 నిమిషాల్లోనే అంబులెన్స్ చేరిందన్న మంత్రి సత్యకుమార్
- గత ప్రభుత్వ హయాంలోనే 300 అంబులెన్సులు మూలనపడ్డాయని ఆరోపణ



హైదరాబాద్: రాష్ట్రంలో 108 అంబులెన్సుల సేవలకు సంబంధించి ప్రతిపక్ష వైసీపీ, ఆ పార్టీ అనుబంధ మీడియా చేస్తున్న ప్రచారాన్ని కూటమి ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. శ్రీకాకుళం జిల్లా రణస్థలం ఘటనను ఉదాహరణగా చూపిస్తూ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా మిగతా.. 2లో




### భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో
## తొలి టెస్ట్ ఫ్లైట్... సర్వం సిద్ధం

- భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో జనవరి 4న తొలి టెస్ట్ ఫ్లైట్
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఉన్నతాధికారులతో ప్రత్యేక విమానం ఢిల్లీ నుంచి రాక
- 95 శాతానికి పైగా పూర్తయిన నిర్మాణ పనులు

# దేవుడి మీద ఒట్టు... ఇదే నా కమిట్ మెంట్

మొదటి పేజి తరువాయి

సీఎం కేసీఆర్ మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ చెప్పిన మాటలతోనే చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టు ఆలోచన చేశారని పేర్కొన్నారు. కేంద్ర జలశక్తిశాఖ నిర్వహించిన సమావేశాలకు కేసీఆర్ రెండు సార్లు హాజరయ్యారని గుర్తుచేశారు. కృష్ణా జలాల పంపకాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించి, ట్రిబ్యునల్ తుది తీర్పు వచ్చే వరకూ అదే కొనసాగిస్తామని సంతకం చేశారన్నారు. 2020లో వాటా పెంచుకునే అవకాశం వచ్చినా అప్పటి ప్రభుత్వం ఉపయోగించుకోలేదని విమర్శించారు. నాకు నా ప్రాంతమే ముఖ్యం. ఆ తర్వాతనే పార్టీ. అందుకే అప్పట్లో బయటకు వచ్చా. సీఎం కుర్చీలో కూర్చొని తెలంగాణకు అన్యాయం జరిగేలా నేను ఎప్పుడూ ప్రవర్తించను" అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఆపించిన చరిత్ర తమదేనని తెలిపారు. ఆ పనులు నిలిపివేస్తేనే చర్చలకు వస్తామని స్పష్టమైన షరతు పెట్టామని చెప్పారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిజంగా ఆగిందో లేదో నిజనిర్ధారణ కమిటీ ద్వారా విచారణ చేయించుకోవచ్చని సవాల్ విసిరారు. "చచ్చినా.. బతికినా.. తెలంగాణ కోసమే. ఇదే నా కమిట్‌మెంట్. దేవుడి మీద ప్రమాణం చేసి చెబుతున్నా.. తెలంగాణకు అన్యాయం జరగనివ్వను" అని సభలో సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంగా ప్రకటించారు.

## భోగాపురం ఎయిర్ పోర్టుకు 2014-19లోనే పనులు ప్రారంభించాం

మొదటి పేజి తరువాయి

భోగాపురం ఎయిర్ పోర్టులో వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారానికి, ఆయన దార్శనికతకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. భోగాపురం విమానాశ్రయంలో విమాన రాకపోకలకు సంబంధించి నిర్వహించిన వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం కావడంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేగవంతం అవుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# హరీశ్ రావును మరోసారి టార్గెట్ చేసిన కవిత

మొదటి పేజి తరువాయి

బహిష్కరిస్తారా అని కవిత ప్రశ్నించారు. "ఆ అంశంపై వాకౌట్ చేసి, మళ్లీ సభకు రావొచ్చు కదా? బీఆర్ఎస్‌లో హరీశ్ ఓ గ్రూపును తయారు చేస్తున్నారు. బయట సభలు పెడుతూ చట్టసభల్లో మాట్లాడే అవకాశాన్ని వదులుకోవడం సరైంది కాదు" అని ఆమె వ్యాఖ్యానించారు. హరీశ్ ధనదాహం కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి ప్రాజెక్టును మార్చారని, ఆయన నిర్ణయాలతో సాగునీటి ప్రాజెక్టులకు తీవ్ర నష్టం జరిగిందని ఆరోపించారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కవిత విమర్శలు చేశారు. ప్రతిపక్షం లేని సభలో కృష్ణా జలాలపై ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందన్నారు. గత ప్రభుత్వాన్ని నిందించడంపై ఉన్న శ్రద్ధ, కృష్ణా నీటి వాటాలపై చర్చ జరపడంలో లేదని విమర్శించారు. తెలంగాణకు చిత్తశుద్ధి ఉంటే కర్ణాటక చేపడుతున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదాను రద్దు చేయాలని, ఆల్మట్టి డ్యాం ఎత్తు తగ్గించాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని కవిత డిమాండ్ చేశారు. రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నా నీటి సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని ఆమె ప్రశ్నించారు.

## 108 సర్వీసులపై వైసీపీ ప్రచారం...

మొదటి పేజి తరువాయి

ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ఆధారాలతో సహా వాస్తవాలను ప్రజల ముందు ఉంచింది. ఈ ఆరోపణలపై వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. రణస్థలం ఘటనలో ఉదయం 08:05 గంటలకు కాల్ వస్తే.. 08:07 నిమిషాలకు అంబులెన్సుకు విషయం తెలియచేశారని... వెంటనే బయలుదేరిన అంబులెన్స్ ఘటనా స్థలానికి 08:14 చేరుకుందని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 23 నిమిషాల్లోపు చేరుకోవాల్సి ఉండగా, అంతకంటే చాలా వేగంగా అంబులెన్స్ స్పందించిందని వివరించారు. వాస్తవాలు ఇలా ఉంటే, అంబులెన్స్ ఆలస్యమైందని వైసీపీ, ఆ పార్టీ అనుబంధ మీడియా అభూత కల్పనలతో దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలోనే 108 వ్యవస్థ నిర్వీర్యం అయిందని మంత్రి సత్యకుమార్ ఆరోపించారు. జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్లే సుమారు 300 అంబులెన్సులు రోడ్లపైన, ఆసుపత్రుల్లో శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. తమకు చెందిన అరబిందో కంపెనీకి ఏడేళ్ల పాటు 104, 108 టెండర్లను కట్టబెట్టి, అసలైన తయారీ సంస్థతో నిర్వహణ ఒప్పందాన్ని రద్దు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. మరోవైపు, కూటమి ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో వాస్తవాలను ప్రజల ముందుంచారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, రిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో గత ప్రభుత్వ హయాంలో మూలనపడిన అంబులెన్సులను మీడియాకు చూపించారు. కొత్త ప్రభుత్వం కడపకు 6 కొత్త అంబులెన్సులను కేటాయించిందని తెలిపారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ కూడా జిల్లా ఆసుపత్రిలో కొత్తగా వచ్చిన 6 అత్యాధునిక అంబులెన్సులను చూపిస్తూ, వైసీపీకి విమర్శించేందుకు ఏ అంశం లేక తప్పుడు ప్రచారాలు చేస్తోందని విమర్శించారు. మొత్తం మీద, వైసీపీ ఆరోపణలను కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యేలు ఎప్పటికప్పుడు ఆధారాలతో తిప్పికొడుతున్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టుకు తొలి విమానం...

మొదటి పేజి తరువాయి

కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇతర అధికారులు ప్రయాణించారు. విమానాశ్రయం ప్రారంభానికి ముందు రన్‌వే, నావిగేషన్ వ్యవస్థల పనితీరును పరిశీలించేందుకు ఈ ట్రయల్ రన్ నిర్వహించారు. 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేపై విమానం సురక్షితంగా దిగడంతో, ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు దాదాపు 97 శాతం పూర్తయి తుది దశకు చేరుకున్నట్లు స్పష్టమైంది. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ఇక్కడ ఏవియేషన్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలనేది నారా లోకేశ్ ఆలోచన అని పేర్కొన్నారు. ఈ చారిత్రక ఘట్టంపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ, ప్రధాని మోదీ దార్శనికతతో 2014-19 ఎన్డీఏ హయాంలో ప్రారంభించిన ఈ విమానాశ్రయం, 2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధమవుతుందని తెలిపారు. ఇది ఉత్తరాంధ్రను కొత్త శిఖరాలకు చేర్చుతుందని ధీమా వ్యక్తం చేశారు. సుమారు రూ.4,592 కోట్ల వ్యయంతో జీఎంఆర్ సంస్థ పీపీపీ పద్ధతిలో ఈ ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేస్తోంది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించేలా దీనిని తీర్చిదిద్దారు. రానున్న 4-5 నెలల్లోనే వాణిజ్య సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# 2036 ఒలింపిక్స్ నిర్వహణ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నాం

మొదటి పేజి తరువాయి

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఆయన.. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత్ భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 2036 ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడమే లక్ష్యంగా భారత్ ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్ హక్కులను దక్కించుకోవడానికి ఎక్కడా రాజీపడకుండా కృషి చేస్తున్నామన్నారు. అలాగే, 2030 కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని మోదీ స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో భారత్ తన సత్తాను చాటుతోందని, గత దశాబ్ద కాలంలో అండర్-17 ఫిఫా వరల్డ్ కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్లతో సహా 20కి పైగా అంతర్జాతీయ ఈవెంట్లను మన దేశం విజయవంతంగా నిర్వహించిందని గుర్తు చేశారు. వాలీబాల్ క్రీడ గొప్పతనాన్ని వివరిస్తూ.. ఇది కేవలం ఆట మాత్రమే కాదని, సహకారం, సమతుల్యత (బ్యాలెన్స్)తో కూడిన ప్రక్రియ అని మోదీ అభివర్ణించారు. బంతిని కింద పడకుండా గాలిలోనే ఉంచేందుకు చేసే ప్రయత్నంలో క్రీడాకారుల పట్టుదల కనిపిస్తుందన్నారు. 'టీమ్ ఫస్ట్' అనే నినాదంతో ప్రతి క్రీడాకారుడు జట్టు విజయం కోసమే ఆడాలని సూచించారు. వ్యక్తిగత నైపుణ్యాలు వేరైనా, సమష్టి కృషితోనే విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ 72వ జాతీయ వాలీబాల్ టోర్నీలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, సంస్థల నుంచి 58 జట్లు పాల్గొంటున్నాయి. సుమారు 1,000 మందికి పైగా క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ టోర్నీ ద్వారా భారతీయ వాలీబాల్‌లో ఉన్న అత్యుత్తమ ప్రమాణాలు, క్రీడాస్ఫూర్తి వెలుగులోకి వస్తాయని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

## బ్రెయిన్ డెడ్ బాలుడి అవయవదానం... కుటుంబాన్ని అభినందించిన సీఎం చంద్రబాబు

అమరావతి: రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన తమ కుమారుడి అవయవాలను దానం చేసి, ఐదుగురికి ప్రాణం పోసిన కర్నూలు జిల్లాకు చెందిన కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనస్ఫూర్తిగా అభినందించారు. ఆ కుటుంబం తీసుకున్న నిర్ణయం ఎంతో ఆదర్శనీయమని, సమాజానికి స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు చెందిన 15 ఏళ్ల బాలుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్ అయ్యాడు. ఈ విషాద సమయంలోనూ ఆ బాలుడి కుటుంబ సభ్యులు ధైర్యంగా ముందుకొచ్చి అవయవదానానికి అంగీకరించారు. వారి నిర్ణయం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఐదుగురికి కొత్త జీవితం లభించింది. ఈ గొప్ప త్యాగం గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ కుటుంబాన్ని ప్రశంసలతో ముంచెత్తారు. ఇదే సమయంలో, తిరుపతిలోని శ్రీ పద్మావతి హృదయాలయ వైద్యులను కూడా సీఎం అభినందించారు. గుండె జబ్బుతో బాధపడుతున్న ఒక యువతికి విజయవంతంగా గుండె మార్పిడి శస్త్రచికిత్స చేసినందుకు వైద్య బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా

అమరావతి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా నదీ జలాల వివాదంపై చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ దుమారం రేపాయి. తన విజ్ఞప్తి మేరకే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల పథకం (ఆర్ఎల్ఐఎస్) పనులను నిలిపివేశారని రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రకటించడం ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. "నా మీద ఉన్న గౌరవంతో చంద్రబాబు ఆ పనులు ఆపేశారు" అని ఆయన సంచనల వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వివాదంపై స్పందించారు. కృష్ణా జలాల విషయంలో అసలు ఏం జరిగిందో త్వరలోనే మీడియా ద్వారా అన్ని వాస్తవాలు వివరిస్తానని ఆయన తెలిపారు. చంద్రబాబు వివరణ తర్వాత ఈ వివాదం ఎలాంటి మలుపు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# చచ్చినా.. బతికినా.. తెలంగాణ కోసమే

హైదరాబాద్: "చచ్చినా తెలంగాణ కోసం చస్తాం. ఈ మట్టిలోనే కలుస్తాం. ఈ ప్రజల కోసమే పోరాడతాం. ఇదీ.. ఇక్కడున్న వారి అందరి చిత్తశుద్ధి. మా అందరికీ భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు. తెలంగాణ నీళ్లు, నిధులు, అభివృద్ధి విషయంలో మాకందరికీ ఏకాభిప్రాయం ఉంది. నూటికి నూరు శాతం ఈ తెలంగాణ కోసం నిక్కచ్చిగా.. నిటారుగా నిలబడతాం తప్ప.. ఎవరికీ తలవంచం"అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర నీటి హక్కులను కాపాడతామన్నారు. "పాలమూరు-రంగారెడ్డికి 45 టీఎంసీలు మొదటి విడత.. 45 టీఎంసీలు మలివిడత అనుమతులు రావాల్సిందే. అనుమతి ఇవ్వకపోతే జూరాల నుంచి 70 టీఎంసీలను మేము తరలిస్తాం. జూరాలకు వచ్చిన జలాలను వచ్చినట్టు ఇటే తరలిస్తా. ఆపడానికి జగన్ వస్తారా? చంద్రబాబు వస్తారా? నరేంద్రమోదీ వస్తారా? ఎవరు అడ్డుకుంటారో నేను చూస్తా. 'తెలంగాణ అభివృద్ధి, రైతుల పట్ల తమ చిత్తశుద్ధిని ఎవరైనా ప్రశ్నిస్తే.. తోలు తీస్తా' అన్న వారి నాలుక కోస్తా. నా పదాలు అన్‌పార్లమెంటరీ అయితే రికార్డుల నుంచి తొలగించండి. కానీ ప్రజల మదిలో శాశ్వతంగా ఉంచడానికి అధికారికంగా ఇక్కడ మాట్లాడుతున్నా. రాజకీయంగా ఎన్ని అభిప్రాయ భేదాలైనా ఉండొచ్చు కానీ తెలంగాణ హక్కుల కోసం అందరం కలిసి పోరాడాలి. ఏకతాటిపై నిలబడాలి. కానీ సభలో ఉండకుండా భారాస, భాజపా పారిపోయాయి. ఈ కుర్చీలో ఉన్నంత కాలం.. తెలంగాణకు నష్టం కలిగించే చిన్న తప్పు కూడా చేయను. ఇది దేవుడి మీద ఆన. తెలంగాణ హక్కులకు భంగం కలగనివ్వను" అని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. అసెంబ్లీలో కృష్ణానదీ జలాలపై శనివారం నిర్వహించిన స్వల్పకాలిక చర్చలో సుమారు 2 గంటల పాటు సీఎం మాట్లాడారు. "వైఎస్ జగన్‌కు పంచభక్ష పరమాన్నాలు పెట్టి.. కేసీఆర్ భుజం తట్టి ప్రోత్సహిస్తే.. నేను చంద్రబాబుపై ఒత్తిడి తెచ్చి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపించా. అదీ నా చిత్తశుద్ధి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఆపండి.. అని అడిగితే మా మీద గౌరవంతో చంద్రబాబు ఆ పనులు ఆపించారు. ఆ పనులు ఆగాయో.. లేదో తేల్చేందుకు నిజనిర్ధారణ కమిటీని పంపించండి. ఆయన నాయకత్వంలో పనిచేసిన నేను.. ఆ నాయకత్వాన్ని, ఆ పార్టీని వదిలిపెట్టాను. అలాంటిది నేను తెలంగాణకు అన్యాయం చేస్తానా? మొదట నాకు తెలంగాణ. ఆ తర్వాతే పార్టీ. నాలాంటి వాళ్లు తెలంగాణ ప్రజల హక్కులను తాకట్టు పెడతారా? తెలంగాణను సస్యశ్యామలం చేయాలని కంకణంకట్టుకొని బయలుదేరా. కేసీఆర్ శాసనసభకు హాజరై ఏమైనా సూచనలు ఇస్తారని అనుకున్నా. ఈ ప్రభుత్వం ఆ సూచనలు పరిగణనలోకి తీసుకుటుందని చెప్పాం. అందుకే వారి డిమాండ్ మేరకు సమావేశం ఏర్పాటు చేసుకున్నాం.

ఎవరి తోలుతీయాలో ప్రజలే నిర్ణయించేవారు

కృష్ణా జలాలపై చర్చ పెట్టాలని ప్రతిపక్షమే కోరింది. కేసీఆర్ పార్టీ కార్యాలయంలో సమావేశం పెట్టి కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని చెప్పారు. బీఏసీలో కృష్ణా జలాలపై చర్చ జరగాలని ప్రతిపక్షమే అడిగింది. కానీ ముఖాముఖి చర్చలో పాల్గొనేందుకు సభకు రాలేదు. 'సభలు పెట్టండి. తోలుతీస్తాం..' అన్నారు. సభలోకి వచ్చి చర్చల్లో పాల్గొంటే ఎవరి తోలు తీయాలో 4 కోట్ల మంది ప్రజలే నిర్ణయించేవారు. కృష్ణాజలాల కేటాయింపుపై 1976లో బచావత్ ట్రిబ్యునల్ ఏర్పాటైంది. ఇప్పుడు 2026 లోకి వచ్చినా ఈ పంచాయితీ తెగలేదు. ఇదో రావణ కాష్టంగా మారింది.

తప్పుడు లెక్కలు ఇచ్చింది కేసీఆర్ బంధువే..

అప్పటి నీటిపారుదలశాఖ ఈఎన్‌సీ.. కేసీఆర్‌కు సమీప బంధువు అయిన మురళీధర్‌రావు రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ హక్కులు కాలరాయాలని తప్పుడు లెక్కలతో అప్పటి ప్రణాళికశాఖకు లేఖరాశారు. ఈ అబద్ధాల కాగితంపై కేంద్రం వద్ద 2015 జూన్ 18, 19 తేదీల్లో చర్చ జరిగినపుడు 299 టీఎంసీలు చాలని తెలంగాణ ప్రతినిధిగా ఎస్‌కే జోషి సంతకం పెట్టారు. ఈ సంతకం తెలంగాణకు మరణ శాసనం అయింది. తెలంగాణకు మంజూరైన 24 ప్రాజెక్టుల సామర్థ్యం ప్రకారం 490 టీఎంసీలు ఇవ్వాలని కోరలేదు. 2016లోనూ ఇలాగే సంతకం పెట్టారు. ఈ సమావేశానికి చంద్రబాబు, కేసీఆర్ హాజరయ్యారు. నీటి పంపకాలపై తీర్పు వచ్చే వరకు పాత ఒప్పందం ప్రకారం ముందుకు వెళ్తామని 2020లోనూ చెప్పారు. అది ఏపీకి వందకు రెండు వందల శాతం అనుకూలంగా మారింది. తెలంగాణ ప్రాంతం కోసం ప్రాణాలిచ్చేందుకు సిద్ధమైనట్లు చెప్పుకొనే కేసీఆర్ తెలంగాణకు ప్రాణప్రదమైన నీళ్లను తాకట్టు పెట్టారు.

రాష్ట్ర భవిష్యత్తు తాకట్టు పెట్టారు

2016లో జరిగిన ఎపెక్స్ కమిటీ సమావేశంలో సముద్రంలో కలిసే గోదావరి నీటిని ఏవిధంగా వినియోగించుకోవాలన్న విషయమై కేసీఆర్ చర్చ చేయడంతో చంద్రబాబు మదిలో ఆలోచన వెలిగి.. బనకచర్లకు పునాది పడింది. చంద్రబాబు గతంలో పాత యజమాని కావడంతో 2016లో కేసీఆర్ భయపడి ఉండొచ్చు. జగన్ వచ్చిన తరువాత 2020లోనూ కేసీఆర్ గట్టిగా మాట్లాడలేదు. నీటి పంపకాలు తేలేందుకు ఇంకా ఎన్నేళ్లు పడుతుందో తెలియని పరిస్థితుల్లో తీర్పు పేరిట రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టారు. అంతర్జాతీయ జలవిధానం ప్రకారం పరీవాహక ప్రాంతం ప్రకారం నీటి కేటాయింపులు జరగాలి. ఈ లెక్కన తెలంగాణకు 71శాతం.. ఏపీకి 29 శాతం రావాలి. ఉమ్మడి రాష్ట్రానికి చేసిన 811 టీఎంసీల కేటాయిపుల్లో తెలంగాణకు 555 టీఎంసీలు రావాలి. నీటి లభ్యత 1005 టీఎంసీలు తీసుకుంటే 763 టీఎంసీలు రావాలి. ఎపెక్స్ కౌన్సిల్ వద్ద కేసీఆర్ ఈ వాదన వినిపించలేదు. ఇప్పుడేమో తెలంగాణకు రావాల్సిన హక్కులను కేంద్రం, ఎపెక్స్ కౌన్సిల్ వద్ద తాకట్టుపెట్టామని మాపై అబద్ధ ప్రచారం చేస్తున్నారు. నిజాలు బయటపెట్టేలోపే అబద్ధాన్ని ఊరంతా తిప్పాలని పన్నాగం పన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏపీ శ్రీశైలం బ్యాక్‌వాటర్ ద్వారా రోజుకి 4.47 టీఎంసీలు చౌర్యం చేస్తే.. కేసీఆర్ తన హయాంలో ఏపీ రోజుకి 13.17 టీఎంసీలు దోచుకునేలా బహుమానం ఇచ్చారు.

ప్రతిపాదించింది మాజీ ఎంపీ విఠల్‌రావు..

రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల కోసం ప్రాజెక్టు కట్టాలని మాజీ ఎంపీ విఠల్‌రావు ప్రతిపాదన చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు పేరు పెట్టాల్సి వస్తే ఆయన పేరు పెట్టాలి. ఈ ప్రాజెక్టు పనులు సకాలంలో పూర్తయితే రూ.85 వేల కోట్లు అవసరం. లేదంటే రూ.లక్ష కోట్లకు చేరుతుంది. 2022 వరకు ప్రాజెక్టు అంచనాలు రూపొందించలేదు. ఏడేళ్లు అంచనాలు లేకుండా ఈ ప్రాజెక్టులో రూ.20 వేల కోట్లు ఖర్చు చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును రాష్ట్ర నిధులతో కట్టుకుంటామని చెప్పారు. మహబూబ్‌నగర్ కరవు ప్రాంతం. ఏఐబీపీ కింద ప్రాజెక్టును చేర్చితే 90శాతం కేంద్ర నిధులు వచ్చేవి. పోలవరానికి ఇచ్చినట్లు రాష్ట్రానికి ఇచ్చే పరిస్థితి తలెత్తేది. లేకుంటే నరేంద్రమోదీ తెలంగాణలో కాలుపెట్టలేని పరిస్థితి ఉండేది. సొంత నిధులతో నిర్మిస్తామని ఆర్ఈసీ నుంచి స్వల్పకాల వ్యవధికి (12ఏళ్లు) 11.50 నుంచి 11.90 శాతం వడ్డీకి నిధులు తెచ్చారు. ఈ వడ్డీరేటుకు జూదం ఆడేవారు కూడా అప్పు తీసుకోరు. మేం అధికారంలోకి వచ్చిన తరువాత తక్కువ వడ్డీకి 36 ఏళ్ల కాలపరిమితికి ఆ రుణాన్ని పునర్‌వ్యవస్థీకరించాం. మైనర్ ఇరిగేషన్‌లో పొదుపు ద్వారా 45 టీఎంసీలు, పోలవరం నుంచి కృష్ణాకు మళ్లించే గోదావరి జలాల్లో ఎగువ రాష్ట్రాలు వినియోగించుకునే 45 టీఎంసీలు కలుపుకొని ఈ ప్రాజెక్టుకు 90 టీఎంసీలకు కేసీఆర్ ప్రభుత్వం అనుమతులు కోరింది. మిషన్ కాకతీయ చెరువుల పునరుద్ధరణతో 150 టీఎంసీలు వాడుతున్నారంటూ ఏపీ ప్రభుత్వం.. సీడబ్ల్యూసీకి వివరాలు అందించింది. దీనివల్ల 90 టీఎంసీలకు అనుమతులు ఎలా వస్తాయి? ఈ విషయంపై మేము అధికారంలోకి వచ్చాక.. కేంద్రంతో సంప్రదింపులు జరిపి.. చెరువులకు సంబంధించి క్లస్టర్ వారీగా వివరాలు అందజేసి, 45 టీఎంసీలకు ముందుగా అనుమతి ఇవ్వాలని కోరాం" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

కేంద్రానికి తీర్మానం.. సభ ఆమోదం

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సభలో పాలమూరు-రంగారెడ్డిపై ఏకగ్రీవ తీర్మానం ప్రతిపాదించారు. "తెలంగాణలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తీవ్ర కరవు ప్రాంతం. అత్యంత వెనుకబడిన ప్రాంతం. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని.. నాటి ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత..ఈ ప్రాజెక్టు అంచనాలు, నిర్మాణ వ్యయాలు విపరీతంగా పెరిగిపోయాయి. వీటిని పరిగణనలోకి తీసుకొని పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ 90 టీఎంసీలతో సాగు, తాగునీటి కోసం సంబంధిత అన్ని అనుమతులను సత్వరమే ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా శాసనసభ తీర్మానించింది. ఇరు రాష్ట్రాల అంతర్రాష్ట్ర జల వివాదాలన్నీ పరిష్కరించే వరకూ ఏపీ ప్రభుత్వం చేపట్టబోతున్న పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు.. పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టు.. లేదా మరే ఇతర రూపంలోనైనా గోదావరి జలాలను తరలించేందుకు ఎలాంటి అనుమతులు ఇవ్వరాదు" అని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా సభ తీర్మానించింది. ప్రైవేటు యూనివర్సిటీ సవరణ బిల్లును మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రవేశపెట్టారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అసెంబ్లీని సోమవారానికి వాయిదా వేశారు.

## వెనిజులాకు నెల రోజుల ఉచిత ఇంటర్నెట్.. ఎలాన్ మస్క్ కీలక ప్రకటన

ఢిల్లీ: టెస్లా, స్పేస్ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ వెనిజులా ప్రజలకు భారీ ఊరట కల్పిస్తూ కీలక ప్రకటన చేశారు. దేశంలో నెలకొన్న సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో, ప్రజలకు నిరంతరాయంగా ఇంటర్నెట్ కనెక్టివిటీ అందించేందుకు నెల రోజుల పాటు స్టార్‌లింక్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను ఉచితంగా అందిస్తున్నట్టు ఆదివారం ప్రకటించారు. వెనిజులా ప్రజలకు మద్దతుగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' లో వెల్లడించారు. అమెరికా సైనిక చర్యలో వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో పట్టుబడిన కొద్దిసేపటికే మస్క్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. మదురో అరెస్టును స్వాగతించిన మస్క్, ఆయన పాలన ముగియడంతో ఇకనైనా వెనిజులా అభివృద్ధి పథంలో పయనించగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. "వెనిజులా ఇప్పుడు శ్రేయస్సును పొందగలదు" అని స్పానిష్ భాషలో వ్యాఖ్యానించారు. లో-ఎర్త్ ఆర్బిట్ శాటిలైట్ల ద్వారా పనిచేసే స్టార్‌లింక్ నెట్‌వర్క్, దేశంలో రాజకీయ అనిశ్చితి నెలకొన్న ఈ సమయంలో కనెక్టివిటీ సమస్యలు లేకుండా చూస్తుంది. ఫిబ్రవరి 3 వరకు ఈ ఉచిత సేవలు అందుబాటులో ఉంటాయి. మదురో ప్రభుత్వంపై మస్క్ మొదటి నుంచి తీవ్ర విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఆయన స్పందన ఎవరినీ ఆశ్చర్యపరచలేదు. మదురో ప్రభుత్వ విధానాల వల్లే దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందని ఆయన చాలాకాలంగా ఆరోపిస్తున్నారు. 2024 ఎన్నికల సమయంలో ప్రతిపక్షానికి బహిరంగంగా మద్దతు పలికిన మస్క్, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, ప్రతిపక్ష నేత మారియా కొరినా మచాడోకు అండగా నిలిచారు. సహజ వనరులు పుష్కలంగా ఉన్న వెనిజులా, సరైన నాయకత్వం లేకపోవడం వల్లే అభివృద్ధికి దూరమైందని మస్క్ గతంలో పలుమార్లు పేర్కొన్నారు.

## మదురో అరెస్టు వేళ కొలంబియా అధ్యక్షుడికి ట్రంప్ వార్నింగ్

ఢిల్లీ: వెనెజువెలా అధ్యక్షుడు నికొలస్ మదురోను అరెస్టు చేసి అమెరికాకు తరలించిన నేపథ్యంలో పొరుగునే ఉన్న కొలంబియాకు కూడా అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. మాదకద్రవ్యాలను అమెరికాలోకి డంప్ చేసే వారు ఎవరైనా సరే వారికి ఇదే గతి పడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రోను ఉద్దేశించి ట్రంప్ పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. 'మదురో తన దేశంలో కొకైన్ తయారుచేసి అమెరికాకు పంపించాడు. అమెరికన్లను మత్తులో ముంచేయ్యాలని చూశాడు. ఇప్పుడు మదురోకు పట్టిన గతి చూశారు కదా. మా దేశంలోకి అక్రమంగా మాదకద్రవ్యాలు పంపించేవారికి ఇదే గతి పడుతుంది' అని ట్రంప్ స్పష్టం చేశారు. కొలంబియా కూడా మాదకద్రవ్యాలను తయారుచేసి అమెరికాలోకి డంప్ చేస్తోందని ట్రంప్ ఇటీవల ఆరోపించారు. ఈ నేపథ్యంలో కొలంబియాలోని డ్రగ్స్ తయారీ లేబరేటరీలపై దాడులు చేసే అంశాన్ని కొట్టిపారేయలేమని చెప్పారు.

వెనెజువెలాపై దాడిని ఖండించిన పెట్రో..

వెనెజువెలా రాజధాని కరాకస్ పై అమెరికా బలగాల దాడులను కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో ఖండించారు. ఈ చర్య లాటిన్ అమెరికా సార్వభౌమాధికారంపై జరిగిన దాడేనని విమర్శించారు. ఇది హ్యూమానిటేరియన్ క్రైసిస్ కు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, యాంటీ డ్రగ్ స్ట్రాటజీలో భాగంగా అమెరికా ఇటీవల కరేబియన్ సముద్రంలో తన నౌకలను మోహరించిన విషయం తెలిసిందే. ఈ చర్యను విమర్శించిన పెట్రో.. కొలంబియాలోని డ్రగ్స్ తయారీ లేబరేటరీలపై దాడులు చేస్తామంటూ ట్రంప్ చేసిన పరోక్ష హెచ్చరికలను కూడా ఆక్షేపించారు. కొలంబియా భూభాగంపై దాడులు జరపడమంటే ఆక్రమణకిందే చూస్తామని పెట్రో స్పష్టం చేశారు.

## కోమా నుంచి బయటకొచ్చిన ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం

ఢిల్లీ: ఆస్ట్రేలియా మాజీ క్రికెట్ దిగ్గజం డామియన్ మార్టిన్ ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. మెనింజైటిస్ కారణంగా తీవ్ర అస్వస్థతకు గురై, వారం రోజులుగా కోమాలో ఉన్న ఆయన ప్రస్తుతం కోలుకున్నాడు. ప్రస్తుతం మార్టిన్ స్పృహలోకి వచ్చి మాట్లాడగలుగుతున్నారని, చికిత్సకు స్పందిస్తున్నారని ఆయన సహచర ఆటగాడు ఆడమ్ గిల్‌క్రిస్ట్ వెల్లడించాడు. డిసెంబర్ 27న తీవ్ర అస్వస్థతకు గురైన డామియన్ మార్టిన్‌ను గోల్డ్ కోస్ట్ యూనివర్సిటీ ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు ఆయనకు ఇండ్యూస్డ్ కోమాలో ఉంచి చికిత్స అందించారు. తాజాగా ఆయన కోమా నుంచి బయటపడటంతో అభిమానులు, క్రీడాలోకం ఊపిరి పీల్చుకుంది. "కోమా నుంచి బయటపడిన తర్వాత మార్టిన్ అద్భుతంగా కోలుకుంటున్నాడు. ఇది ఒక అద్భుతంలా ఉందని ఆయన కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అతని రికవరీ ఎంతో సానుకూలంగా ఉంది. త్వరలోనే ఐసీయూ నుంచి సాధారణ వార్డుకు తరలించే అవకాశం ఉంది" అని గిల్‌క్రిస్ట్ తెలిపాడు. అభిమానులు చూపిన ప్రేమ, పంపిన సందేశాలు మార్టిన్ కోలుకోవడంలో ఎంతో సహాయపడ్డాయని అతని అర్ధాంగి అమండా చెప్పినట్లు గిల్‌క్రిస్ట్ పేర్కొన్నాడు. సొగసైన స్ట్రోక్ ప్లేతో పేరుగాంచిన మార్టిన్, ఆస్ట్రేలియా తరఫున 67 టెస్టులు, 208 వన్డే మ్యాచ్‌లు ఆడాడు. టెస్టుల్లో 13 సెంచరీలతో 4,406 పరుగులు, వన్డేల్లో 5 సెంచరీలతో 5,346 పరుగులు చేశాడు. ముఖ్యంగా 2004లో భారత్‌తో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలవడం అతని కెరీర్‌లో ఒక ముఖ్యమైన ఘట్టం.

# మా పునాది వల్లే ఈ మైలురాయి

## భోగాపురం ఎయిర్ పోర్టుపై జగన్ ట్వీట్

అమరావతి: విశాఖపట్నంలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండ్ అవ్వడంపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో ఒక మైలురాయి అని, విజన్ వైజాగ్ లక్ష్య సాధన దిశగా పడిన కీలక అడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు ప్రస్తుత దశకు చేరుకోవడానికి తమ ప్రభుత్వ హయాంలో వేసిన బలమైన పునాదే కారణమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగన్ స్పందిస్తూ, "మా పాలనా కాలంలో ఈ ప్రాజెక్టుకు వేగవంతమైన అనుమతులు సాధించాం. భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం కోసం సుమారు రూ. 960 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ప్రాజెక్టుకు పటిష్ఠమైన పునాది వేశాం. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తయింది. ఆ రోజు మేం చేసిన కృషే ఇవాళ్టి ఈ కీలక మైలురాయిని చేరుకోవడానికి ముఖ్య కారణం" అని వివరించారు. ఎయిర్‌పోర్టు నిర్మాణంలో అసాధారణ కృషి చేసిన జీఎంఆర్ గ్రూప్‌కు జగన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా, విశాఖపట్నం పోర్టును భోగాపురం విమానాశ్రయంతో అనుసంధానించే బైపాస్ జాతీయ రహదారి ప్రాజెక్టుకు 2023 మార్చిలో ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేసీఆర్‌ను తిడుతున్న వారిని ఎన్నిసార్లు ఉరితీయాలి?: కేటీఆర్

హైదరాబాద్: కరువు నేలల్లో సిరులు పండించి రైతుల జీవితాల్లో సంతోషాన్ని నింపిన గొప్ప పరిపాలకుడు కేసీఆర్.. అలాంటి కేసీఆర్ ను తిడుతున్న వారిని ఎన్నిసార్లు ఉరితీయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ భవన్ లో 'నదీ జనాలు-కాంగ్రెస్ ద్రోహాలు'అంశంపై ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో కేటీఆర్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మాట తప్పిన కాంగ్రెస్ ను ఎన్నిసార్లు ఉరితీయాలని కేటీఆర్ ప్రశ్నించారు. రైతులకు రుణమాఫీ చేస్తామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని.. 420 హామీలు ఇచ్చి ఎగ్గొట్టినందుకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని 420 సార్లు ఉరితీయాలని అన్నారు.

చెక్ డ్యాములను పేల్చేసే చెత్త ప్రభుత్వం

చరిత్రలో ఎన్నో చూశాం కానీ చెక్ డ్యామ్‌లను పేల్చేసే ఇలాంటి చెత్త ప్రభుత్వం ఇంకెక్కడా చూడలేమని కేటీఆర్ అన్నారు. నదీజలాలపై కాంగ్రెస్ దశాబ్దాలుగా చేస్తున్న ద్రోహాలకు కొన్ని వాస్తవాలు తెలంగాణ ప్రజల ముందు పెడుతున్నామని చెప్పారు. అవమానాలు భరించి ఆకలి బాధలు మాయం చేసిన మహానాయకుడు, తెలంగాణను అన్నపూర్ణగా మార్చిన నాయకుడు, రైతుబంధు కేసీఆర్ ను రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

కూల్చివేతలు, పేల్చివేతలే.. సమైక్య వాదుల బూట్లు పాలిష్ చేసిన అల్పుడి చేతిలో తెలంగాణ ఉండటం బాధగా ఉందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డికి బేసిన్లు, బేసిక్స్ తెలవదని ఎద్దేవా చేశారు. వట్టెం, సుంకిశాలకు నష్టం జరిగితే బాగు చేయలేని అసమర్థ నాయకుడని విమర్శించారు. పేల్చివేతలు, కూల్చివేతలు, ఎగవేతలు తప్ప రాష్ట్రంలో ఏమీ జరుగడం లేదని కేటీఆర్ ఆరోపించారు.

## భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో రేపే తొలి టెస్ట్ ఫ్లైట్...

ఢిల్లీ: ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల నెరవేరే దిశగా కీలక ముందడుగు పడింది. విజయనగరం జిల్లాలోని భోగాపురంలో నిర్మిస్తున్న అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి టెస్ట్ ఫ్లైట్ ల్యాండింగ్ కోసం సర్వం సిద్ధమైంది. జనవరి 4వ తేదీ, ఆదివారం ఉదయం 11 గంటలకు ఈ చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కానుంది. ఈ ట్రయల్ రన్‌లో భాగంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఉన్నతాధికారులతో కూడిన బృందం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో ఇక్కడకు చేరుకోనుంది. జీఎంఆర్ గ్రూప్ అనుబంధ సంస్థ అయిన జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ ఈ విమానాశ్రయాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. ఇప్పటికే సుమారు 95 శాతం పనులు పూర్తయినట్లు అధికారులు ధృవీకరించారు. వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించడానికి ముందు విమానాశ్రయం సంసిద్ధతను అంచనా వేయడంలో ఈ ట్రయల్ రన్ అత్యంత కీలకం. ఈ కమర్షియల్ వ్యాలిడేషన్ ఫ్లైట్ ద్వారా రన్‌వే పటిష్టత, నావిగేషన్ సిస్టమ్స్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ఈ ప్రక్రియను ఆపరేషనల్ రెడీనెస్ అండ్ ఎయిర్‌పోర్ట్ ట్రాన్స్‌ఫర్ గా వ్యవహరిస్తారు.

భవిష్యత్ ప్రణాళికలు, ప్రత్యేకతలు..

సుమారు రూ.4,592 కోట్ల అంచనా వ్యయంతో 2,203 ఎకరాల విస్తీర్ణంలో ఈ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేను నిర్మించారు. దీనివల్ల బోయింగ్ 777, ఎయిర్‌బస్ ఏ380 వంటి భారీ విమానాలు సైతం సులభంగా రాకపోకలు సాగించగలవు. తొలి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించేలా టెర్మినల్ భవనాన్ని తీర్చిదిద్దుతున్నారు. 2026 జూన్ నాటికి వాణిజ్య విమాన సర్వీసులను ప్రారంభించి, ఆగస్టు కల్లా పూర్తిస్థాయిలో ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా కేవలం ప్రయాణ సౌకర్యాలే కాకుండా, ఈ ప్రాంతంలో భారీగా ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు గతంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. "స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే మా లక్ష్యం. ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు ప్రధానమంత్రి మోదీని ఆహ్వానిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, జీఎంఆర్ గ్రూప్ వ్యవస్థాపక ఛైర్మన్ జి.ఎం. రావు మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు అనుగుణంగా, ఇక్కడ 500 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ ఏరోస్పేస్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నాం.

## మార్కాపురం జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తూట్లు జిడిపి లో వెనుకబడే ప్రమాదం -డా. షేక్ మహబూబ్ వలి



నేటి శుభోదయ మార్కాపురం: మార్కాపురం : ఎన్నికల సమయంలో ఐదు నియోజకవర్గాలతో మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక నాలుగు నియోజకవర్గాలతో జిల్లా ఏర్పాటు చేసి పశ్చిమ ప్రకాశం ప్రజలకు అన్యాయం చేసిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డా. షేక్ మహబూబ్ వలి విమర్శించారు. నల్లమల అటవీ ప్రాంతంతో పరిమితమైన ఈ జిల్లాకు పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, రవాణా వసతులు లేకపోవడంతో 28 జిల్లాల్లో జిడిపి లో వెనుకబడే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. మార్కాపురానికి సమీపంలో ఉన్న దొనకొండ లో 54 వేల ఎకరాల ప్రభుత్వ భూములు, బ్రిటిష్ కాలం నాటి ఎయిర్ స్ట్రిప్ ఉన్నా, ఆ ప్రాంతాన్ని జిల్లాలో చేర్చకపోవడం వల్ల జిల్లాకు వచ్చే ఆదాయ అవకాశాలు కోల్పోయినట్టయ్యిందన్నారు. ప్రజలకు వైద్య సేవల కోసం ఆశగా ఉన్న మార్కాపురం మెడికల్ కాలేజీని ుుు విధానంలో ప్రైవేటు చేతులకు అప్పగించడం బాధాకరమని, అలాగే శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని జిల్లాలో కలపకపోవడం చారిత్రక తప్పిదమని,తలలేని మొండంలా మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసి అభివృద్ధి అవకాశాలు దూరం చేశారు అని,ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేయకపోతే ప్రజల ఆగ్రహాన్ని తప్పించుకోలేరు" అని అన్నారు. డా. షేక్ మహబూబ్ వలి

## బెతల్ చర్చిలో శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ దుప్పట్ల పంపిణీ




నేరేడ్ మెట్, జనవరి 04:**(నేటి శుభోదయ):** సమాజంలో పేదలు, నిరుపేదలకు చేయూతనివ్వాలనే లక్ష్యంతో శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సేవకులు షేర్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం బెతల్ చర్చి నందు ఘనంగా జరిగింది. ట్రస్ట్ చైర్మన్ బిర్రు బాల మల్లయ్య మరియు ట్రస్ట్ అడ్వైజర్ సెర్ల అనిల్ సంయుక్తంగా 50 పేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. చలికాలంలో నిరుపేదలకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బిర్రు బాల మల్లయ్య మాట్లాడుతూసమాజంలో సేవాభావాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. అలాగే విక్టర్ ఇజ్రాయెల్ మాట్లాడుతూపేదల అవసరాలను గుర్తించి ముందుకొచ్చే సేవా సంస్థలు సమాజానికి ఆదర్శమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సుకుమార్, విక్టర్ ఇజ్రాయెల్, రాజ్ యోజస్, సంపోను, విజయరాణి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలను పరిశీలించిన

### నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 04 నేటి శుభోదయ: నిజామాబాద్ 2వ డివిజన్ బోర్గం (కె) గ్రామములో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ.సూపర్వైజర్ తో మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలను అడిగితెల్సుకున్నారు.అనంతరం ఇందిరమ్మ గృహాల గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.అంబేద్కర్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు వారి కమిటీ హాల్ ని సందర్శించరు.అనంతరం డివిజన్ గ్రామ కాంగ్రెస్ సభ్యులు బొబ్బిలి రామకృష్ణకి సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజు,మట్ట రాము,నగేష్,నవీన్ గౌడ్,కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.



## మంథని లో సీనియర్ పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన డివిజన్ ప్రెస్ క్లబ్ బృందం



మంథని, జనవరి-04, నేటిశుభోదయ: మంథనిలో సీనియర్ పాత్రికేయుని కుటుంబాన్ని మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ బృందం ఆదివారం డివిజన్ ప్రెస్ క్లబ్ బృందం పరామర్శించారు. మంథని కి చెందిన సీనియర్ పాత్రికేయ మిత్రుడు సహస్ర గలం దినపత్రిక తూర్పాటి రాము , సత్యం, దామోదర్,సంజీవ్ ల తండ్రి మొట్టమొదటి ఫోటోగ్రాఫర్ తూర్పాటి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి పెద్దకర్మ లో మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు మోత్కూరి శ్రీనివాస్, కొడారి మల్లేష్ యాదవ్, మహవాది సతీష్, రామడుగు శ్రీనివాస్, రాజబాబు, రవీందర్, శంకర్, లక్ష్మణ్, వేణు, సంతోష్ గౌడ్, సదువల్, రాజ్ కుమార్ లతో పాటు ప్రజా సంఘం నాయకులు బూడిద గణేష్, మంథని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాప్రాల్ డివిజన్‌ను మల్కాజ్‌గిరి లేదా ఆల్వాల్ సర్కిల్‌లో కలపాలి ఉ ఎమ్మెల్యేకు ప్రజల వినతి



నేరేడ్ మెట్, జనవరి 04:**(నేటి శుభోదయ):** జీహెచ్ఎంసీ పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియలో భాగంగా యాప్రాల్‌ను కీసర సర్కిల్‌కు కేటాయించడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యాప్రాల్ డివిజన్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డిను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. యాప్రాల్ నుంచి కీసర సర్కిల్‌కు వెళ్లాలంటే సుమారు 17 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, రిసోర్స్ పర్సన్స్‌తో పాటు సాధారణ ప్రజలు తమ సమస్యలపై అధికారులను కలవాలంటే సుదూరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఇదివరకు యాప్రాల్ మల్కాజ్‌గిరి సర్కిల్‌లో ఉండేదని, అలాగే కౌకూర్ ప్రాంతం మచ్చబొల్లారం డివిజన్‌లో కొనసాగేదని గుర్తు చేశారు. కౌకూర్ఉయాప్రాల్ ప్రాంతాలను కలిపి నూతన డివిజన్‌గా ఏర్పాటు చేసి, ఆ డివిజన్‌ను అల్వాల్ సర్కిల్‌లో గానీ లేదా మల్కాజ్‌గిరి సర్కిల్‌లో గానీ కలిపితే ప్రజలకు మరింత సౌకర్యంగా ఉంటుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. డీలిమిటేషన్‌లో భాగంగా సర్కిల్ కేటాయింపుల వల్ల యాప్రాల్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అల్వాల్ఉమల్కాజ్‌గిరి సర్కిళ్లకు అందుబాటులో ఉండేలా డివిజన్ రూపురేఖలు మార్చాలని ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు కోరారు. ఈ అంశంపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పందిస్తూ, ప్రజల సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరంచంద్, చిందం శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, రమేష్, సాయి కృష్ణ గౌడ్, శోభ, భాబితతో పాటు పలువురు మహిళలు, నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెనిజులాపై అమెరికా దురాక్రమలను ఖండించండి

### దిసీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ పిలుపు ధర్నాచౌక్ లో అమెరికా దిష్టిబొమ్మ దగ్ధం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 04 నేటి శుభోదయ: వెనిజులా పై అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమణ దాడిని నిరసిస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నాచౌక్ లో అమెరికా దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదులు వెనిజులా దేశంపై బాంబులు కురిపించి,ఆ దేశ అధ్యక్షుడు మదురో,ఆయన భార్యను కిడ్నాప్ చేసి న్యూయార్క్ కు తీసుకపోవడం దుర్మార్గమైన చర్యన్నారు.వెనిజులాపై అమెరికా దురక్రమణను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.వెంటనే మధురో,ఆయన భార్యను విడుదల చేయాలన్నారు.కొద్ది రోజుల నుంచి కరేబియన్ సముద్రంలో తన 8 యుద్ధ నౌకలను మొహరించి,యుద్ధ విమానాలను చుట్టూ పెట్టి వెనుజులాను దిగ్బంధనం చేశారన్నారు.డ్రగ్స్,మత్తు మందులు అమ్ముతున్నారని,అలానే వెనుజులా మిలటరీ,మదురో ఆయుధాలతో అమెరికాకు కొందరిని పంపించి హింసను సృష్టిస్తున్నారని ఆధారం లేని అబద్ధపు ప్రచారాలు అమెరికా చేసిందన్నారు.ఇది దాడికి ముందు ఉద్దేశ్య పూర్వకంగా చేసిన అసత్య ప్రచారమన్నారు.వెనిజులాలోని అపార పెట్రోసంపదను,వజ్రాలు,బంగారం,ఇతర ఖనిజాలను దోచుకునే దురాక్రమణ కుట్రలో భాగమే ఈ దురాక్రమణ అని అన్నారు.అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమనను ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాయని కానీ భారత్ నుండి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇప్పటికి ఖండించకపోవడం అన్యాయమన్నారు.ఒకవైపు మన దేశంపై అమెరికా అనేక రకాలుగా ఆంక్షలు పెంచుతున్నా,అక్రమ వలసల పేరుతో భారతీయుల్ని వెనక్కి పంపుతున్నా,మరోవైపు మూడో ప్రపంచ దేశాలపై అమెరికా దురాక్రమణ చేస్తున్నా మోడీ ప్రభుత్వం అమెరికా వైఖరిని ఖండించకపోవడం సిగ్గుచేటన్నారు.అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమణను కేంద్ర ప్రభుత్వం ఖండించాలన్నారు.వెనిజులాపై అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమణ దాడిని ప్రజలు ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం నరేందర్,జిల్లా నాయకులు డి.రాజేశ్వర్,కే.గంగాధర్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్, నాయకులు లింగం,భాస్కర్,సాయిబాబా, కిరణ్, సాయరెడ్డి, అమూల్య, చరణ్,అశుర్,విజయ్ కుమార్,సృజన్,గంగాధర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని రకాల ఒత్తిడిలున్నా ఆరోగ్యాన్ని ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దు..

### ఆర్యవైశ్య పట్టణ సంఘం ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయం అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 04 నేటి శుభోదయ: నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కిషన్ గంజ్ లో ఆర్యవైశ్య పట్టణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య శిబిరానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ



గుప్తా హాజరయ్యారు.అంతకుముందు వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే నిర్వహించారు.ఈ ఉచిత హెల్త్ క్యాంప్ కి సన్రైజ్ హాస్పిటల్,మనోరమ హాస్పిటల్ కు చెందిన వైద్యులు పాల్గొని వివిధ ఆరోగ్యపరమైన పరీక్షలు నిర్వహించారు.రక్త పరీక్షలు,బిపి చెకప్,ఆర్థోపెడిక్,దంత సమస్యలు,గుండెకు సంబంధించిన వైద్య నిపుణులు,నరాలకు సంబంధించిన వైద్యులు,కంటి చూపుకు సంబంధించిన వైద్యులతో సహా తొమ్మిది మంది డాక్టర్లచే హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ ఎన్ని రకాల ఒత్తిడిలు ఉన్న ఆరోగ్యాన్ని ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని ఆయన పేర్కొన్నారు.ఆరోగ్యమే ప్రధానమని ఆరోగ్యం బాగుంటేనే ఏదైనా సాధించవచ్చు అని ఆయన అన్నారు.అలాగే ఆర్యవైశ్యులే కాకుండా సాధారణ ప్రతి పౌరులు ఆరోగ్యపరంగా బాగుండాలని అందుకే



ఆర్యవైశ్య సంఘం వారు ఈ మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయ విషయం అన్నారు.ఆర్యవైశ్యుల్లో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత తనదని ఆయన స్పష్టం చేశారు.ఆర్య వైశ్యులు కూడా పేద వారు చాలామంది ఉన్నారని అర్హులైన వారందరికీ తన నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పట్టణంలో ఉన్న వైశ్య సోదరులందరులే కాకుండా ఇతర కులాలకు చెందిన పేద ప్రజలు ఈ హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవడం తనకు సంతోషంగా ఉందని ఆయన అన్నారు.అనంతరం అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తాని ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు.అలాగే ఈ మెగా హెల్త్ క్యాంప్ లో పాల్గొన్న వైద్యులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముక్కా దేవేందర్ గుప్తా,ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు దన్పాల్ శ్రీనివాస్ గుప్తా,ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా,గాలి నాగరాజు గుప్తా,లాబిశెట్టి శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మ సరస్వతి నగర్ కాలనీలో ప్రజా సమస్యలపై సమన్వయ సమావేశం



మల్కాజిగిరి, జనవరి 04:**(నేటి శుభోదయ):** మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు లక్ష్మ సరస్వతి నగర్ కాలనీలో ప్రజా సమస్యలపై సమన్వయ సమావేశం నిర్వహించినట్లు మాజీ కార్పొరేటర్ ఎన్. జగదీష్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో కాలనీలోని వీధిదీపాలు, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలపై విస్తృతంగా చర్చించామని ఆయన వెల్లడించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు రమణారావు, ప్రసాద్, షాలిని, యల్లయ్య, శ్రీధర్, నరేష్, వెంకటేష్ గౌడ్, అగమయ్య, రమేష్, ముజీబ్, శ్రీనివాస్, కావ్య, ప్రతిభ, జయశ్రీ, మాధవి,సీనియర్ నాయకులు సతీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు అంటేనే మానవతా, సహాయతకు గొప్ప మనసున్న వ్యక్తులు

### ఏ కుల సంఘంలో లేని విధంగా ఆర్యవైశ్య నిరుపేదల కోసం ప్రతినెల ప్రభుత్వాలతో సంబంధం లేకుండా పెన్షన్ అందివ్వడం గొప్ప విషయం.. అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 04 నేటి శుభోదయ: ఆర్యవైశ్యులు అంటేనే మానవతా,సహాయానికి మనసున్న మారాజు లాంటివారని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు.ఆదివారం కిషన్ గంజ్ లోని ఆర్యవైశ్య సంఘంలో నిరుపేద ఆర్యవైశ్యలకు ధనపాల్ లక్ష్మబాయి-విట్టల్ గుప్తా ట్రస్ట్ ఆర్థిక సహకారంతో అలాగే ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిరుపేదలకు ప్రతినెల 500 రూపాయలు పెన్షన్ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఇందులో ఆర్యవైశ్య సంఘం నుండి 300 రూపాయలు,తన ట్రస్టు ద్వారా 200 రూపాయలు కలిపి మొత్తం 500 రూపాయలు ప్రతినెల నిరుపేద ఆర్యవైశ్యులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇందులో 72 మందికి తమ ద్వారా పింఛన్ అందుతున్నట్లు ఆయన చెప్పారు.అలాగే అందించే 500 పెన్షన్ తో పాటు ప్రతి నెల దాతలు ముందుకు వచ్చి 500 రూపాయల



పింఛన్ తో పాటు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందివ్వడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు.ఆర్యవైశ్య పేద ప్రజలకు ప్రభుత్వం నుండి ఇండ్ల స్థలాలు రాకున్నా,పింఛన్ రాకున్నా తన క్యాంపు కార్యాలయానికి వచ్చి పేరు నమోదు చేసుకొని వెళ్ళవచ్చని వారికి అర్హులైతే పింఛన్ వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముక్కా దేవేందర్ గుప్తా,ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు దన్పాల్ శ్రీనివాస్ గుప్తా,ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా,గాలి నాగరాజు గుప్తా,లాబిశెట్టి శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లూయిస్ బ్రేయలి జయంతి వేడుకలు




మల్కాజిగిరి, జనవరి 04:**(నేటి శుభోదయ):** మేడ్చల్ఉమల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయ ఆవరణలో అంధుల ఆరాధ్య దైవం, అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు లూయిస్ బ్రేయలి 217వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రేయలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేస్తూ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు వై. రాము, ఎస్. కీర్తి చేతుల మీదుగా అంధులతో కలిసి బ్రేయలి చిత్రానికి పూలమాల వేయించారు. ఈ సందర్భంగా ఎన్. వినయ్ మాట్లాడుతూచిన్నతనంలో జరిగిన ప్రమాదంలో చూపు కోల్పోయినా ఎటువంటి నిరాశకు లోనుకాకుండా చదువులో రాణించి, అంధులకు అక్షరాల వెలుగు ప్రసాదించిన బ్రేయలి లిపిని ఆవిష్కరించిన గొప్ప వ్యక్తి లూయిస్ బ్రేయలి అని అన్నారు. ఎన్నో అవమానాలు, అడ్డంకులు ఎదుర్కొని నేడు ప్రపంచవ్యాప్తంగా ఆయన విగ్రహాలు స్థాపించి జయంతి వేడుకలు నిర్వహించే స్థాయికి ఎదిగారని తెలిపారు. బ్రేయలి లిపి ద్వారా నేటి తరంలో ఎంతో మంది అంధులు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి మహానుభావుడి జయంతిని నిర్వహించుకోవడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో వి.హెచ్.పి.ఎస్ మహిళా అధ్యక్షురాలు ఎన్. శాంతాబాయి, ఎం. విజయలక్ష్మి, జి. నర్సింహా, నాగమణి, రజిత, బి. లక్ష్మి, గొప్పమ్మ, హాజీరాబేగం, ఎస్. కీర్తి, బాలమణి, వరలక్ష్మి, ఆర్. రేవతి, పి. నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## విధ్వంసం నుంచి వికాసం దిశగా విద్యుత్ సంస్థలు ..!

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




మాచర్ల: ఆర్ సి ఇంచార్జ్ జనవరి 4నేటి శుభోదయ: వైసీపీ విధ్వంసకర పాలనలో విద్యుత్ సంస్థలు చితికిపోయాయని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం తగ్గించిన విద్యుత్ చార్జీలపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు. ట్రూ అప్ చార్జీల పేరుతో రూ. లక్ష 29 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని ఆయన మండిపడ్డారు. విద్యుత్ చార్జీలు పెంచమని ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటికీ ఒక్క పైసా కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదని చెప్పారు. అంతేకాక యూనిట్ ధరపై రూ. 13 పైసలు చార్జీలు తగ్గించి, ప్రజలపై పడుతున్న రూ. 4 వేల, 498 కోట్లను భారాన్ని కూటమి ప్రభుత్వం భరిస్తోందని వెల్లడించారు. జగన్ రెడ్డి ట్రూ అప్ ద్వారా ప్రజలపై భారం మోపితే.., ట్రూ డౌన్ అమలు ద్వారా ఆ భారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తగ్గిస్తున్నారని వివరించారు. అలానే సోలార్ పవర్ ను ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ కనెక్షన్ ను అందజేస్తోందని తెలిపారు. గాడి తప్పిన అన్నీ ప్రభుత్వ రంగ వ్యవస్థలను గాడిన పెట్టి, రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఆహర్నిశలు శ్రమిస్తున్నారని జూలకంటి కొనియాడారు. ఈ సమావేశంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్‌కే పురం ఆర్ఓబీ పనులతో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

### – ఎంపీ ఈటల రాజేందర్



నేరేడ్ మెట్, జనవరి 4:(నేటి శుభోదయ): నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని ఆర్‌కే పురం పల్లవి విల్లాస్ అపార్ట్‌మెంట్స్, ఆఫీసర్స్ కాలనీ వాసుల అభ్యర్థన మేరకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, స్థానిక కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి గఆదివారం కాలనీలను సందర్శించారు. ఆర్‌కే పురం రైల్వే ఓవర్‌బ్రిడ్జి (ఆర్‌ఓబీ) బ్యూటిఫికేషన్ పనుల నేపథ్యంలో అపార్ట్‌మెంట్స్‌తో పాటు పరిసర కాలనీల్లోని కొన్ని ఇళ్లకు ప్రభావం పడే అవకాశం ఉండటంతో, పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎంపీ, కార్పొరేటర్‌లు భవిష్యత్తులో కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రత్యేకంగా సీనియర్ సిటిజన్లు, మాజీ సైనికులు నివసిస్తున్న అంశాన్ని దృష్టిలో పెట్టుకొని, ఎవరికీ ఎలాంటి నష్టం వాటిల్లకుండా పనులు చేపడతామని స్పష్టం చేశారు. ప్రజల భద్రత, సౌకర్యాలే ప్రభుత్వ ప్రాధాన్యమని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆర్.కే. శ్రీను, భాను ప్రకాష్, రమేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ఆదిత్య, గోపు రమణారెడ్డి, శర్మ, పరాస్ జైన్, శ్యామ్, పరమేష్, సంజీవ్, సాయి ప్రవేశ్, మహాపాత్రతో పాటు మహిళా నాయకులు ప్రసన్న, ధనలక్ష్మి, పంకజం, అలాగే పక్కనున్న కాలనీలకు చెందిన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోనకల్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సందర్భంగా దేవుడికి మొక్కు తీర్చుకున్న అభిమాని




బోనకల్ :: (నేటి శుభోదయ): బోనకల్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా ఓ అభిమాని తన భక్తిని వినూత్నంగా చాటుకున్నాడు. బోనకల్ స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో బానోతు కొండ సతీమణి బానోతు జ్యోతి అఖండ విజయం సాధించడంతో ఆనందానికి హద్దులు లేకుండా ఉన్న బానోతు సైదా ( బుచ్చి సైదా ) ముందుగా మొక్కుకున్న ప్రకారం తిరుపతి దేవాలయంలో వెంకటేశ్వర స్వామికి మొక్కు తీర్చుకున్నాడు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు చేరుకున్న అతడు పంచాయతీ ఎన్నికల్లో గెలిపించాలని అభ్యర్థుల ఫోటో ఉన్న జెండాను తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి తన మొక్కును నెరవేర్చాడు. తమ అభిమాన నాయకుడు గెలిస్తే ముక్కు తీర్చుకుంటానని ఎన్నికల ముందు దేవుడికి మొక్కుకున్నట్లు సైదా తెలిపాడు. ఈ ఘటన స్థానికంగా ఆసక్తికరంగా మారడంతో పలువురు గ్రామస్తులు అక్కడికి చేరుకున్నారు. అభిమాని భక్తి, విశ్వాసాన్ని చూసి స్థానికులు ప్రశంసలు కురిపించారు. ఈ సంఘటన ప్రస్తుతం బోనకల్ గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

## ఎస్. ఎస్. స్వామి దర్శకత్వంలో పెద్దపోలేరమ్మ చిత్రం షూటింగ్ ప్రారంభం



విజయవాడ, జనవరి 4 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ)డూండీ క్రియేషన్స్ పతకం పై నిర్మిస్తున్న పెద్ద పోలేరమ్మ చిత్రం విజయవాడ ప్రకాష్ నగర్లోని నిదానంపాటి శ్రీ లక్ష్మి అమ్మవారి దేవస్థానంలో పూజా



కార్యక్రమం నిర్వహించారు. ముహూర్తపు షాట్ ను గురువులు శివ బాలాజీ స్వామి క్లాప్ కొట్టి ప్రారంభించారు. చిత్ర దర్శకులు ఎస్. ఎస్. స్వామి మాట్లాడుతూ 300 ఏళ్ల క్రితం పెద్దపోలేరమ్మ, చిన్న పోలేరమ్మ గ్రామదేవత లు ప్రజల వెన్నంటే ఉంది సన్మార్గాన్ని చూపించేవారని అన్నారు. మంచి భక్తి రసవత్తరమైన చిత్రంగా నిర్మించనున్నట్టు తెలిపారు.దైవ శక్తికి క్షుద్ర శక్తికి పోరాటం జరిగి చివరికి ధర్మమే గెలిచిందనే కాన్సెప్ట్ తో తీస్తున్నామన్నారు.ఈ చిత్రానికి నిర్మాత ఈశ్వరి, కో డైరెక్టర్ మల్లన్న లు పనిచేయగా ఫారెస్ట్ అధికారి వెంకటేశ్వరరావు, రమేష్, అజయ్ నారగాని, శైలు, సుభాని నటీనటులు పాల్గొన్నారు.

## టాన్స్ ఫార్మర్ల దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలి..!

### పట్టణ, రూరల్ పోలీసులను ఆదేశించిన జూలకంటి..!



మాచర్ల: ఆర్ సి ఇంచార్జ్ జనవరి 4 నేటి శుభోదయ: వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ పరిధిలో ఉన్న పట్టణ, రూరల్ పోలీసులను ఆదివారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనం కేసులను తక్షణమే పరిష్కరించి, దొంగలను అరెస్టు చేయాలన్నారు. బాధిత రైతుల నుంచి పిర్యాదులపై కేసు నమోదు చేసి..,వెంటనే నష్టపోయిన పరిహారాన్ని రికవరీ చేయాలని సూచించారు. రైతులను క్షభకు గురిచేస్తున్న దొంగలను ఎట్టి పరిస్థితిలో ఉపేక్షంచేది లేదని.., వారి వెనుక ఎంతటి వారు ఉన్నా కఠినంగా శిక్షస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై ఇప్పటికే జిల్లా ఎస్పీ కృష్ణారావుతో మాట్లాడానని, త్వరలో రైతులు నష్టపోయిన నష్టపరిహారాన్ని రికవరీ రూపంలో అందజేస్తామని వివరించారు. ఈ ఈ సమావేశంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 11వ విడత స్వచ్ఛభారత్ కార్యక్రమం

మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి జనవరి 4బీనేటి శుభోదయ: శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో ఆదివారం 11వ విడత స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర, స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం మాచర్ల ఎంపీడీవో ఆఫీస్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నిర్వహించినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు . ఈ సందర్భంగా



శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి గారు మాట్లాడుతూ స్వామి వివేకానంద, మహాత్మా గాంధీ మన




ప్రధానమంత్రి వర్యులు పూజ్యులు, పెద్దలు నరేంద్ర మోడీ గారి యొక్క స్ఫూర్తితో మరియు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారి యొక్క స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం లో పిచ్చి చెట్లు తో అపరిశుభ్రంగా ఉన్న విషయం గుర్తించి ఎంపీడీవో తీవజ ఫణి కుమార్ నాయక్ గారి యొక్క సూచనల మేరకు శ్రీ రామకృష్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో పిచ్చి చెట్లను మరియు కంపచెట్లను తొలగించి శుభ్రం చేశారు.

మానవసేవయే, మాధవసేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో, పరిశుభ్రతలోనే పరమాత్ముడు ఉన్నాడు అన్న మహాత్మా గాంధీ స్ఫూర్తితో ఈ స్వర్ణాంధ్ర, స్వచంద్ర కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం ఉదయం 7 గంటల నుండి 10:00 వరకు నిర్వహిస్తున్నట్లు గోవిందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ ఎంపీడీవో ఆర్ .ఇ. వి ఫణి కుమార్ నాయక్ , మరియు డిప్యూటీ ఎంపీడీవో వి.కోటేశ్వరావు గారు మాట్లాడుతూ శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ విధంగా ప్రతి ఆదివారం స్వర్ణాంధ్ర , స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి గవర్నమెంట్ ఆఫీసులు మరియు ప్రభుత్వ ఆఫీసులు స్కూలు ,కాలేజీలలో, స్మశాన వాటికలోని నిర్వహించడం ముఖ్యంగా ఈరోజు మా మండలం ప్రజా పరిషత్ కార్యాలయం లో నిర్వహించటం చాలా ఆనందదాయకమని చాలా అభినందించదగ్గ విషయం అన్నారు .కాబట్టి ప్రతి ఒక్కరు కూడా శ్రీ రామకృష్ణ సేవా సమితి వారికి సహకరించి ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని ప్రతి వారం కూడా స్వర్ణాంధ్ర , స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ స్వర్ణాంధ్ర ,స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ రామకృష్ణ సేవాసమితి సభ్యులను మరియు మండల ప్రజా పరిషత్ ఆఫీసులోని ఉద్యోగులందరినీ పేరు పేరు నా మెట్టు గోవిందరెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ .రుక్మిణి , తాదూరి శ్రీనివాసచారి తాదూరి కళ్యాణి, ఎర్రబోతుల నాగ శంకర్ రెడ్డి, కొండ సాని మంగిరెడ్డి, సుందరమ్మ ,మారుతి,కే. లక్ష్మరెడ్డి మండల ప్రజా పరిషత్ జూనియర్ అసిస్టెంట్ కే. రవి, పంచాయతి సెక్రెటరీ రేగులవరం ఎం. బాబు నాయక్, పంచాయతీ సెక్రెటరీ గన్నవరం మునీర్ మౌలాలి, ఆఫీస్ సబార్డినేట్ వినోద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం నియోజక వర్గ అభివృద్ధియే నా అజెండా

### గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

విజయవాడ, జనవరి 4 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ): గన్నవరం నియోజకవర్గ అభివృద్ధియే తన ఏకైక లక్ష్యమని, గ్రామాల్లోని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. ఆదివారం విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో పర్యటించిన ఆయన, 'పల్లె పండుగ 2.0'లో భాగంగా రూ. 2 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్‌ను ప్రారంభించారు. అనంతరం కోటగట్టు సెంటర్ వద్ద నూతనంగా నిర్మించిన సర్దార్ గౌతు లచ్చన్న గౌడ్ బస్సు షెల్టర్‌ను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ నున్న వెస్ట్ బైపాస్ అండర్‌పాస్ నుండి నున్న సెంటర్ వరకు రోడ్డు కుచించుకుపోవడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, దీని పరిష్కారానికి రూ. 9 కోట్లతో



ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇప్పటికే రూ. 4.30 కోట్ల నిధుల కోసం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు వెల్లడించారు. రోడ్డు ఆక్రమణల తొలగింపు సమయంలో వ్యాపారులు నష్టపోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని, తాను వ్యాపారులకు వ్యతిరేకం



కాదని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధి కోసం కొన్ని కఠిన నిర్ణయాలు తప్పవన్నారు. గన్నవరం నియోజకవర్గంలో ఎన్టీఆర్ జిల్లా పరిధిలోకి వచ్చే 9 గ్రామాలపై నిర్లక్ష్యం తగదని అసహనం వ్యక్తం చేశారు. కృష్ణా జిల్లా మాదిరిగానే ఎన్టీఆర్ జిల్లా నుండి కూడా సమానంగా నిధులు రావాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగం కుదేలైందని, తొమ్మిది సార్లు ఛార్జీలు పెంచి ప్రజలపై భారం వేశారని విమర్శించారు. అయితే, ట్రూ అప్ ఛార్జీల భారం ప్రజలపై పడకూడదనే ఉద్దేశంతో రూ. 4,498 కోట్లను కూటమి ప్రభుత్వమే భరిస్తుందని యార్లగడ్డ వెంకట్రావు వెల్లడించారు. దావోజిగూడెం రోడ్డు విస్తరణతో పాటు గన్నవరం పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో కార్యాలయాల ఆధునికీకరణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని సమస్యలపై ఆయా గ్రామాల ప్రజలు సమావేశాలు నిర్వహించి తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఏ సమస్య ఉన్నా నేరుగా తన కార్యాలయంలో సంప్రదిస్తే తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో విజయవాడ రూరల్ మండల ఎంపీడీఓ విగిన్స్, టిడిపి మండల అధ్యక్షులు గొడ్డళ్ల చిన రామారావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు పొదిలి దుర్గారావు, నున్న గ్రామ టిడిపి అధ్యక్షులు కలతోటి శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు మాదు శివరాంప్రసాద్, గండికోట సీతయ్య, బొకినాల తిరుపతిరావు, గంపా శ్రీనివాస్, గుంటక సుబ్బారెడ్డి, పట్టపు చంటి, బేతపూడి ముత్తయ్య, అంగజాల లక్ష్మి నారాయణ, గుండాల వెంకటేష్, మేక నాగబాబు, మిరంపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శైలేశ్వర సిద్దేశ్వర ఆలయంలో 129 వ సంగీత విభావరి

### మంథని లోఅలరించిన త్యాగరాజా ఆరాధనోత్సవం కార్యక్రమంలో ప్రొఫెసర్ తిరుపతయ్య బృందం

మంథని, జనవరి–04, నేటిశుభోదయ: మంథని పట్టణంలోని శ్రీ శైలేశ్వర సిద్దేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ త్యాగరాజ ఆరాధన ఉత్సవ కార్యక్రమం వైభవపేతంగా నిర్వహించారు. వరంగల్ కు చెందిన సంగీత కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ తిరుపతయ్య,



ఇతర సంగీత గురువుల ఆధ్వర్యంలో వారి శిష్య బృందం ఆలపించిన శ్రీ త్యాగరాజ కీర్తనలు భక్తులను మంత్రముగ్ధులను చేసింది. మంథనిలోని ఈ ఆలయంలో నిర్వహించిన మా ఈ 129వ శ్రీ త్యాగరాజ ఆరాధన ఉత్సవం మాకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని మంథని సంగీత కళాశాలలో మృదంగం విధ్వాన్సులుగా విధులు నిర్వహిస్తున్న భీమా శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి కనకమాలక్ష్మి మాట్లాడుతూ మంథని మంచి భక్తికి ఆరాధనకు నిలయమని ఈరోజు ఇక్కడ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇక్కడ ప్రతినిత్యం సప్త హేలు, ఆలయాల్లో ఎక్కాహం, శ్రీ లక్ష్మి నారాయణ స్వామి



దేవాలయంలో ధనుర్మాస భక్తి కార్యక్రమాలు, శ్రీ మహాలక్ష్మి ఆలయంలో నిర్వహించే కార్తీక మాసం భక్తి కార్యక్రమాలు, శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో నిర్వహించే నవరాత్రి ఉత్సవములు ఈ



ప్రాంత భక్తి ప్రవృత్తులకు నిదర్శనం అన్నారు. వరంగల్లోని ఆక్స్ఫర్డ్ హైస్కూల్లో ప్రొఫెసర్ వెంకటరమణ సంగీత ల ఆధ్వర్యంలో ప్రతినెల మొదటి ఆదివారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లు చేసిన ఆలయ నిర్వాహకులు లోకే శరత్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం అనంతరం ఆలయ నిర్వాహకులు న్యాయవాది లోకే రాధా కిషన్ రావు, లోకే శరత్ లను వారు మొదట సన్మానించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ త్యాగరాజ ఆరాధన ఉత్సవ గాయకుల బృందాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంథని పట్టణ సంగీత విద్వాంసకులు వి లక్ష్మణాచారి, ఎం సృజన్, షణ్ముఖ ప్రియా, మధులిక, సంతోష్, యజ్ఞంభట్ల లక్ష్మరాజ్యం, శ్రీరంభట్ల నరహరి, అవధానుల శ్రీనివాస్, రామడుగు శారద, రామడుగు శ్రీనివాస్, గట్టు మాధవి, మారుపాక నిఖిలతో పాటు అవదానుల మధు, రావి కంటి మనోహర్, కాచే జగన్, మహావాది సతీష్ కుమార్, జంబోజి రాజేశం, కొల్లారపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ ముప్పా నరసింహా రెడ్డి ఇకలేరు



హైదరాబాద్, జనవరి 04:(నేటి శుభోదయ): ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గా పనిచేసిన ముప్పా నరసింహారెడ్డి ఆదివారం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నరసింహ రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నల్గొండ జిల్లా చిట్యాల గ్రామానికి చెందిన ప్రొఫెసర్ ముప్పా నరసింహ రెడ్డి 17 జనవరి 1941లో జన్మించారు. ఆయనకు భార్య ఎం. భారతి, కుమార్తె ఎం. అర్పితారెడ్డి, అల్లుడు ఎం.గోపాల్ రెడ్డి ఐఏఎస్ ఉన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించిన ఆయన, ఆక్కడే మూడు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలందించారు. లెక్చరర్ రీడర్, అనంతరం భూ విజ్ఞాన విభాగంలో ప్రొఫెసర్ గా (1999-2001) విధులు నిర్వహిస్తూ విభాగాధిపతిగా 1995-1998 వరకు బాధ్యతలు నిర్వహించారు. ఎనిమిది మంది పీహెచ్డీ విద్యార్థులకు మార్గనిర్దేశం చేసి, జాతీయ స్థాయి పరిశోధన ప్రాజెక్టులకు విలువైన సేవలు అందించారు. 1989లో నిర్వహించిన 8వ భారతీయ అంటార్కిటికా శాస్త్రయాత్రలో భారతీయ విశ్వవిద్యాలయాల తరపున ఏకైక ప్రతినిధిగా పాల్గొని ప్రశంసా పత్రం పొందారు. ఆయన జీవితంలోని అత్యంత గౌరవప్రద ఘట్టం ఇది. అనంతరం మదురై కామరాజ్ విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యుడిగా, స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ చైర్మన్ గా, ఢిల్లీ ఐఐటీ గవర్నింగ్ బాడీ సభ్యుడిగా సేవలందించి విద్యా రంగానికి విశేష గౌరవం తీసుకొచ్చారు. వృత్తిపరమైన విజయాలకే పరిమితం కాకుండా కుటుంబానికి అంకితమైన వ్యక్తిగా సత్యనిష్ఠ, మానవీయత, వినయంతో అందరి గౌరవాన్ని పొందారని పలువురు ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఆయన జ్ఞానం, మార్గదర్శకత్వం అనేక జీవితాలను ప్రభావితం చేసిందన్నారు. జ్ఞానం, సేవ, విలువలతో నిర్మితమైన ఆయన వారసత్వం తరతరాలకు స్ఫూర్తినిస్తుందని అన్నారు.

## మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన బొబ్బిలి రామకృష్ణ





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 04 నేటి శు భోదయ: నిజామాబాద్ 5 వ డివిజన్ బోర్గం (పాంగ్ర) గ్రామ మున్నూరుకాపు సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణకి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సభ్యులు బంటు సుభాష్ బృందం మున్నూరుకాపు జిల్లా అధ్యక్షులు ధర్మపురి సంజయ్,బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి,పుప్పాల శోభ లకు శాలువాలతో సన్మానించారు.తదనంతరం మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరించి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్డిటి కబడ్డీ సెంట్రల్ లీగ్ కు ఎంపికైన విజన్ విద్యాసంస్థ





యాడికి డిసెంబర్ 04 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : అనంతపూర్ లో ఆదివారం జరిగిన ఆర్డీటి ఆధ్వర్యంలో మరియు శ్రీ వివేకానంద కబడ్డీ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో సెంట్రల్ లెగ్ కి ఎంపికైన విజన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్. యాడికి కి చెందిన విజన్ ఇంగ్లీష్ మీడియం జట్టు డిఎస్ఏ అనంతపూర్ జట్టు కురుకుంట జెడ్.పి.హెచ్.ఎస్ జట్టు అలాగే ఆర్డీటి జట్టు పై వరుసగా మూడు విజయాలు సాధించి సెంట్రల్ లెగ్ కి ఎంపిక కావడం జరిగింది. ఈ పోటీలు ఆద్యంతం ఉత్కంఠ భరితంగా జరిగాయి. యాడికి క్రీడాకారులు అద్భుత ప్రదర్శనతో జిల్లాస్థాయి కబడ్డీ క్రీడా అధికారులను ఆకట్టుకున్నారు.వీరిని, కోచ్ ప్రసాద్ ను విజన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరెస్పాండెంట్ విశ్వనాథ్ ప్రత్యేకంగా అభినందించారు..

## మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పూర్తిస్థాయి కమిటీ ఎన్నిక....



శామీర్ పేట, జనవరి 04::(నేటి శుభోదయ): మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి కమిటీని ఆదివారం ప్రకటించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. మున్సిపాలిటీ అధ్యక్షుడిగా దోసకాయల వెంకటేశంను నియమించారు. ఉపాధ్యక్షులుగా పుల్లెరి నరసారెడ్డి, గుర్రం బసవ రెడ్డి, నర్సింగ్ రావు గౌడ్, మర్కాల వీరేశం గుప్తా, తడిసిన వీరారెడ్డి, మహమ్మద్ జాఫర్‌లను ప్రకటించారు. ప్రధాన కార్యదర్శులుగా వంగ భూపాల్ రెడ్డి, బండి జగన్నాథం, కమ్మరి బాలకృష్ణ, కామెడీ శశిధర్ రెడ్డి నియమితులయ్యారు. కార్యదర్శులుగా సుంకు బుచ్చిరెడ్డి, కీసర నర్సింహులు, తునికి వెంకటేష్, ముద్దం పాపిరెడ్డిని నియమించారు. స్పోర్ట్స్ పర్సన్‌గా రవీందర్, ట్రెజరర్‌గా బుద్ధి సదానందం, కిసాన్ సెల్ అధ్యక్షుడిగా వంగ దామోదర్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా జయల పాండు ఎంపికయ్యారు. బీసీ సెల్ అధ్యక్షుడిగా గుండపల్లి శ్రీకాంత్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా దాసరి నాగేశ్వర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా కేతావత్ శ్రీకాంత్ నాయక్, మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా మహమ్మద్ యూసుఫ్, సేవాదళ్ అధ్యక్షుడిగా భానుచందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూమూడుచింతలపల్లి మున్సిపాలిటీలో పార్టీ బలోపేతానికి కమిటీ సభ్యులంతా ఐక్యంగా పనిచేయాలని, ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాలరావు, కొల్తూరు గ్రామ శాఖ అధ్యక్షుడు నరసింహా, గోవర్ధన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, పట్ల బాల నరసింహ, కరుణాకర్, దుర్గం ప్రవీణ్ యాదవ్, గురువయ్య, నల్ల శిల్పా యాదగిరి, వంగ వెంకటరమణారెడ్డి, తూము వేణుగోపాల్, సురేష్, మధుసూదన్ రెడ్డి, జగన్‌గూడ రవీందర్, జలీల్‌తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గురునానక్ కళాశాల యాజమాన్యం పై బిజెపి మహాధర్నా

ఇబ్రహీంపట్నం బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్.







ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 4: ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో ఉన్న గురునానక్ కళాశాలలో ఇటీవల ప్రథమ సంవత్సరం విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం పట్ల కళాశాల ముందు మహాధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి మాజీ పార్లమెంట్ సభ్యులు గౌరవ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ కోటి కలలతో తల్లిదండ్రుల ఆశలతో విద్యార్థుల భవిష్యత్తు కోసం కళాశాలలో చేరితే యాజమాన్యం వేధింపులకు తాళలేక విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమైన అన్నారు తక్షణమే యాజమాన్యం పూర్తి బాధ్యతలు వహిస్తూ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని రాజీనామా కాలంలో యాజమాన్యం తీరు మార్చుకోకపోతే తీవ్రమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పోరెడ్డి నరసింహారెడ్డి పోరెడ్డి అర్జున్ రెడ్డి ఇబ్రహీంపట్నం మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ముత్యాల భాస్కర్ నాయిని సత్యనారాయణ టేకుల రామ్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జక్కా రవీందర్ రెడ్డి నారాయణ యాదవ్ ఎస్సీ మోర్చా నాయకులు రమేష్ మహిళా మోర్చా నాయకులు యువమోర్చా నాయకులు మండల బిజెపి అధ్యక్షులు మున్సిపల్ అధ్యక్షులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లీకార్జున్ నగర్‌లో గంగా పుత్ర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



మల్కాజిగిరి, జనవరి 4:(నేటి శుభోదయ): మల్లికార్జున్ నగర్‌లోని గంగా పుత్ర సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 141వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు బాలయ్య, ప్రధాన కార్యదర్శి శంకరయ్య, ఐలయ్య, ధర్మపురి తదితరులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గంగా పుత్ర సంఘం సభ్యులతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల రాము యాదవ్, ప్రధాన కార్యదర్శి భైరు అనిల్, ఇతర నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సమాజ ఐక్యత, సేవాభావం పెంపొందించడమే లక్ష్యంగా గంగా పుత్ర సంఘం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. నూతన సంవత్సరం అందరికీ శుభఫలితాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ.

టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 4: మంచాల మండల టీఎస్ యుటిఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో మంచాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ మేడం అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మంచాల మండల విద్యాధికారి శ్రీరామదాసు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలబాలికలు ప్రధానోపాధ్యాయులు



ఝాన్సీ మేడం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూబీన, జిల్లా కోశాధికారి డాక్టర్ జగన్నాథ్ రాష్ట్ర కమిటీ సభ్యులు సుగంధ మంచాల మండల అధ్యక్షులు డాక్టర్ అజ్మత్ ఖాన్,ఉపాధ్యక్షులు మండల యాదయ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. టీఎస్ యుటిఎఫ్ వార్షిక క్యాలండర్ ఆవిష్కరణ మండల విద్యాధి కారి రాం దాస్ చేతుల మీదుగా చేయడం జరిగింది. జిల్లా కోశాది కారి డాక్టర్ జగన్నాథ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం మహిళలకు ఎంతో ఆదర్శమని అన్నారు ఈ రోజుల్లో మహిళలు ఎంతో వివక్షతకు గురి అవుతున్నారని మహిళల సమస్యలు పరిష్కారం కావాలంటే వారు బాగా చదివి డాక్టర్లుగా ఇంజనీర్లుగా ఉత్తమ సైన్టిస్టు లుగా రాణించాలని అన్నారు.మండల విద్యాధికారి శ్రీరామదాసు మాట్లాడుతూ మహిళలు ఆకాశమే హద్దుగా మార్చుకొని దినదినాభివృద్ధి చెందాలని అన్నారు.మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు సుగంధ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షంచారు.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మంచాల మండల కమిటీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ మేడం గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బృందావన గార్డెన్స్‌లో ఘనంగా ముగ్గుల పోటీలు, భోగి మంటలు



మల్కాజిగిరి, జనవరి 4:(నేటి శుభోదయ): సాంప్రదాయ పండుగ సంక్రాంతిని పురస్కరించుకొని బృందావన గార్డెన్స్‌లో త్రిశక్తి సేవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు, భోగి మంటల కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. సమితి ఫౌండర్ సూర్య కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధి గా మాజీ కార్పొరేటర్ నిరు గొండ జగదీష్ గౌడ్ పాల్గొన్నారు. .ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. భోగి మంటల వేడుకలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ మాట్లాడుతూసాంప్రదాయ



పండుగల ద్వారా సమాజంలో ఐక్యత, సంస్కృతి విలువలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. మహిళల భాగస్వామ్యంతో జరిగిన ఈ కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచిందని అన్నారు.మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ శోభను మరింత పెంచారు.

## జాతీయ అధ్యక్షుడు పార్లమెంట్ సభ్యుడు బిసి ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో

బీసీ సంక్షమ సంఘం నియోజకవర్గ అధ్యక్షునిగా సంగెం రాజు.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 4: బీసీ సంక్షమ సంఘం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షునిగా యాచారం మండలానికి చెందిన నానక్ నగర్ గ్రామానికి చెందిన సంగెం రాజు నియమితులయ్యారు.శనివారం ఈ మేరకు బీసీ సంక్షమ సంఘం జాతీయ అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ సంగెం రాజును ప్రకటించి ఆర్ .కృష్ణయ్య ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాజు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బీసీ సంక్షమ సంఘం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షునిగా నియమించినందుకు బీసీ సంక్షమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీల హక్కు కోసం ఆర్.కృష్ణయ్య చేసే ప్రతి ఉద్యమంలో తన వంతు పాత్ర పోషిస్తున్నారు. బీసీల ఐక్యత, బీసీ సమస్యల పరిష్కారం, సంక్షమానికి తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నానక్ నగర్ సర్పంచ్ సంగెం చైతన్య, ప్రవీణ్ అభిలాష్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ అసెంబ్లీకి హాజరయ్యి సమస్యలపై పోరాడాలి

– డిసిసి అధ్యక్షరాలు ఆంక్షరెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం 04 జనవరి 2026 : ,(నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా : మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని కెసిఆర్ ఫామ్ హౌస్ ను కాంగ్రెస్ నూతన సర్పంచులతో ముట్టడించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, డిసిసి అధ్యక్షరాలు ఆంక్షరెడ్డి, భారీగా తరలివచ్చిన నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు, కేసీఆర్ ఫామ్ హౌస్ ని ముట్టడించి, మెరుపు ధర్నాకు దిగిన కాంగ్రెస్ నాయకులు. గజ్వేల్ ప్రాంత సమస్యలు పట్టించుకోవాలని ఫామ్ హౌస్ గేట్ ముందు రెడ్ కార్పొరేట్ పరిచి పూలుజల్లి



అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షరాలు తూంకుంట ఆంక్ష రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ ఫామ్ హౌస్ ముందు మెరుపు ధర్నాకు దిగారు ఈ సందర్భంగా అంక్షరెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీకి కాదు ఫామ్ హౌస్‌కే పరిమితమయ్యారా కేసీఆర్ గజ్వేల్ ప్రజల్ని విస్మరించారని ఆమె ధ్వజమెత్తారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజల సమస్యలను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ శ్రేణులను పోలీసులు అడ్డుకోవడంతో గేటు ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామాల సమస్యలతో పాటు నియోజకవర్గ ప్రజల ఇబ్బందులు పట్టించుకోకుండా కేసీఆర్ అసెంబ్లీకి వెళ్లడం మానేశారని కాంగ్రెస్ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రజా ప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తించని కేసీఆర్ వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.

## చిన్నపత్రికలపై అధికారులకు ఎందుకీ వివక్ష

సమాచారం చెప్పడంలో నిర్లక్ష్యం

ఇది పులిచర్ల మండలంలో అధికారుల శైలి




పులిచెర్ల, జనవరి 4,(నేటి శుభోదయ) : ప్రెస్, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ఏదైనా కావచ్చు. ప్రజలకు అధికారులకు మధ్య సమాచారానికి వారిదిగా ఉంటుంది.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పత్రికలు ముఖ్యం,అయితే పులిచర్ల మండలంలోని కొన్ని శాఖల అధికారులు తమ శాఖ యొక్క సమాచారాన్ని ప్రెస్ కు చెప్పడంలో నిర్లక్ష్యం తో చిన్న పత్రికలపై వివక్ష చూపుతున్నారు. మండలంలో గ్రామసభలు నిర్వహించవలసిన తేదీలు కానీ, గ్రామసభలు జరిగిన విశేషాలు గానీ,ప్రభుత్వ కార్యాలయం జరుగుతున్న సమాచారాన్ని కానీ, ప్రభుత్వ పథకాల అమలు గురించి గానీ పూర్తిగా సమాచారం ఇవ్వడం మర్చిపోయారు. నాలుగు రోడ్డు కూడల్లో ఉంటేనే సమాచారం ఇస్తారేమో. ఇప్పటికైనా అధికారులు చిన్న పత్రికలకు సమాచారం అందించాల్సిన బాధ్యత ఉన్నది. ఎందుకులే అనుకుంటే ఏదో ఒక రోజు దాని ఫలితం అధికారులకు కనబడుతుంది. ఇది నిజం.

## ఈ నెల 9న కల్లూరులో హిందూ సమ్మేళనం



పులిచెర్ల మండలం కల్లూరులో ఈనెల 9వ తేదీ శుక్రవారం హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హిందూ పరిరక్షణ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా హిందూ పరిరక్షణ నిర్వాహకులు పలు గ్రామాలలో పర్యటిస్తూ హిందూ సమ్మేళనం పై విస్తృత ప్రచారం చేపట్టారు. హిందూ ధర్మం ఆలయాల ప్రదక్షణ, హిందువుల ఐక్యత గురించి గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నారు. హిందూ సమ్మేళనకి కల్లూరు లో భారీ ఏర్పాట్లు చేపట్టారు.

## మద్యం మత్తులో మందుబాబుల వీరంగం..

మచిలీపట్నం పోలీసుల వినూత్న శిక్ష



మచిలీపట్నం, జనవరి 4 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): కృష్ణా జిల్లా మచిలీపట్నంలో మందుబాబులకు పోలీసులు వినూత్న శిక్ష విధించారు. నడి రోడ్డుపై నడిపించుకుంటూ పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లారు. వివరాల్లోకి వెళ్తే.. శనివారం రాత్రి కొందరు మందుబాబులు మద్యం తాగి వీరంగం సృష్టించారు. పాదచారులపై దాడికి పాల్పడటమే కాకుండా సమీపంలోని సిటీ కేబుల్ ఆఫీస్పై దాడికి పాల్పడ్డారు. ఈ విషయం జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు దృష్టికి వెళ్లడంతో దాడికి పాల్పడిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకోవాలని ఆర్పేట సీఐను ఆదేశించారు. దీంతో ఆదివారం సీఐ ఏసుబాబు వారిని అదుపులోకి తీసుకుని సిటీ కేబుల్ రోడ్ నుంచి కోనేరుసెంటర్ మీదుగా నడిపించుకుంటూ పోలీస్స్టేషన్కు తీసుకువెళ్లారు. నిందితుల స్వస్థలమైన బలరామునిపేటలో కూడా రోడ్డుపై నడిపించారు. రౌడీమూకలు, తాగుబోతులు, గంజాయి బ్యాచ్ కు ఈ శిక్ష హెచ్చరికగా ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ పేర్కొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ యాచారం మండల కమిటీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు.

జిల్లా కార్యదర్శి పి మల్లేష్ చేతుల మీదుగా.

యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు పి అంజయ్య ఏ ధనరాజ్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 4: యాచారం మండలంలో టీఎస్ యుటిఎఫ్ యాచారం మండల శాఖ తరపున యుటిఎఫ్ నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు అదేవిధంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా యాచారం మండలంలోని వివిధ మహిళా ఉపాధ్యాయులను



సన్మానించారు ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ యాచారం మండలం అధ్యక్ష కార్యదర్శులు పి అంజయ ఏదుల ధనరాజ్ జిల్లా కార్యదర్శి మల్లేష్ ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ టి యాదయ్య కోశాధికారి సంజయ్ మండల కార్యదర్శిలు కే రమేష్ కే జగదీష్ బి కృష్ణ కే గణేష్ టి లక్ష్మయ్య ఏ జగదీష్ మండల ఉపాధ్యక్షులు ఎస్ యాదయ్య మండల మహిళా ఉపాధ్యక్షురాలు కే సరిత మహిళా కార్యదర్శి కె కృష్ణవేణి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డి ఏ లను తక్షణమే విడుదల చేసి 2023 జూలై నుండి నూతన పి ఆర్ సి అమలు చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన ఆరోగ్య కార్డులను పూర్తిస్థాయిలో అమలుపరచాలని డిమాండ్ చేశారు సీనియర్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని ఆమె ఆశయాలను భావితరాలకు అందించాలని విద్యార్థులకు తెలియజేశారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుక, నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : శ్రీమతి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా గోపినగర్లోని జన చైతన్య ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , గుల్మొహర్ కాలని అధ్యక్షులు ఖాసిం , రచయిత్రి, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత ఎండ్లూరి మానస , రచయిత్రి, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత మెర్సీ మార్గరెట్ , పద్మారావు , రవీందర్ గౌడ్ , రాజేశ్వరమ్మ, సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసారు ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు బజార్ఘట్ రమేష్ మాట్లాడుతూ కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, అహ్మద్ నగర్ లో ఉపాధ్యాయ శిక్షణ పొంది, 1848 లో భర్త జ్యోతిరావుతో కలిసి క్రింది కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించింది. ఈ పాఠశాల నడపటం ఉన్నత, అగ్రవర్ణాలకు నచ్చలేదు. దీంతో ఆమెపై వేధింపులకు, భౌతికదాడులకు పూనుకున్నారు. పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్లు విసరడం, అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేశారు. బురదతో మలినమైన చీరను పాఠశాలకు వెళ్లిన తరువాత మార్చుకుని, మరలా వచ్చేటప్పుడు బురద చీరను కట్టుకుని వచ్చేది. ఎవరైనా అడిగినప్పుడు ధైర్యంగా cనా విధిని నేను నిర్వహిస్తున్నానుc అని చెప్పేది. అయినా రోజూ వేధింపులకు విసిగి ఒకరోజు ఒకడి చెంప పగులకొట్టింది అని గుర్తు చేశారు. శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన దాదాపు 300 మందికి సంఘ సభ్యులు బోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు బజార్గట్ రమేష్, ఉప్పరీ సత్యం, డాక్టర్ ముసలయ్య , రంగుల ప్రవీణ్, సందీప్, వెంకటేష్, సాయినాథ్, పీ. ఆనంద్, యేసు, గండయ్య, రాములు,అనీల్, దస్తగిరి, ఏజస్, తుకారాం, ఎర్రోళ్ల ఆనంద్, సత్యం, శివ, గోపి, నాగలక్ష్మ, ఎర్రోళ్ల రాధిక, సుగుణ, కవిత, పద్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల కార్యక్రమం లో - పెండ్యాల రమాదేవి



పోలవరం ప్రతినిధి: (నేటి శుభోదయ): జంగారెడ్డిగూడెం పట్టణంలో విద్యా వికాస్ విద్యా సంస్థలు మరియు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ ఇన్ఫ్రస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ c పెండ్యాల రమాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో ప్రతిభ చూపి విజేతలుగా నిలిచిన మహిళలకు ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్- ఇన్ఫ్రస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ c పెండ్యాల రమాదేవి చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పెద్యాల రమాదేవి మాట్లాడుతూ, తెలుగు సంప్రదాయం, సంస్కృతి, కళలను భావి తరాలకు చేరవేయడంలో ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా మహిళల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. విద్యతో పాటు సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇస్తున్న విద్యా సంస్థలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇటువంటి కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు, చింతలపూడి మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, ఆకుల అరుణ, సూర్య విద్యా సంస్థల చైర్మన్ కే. రమాదేవి, విద్యా వికాస్ విద్యా సంస్థల యాజమాన్యం, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి జిల్లా యాజమాన్యం, రిపోర్టర్లు, పోటీదారులు, మహిళలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## తెలంగాణలో నేటి నుంచి 12వ తేదీ వరకు జాగ్రత్త

**హైదరాబాద్, :** తెలంగాణలో నేటి నుంచి చలి తీవ్రత పెరుగుతుందని తెలంగాణ వెదర్మన్( బాలాజీ) అంచనా వేశారు. ఈ నెల 5వ తేదీ నుంచి 12వ తేదీ వరకు తీవ్ర చలి గాలులు వీస్తాయని పేర్కొన్నారు. పగటి ఉష్ణోగ్రతలతో పాటు రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుతాయని తెలిపారు. రోజు సమయంలో ఉష్ణోగ్రతలు 25-26 డిగ్రీల మధ్య నమోదవుతాయని అంచనా వేశారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా కొన్నిరోజులుగా పొగ మంచు ఉంటున్నా చలి తీవ్రత తగ్గిన విషయం తెలిసిందే. అయితే డిసెంబర్ వరకు రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రతతో ప్రజలంతా గజగజ వణికిపోయారు. ఉదయం, రాత్రి వేళలో బయటికి వెళ్లలేని పరిస్థితులు ఉండేవి. ముఖ్యంగా పొగమంచు పరిస్థితులతో ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కోవాల్సి వచ్చింది. అయితే, తాజా హెచ్చరికల నేపథ్యంలో ఆ పరిస్థితి మారిపోయి, చలి గాలుల ఉధృతి పెరగనుంది. వృద్ధులు, చిన్నపిల్లలు చలి ప్రభావానికి లోనుకాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. రాబోయే పది రోజుల పాటు ప్రయాణాలు చేసే వారు కూడా వాతావరణ పరిస్థితులను బట్టి తమ ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం ఉత్తమం.

# వైరా పట్టణాన్ని తీర్చిదిద్దడమే నా లక్ష్యం

### వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్.

ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ (నేటి శుభోదయ) ప్రతినిధి జనవరి 4: వైరా పట్టణాన్ని మంచి పట్టణంగా తీర్చిదిద్దటమే నా కోరిక అని వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో 15 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శంకుస్థాపనలు





చేశారు తొలుత వైరా పట్టణ సర్కిల్లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి వైరా రిజర్వాయర్ వద్ద ఉన్న దాసాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు దాసాంజనేయ స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు రోడ్డు ఇబ్బంది లేకుండా సిసి రోడ్డు మరియు కల్వర్టును కోటి రూపాయల నిధులతో నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు అనంతరం వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో గల సిసి రోడ్లు మరియు డ్రైన్లు,మినీ ఫౌంటెన్, ప్రధాన రహదారులకు సెంట్రల్ లైటింగ్ పలు అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి,



పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు ఉన్నారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ నేను అసెంబ్లీ సమావేశానికి వెళ్లిన కానీ మనిషిని పెట్టి నాలుగైదు కార్యక్రమాలు చేశా ఈ మూడు సంవత్సరాల్లో వైరా మంచి పట్టణం కావాలని నా కోరిక అందుకే 20 కోట్ల రూపాయలు శంకుస్థాపనలు చేశాను అన్నారు. ఆంజనేయ స్వామి దగ్గర దండం పెట్టుకొని కొబ్బరికాయ కొట్టి కల్వర్టుకు కోటి రూపాయిల శంకుస్థాపన చేశాను అన్ని వార్డులలో తిరుగుకుంటూ సీసీ రోడ్లు శంకుస్థాపనలు చేశా అని తెలిపారు. 12 వ వార్డులో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వార్డులో వర్షాలు వచ్చినప్పుడు ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో చూశానని ఎమ్మెల్యే కాకముందు తిరిగాను ఎమ్మెల్యే అయిన తర్వాత కూడా తిరిగాను మన నాయకులు ఈ రోడ్డు డ్రైనేజీ అవసరం ఉందని చెబితే ఈ డ్రైనేజీ రోడ్డు వస్తేనే వైరాకు అందం వస్తుందని అని పట్టుబట్టి మన నాయకులు చెబితే మేము అందరం అనుకొని ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నుండి మధిర రోడ్డు అమ్మవారి కళ్యాణ మండపం వరకు రోడ్డు మరియు డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది అని తెలిపారు ఇది వైరాకు రెండో పెద్ద రోడు అని తెలిపారు ఎంత పెద్ద వర్షం వచ్చినా ఒక ఇబ్బంది ఉండదని ప్రజలకు తెలిపారు.

# విద్యుత్ భారం తగ్గించి అన్నదాతకు వెన్నుదన్నుగా నిలిచిన కూటమి ప్రభుత్వం

### కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వేరంకి గురుమూర్తి



మచిలీపట్నం, జనవరి 4 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు కనపడుతున్నాయని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి అన్నారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు ,



జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణ తదితర కూటమి నాయకులతో కలిసి వీరంకి గురుమూర్తి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ విద్యుత్ భారాన్ని తగ్గించి అన్నదాతలకు కూటమి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. జగన్ పాలనలో రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉండేదన్నారు. ముఖ్యంగా విద్యుత్ ఛార్జీల విషయంలో రైతులకు జగన్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులనుంచి యూనిట్ 3. 50 వసూలు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం యూనిట్ ధర రూపాయిన్నరకు తగ్గిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారన్నారు అలాగే జగన్ రెడ్డి పాలనలో 5.19 రూపాయలకు విద్యుత్ కొనుగోలు చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక 4.70 రూపాయలకే విద్యుత్ కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ విధంగా రైతులకు అవసరమైన అన్ని అవసరాలను సమకూర్చే విధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సమయంలో నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చాక విద్యుత్ చార్జీలు పెంచేది లేదని స్పష్టం చేసిన చంద్రబాబునాయుడు అందుకు కట్టుబడి పాలన సాగిస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించారన్నారు. అధికారంలోకి వచ్చాక వేల కోట్ల ట్రూ అఫ్ భారాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా భరించిన విషయాన్ని ఈ సందర్భంగా వీరంకి గురుమూర్తి గుర్తు చేశారు. 2019 - 24 మధ్య కాలానికి సంబంధించి 4498 కోట్లు ట్రూప్ చార్జీలు చెల్లించాలని ఏపీ ఆర్ సి కూటమి ప్రభుత్వానికి లేఖ రాసిందన్నారు . ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం ఈ భారాన్ని భరించడం ఒక చారిత్రాత్మక నిర్ణయంగా గురుమూర్తి చెప్పారు. 1999లో ఏపీఆర్సి ఏర్పాటైన నాటి నుంచి తొలిసారిగా ట్రూ డౌన్ చార్జీలు నమోదు కావడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపడుతున్న విద్యుత్ సంస్కరణల్లో భాగమేనన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో సుపరిపాలన ప్రజలకు అందుతుందన్నారు. ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పటికీ ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేస్తూ ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. గడిచిన ఐదేళ్లు జగన్ రెడ్డి పాలనలో ప్రజలు అనేక కష్టనష్టాలకు గురయ్యారన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుంటే వైసీపీ అవినీతి బాగోతాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయన్నారు. వీటన్నిటి నుంచి ప్రజల దృష్టిని మళ్ళించటానికి వైసిపి నాయకులు దుష్ట రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు .2019లో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన జగన్ రెడ్డి ఆ సందర్భంగా విద్యుత్ చార్జీలు తగ్గిస్తానని ప్రగల్భాలు పలికారని ఆ మాట నెరవేర్చక పోగా ఆయన పదవీకాలంలో రాష్ట్రంలో 9సార్లు విద్యుత్ చార్జీలు పెరిగాయని ఆరోపించారు. ఫలితంగా 32 వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపిన ఘనుడు జగన్ రెడ్డి అన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడి విద్యుత్తు కొనుగోలు చేసి జేబులో నింపుకున్న వైసిపి దొంగలు కూటమి ప్రభుత్వాన్ని చూసి అసూయకు గురవుతున్నారన్నారు .మూర?పు నిర్ణయాలతో జగన్ రెడ్డి రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకుని 1. 29 లక్షల కోట్లు అప్పులు మిగిల్చిన ఘనుడుగా కీర్తికెక్కాడన్నారు. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వీర్యమైన విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు చేపడుతుందని గురుమూర్తి తెలిపారు. ఈ సమావేశంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొరిపాటి గోపీచంద్, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బావ ప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచేనాని, ఆక్వా అభివృద్ధి కమిటీ డైరెక్టర్ లంకె నారాయణ ప్రసాద్, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాసు, రాష్ట్ర రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ సొంటి శివరాం ప్రసాద్, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి బచ్చుల అనిల్ ,జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు గడ్డం రాజు, మహిళా నాయకురాలు లంకిశెట్టి నీరజ,కరెడ్లసుశీల ,పార్టీ అధికార ప్రతినిధి వసంత్ కుమారి ,పాలపర్తి పద్మజ, మున్సిపల్ కార్పొరేటర్ జంటకుర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో పైసలు ఎప్పుడు గెలువవు...

### ప్రజల మన్ననలు పొందితేనే విజయాలు సాధ్యం

### అధికారంలో లేకపోతేనే వందకోట్లు ఖర్చు చేసిన మంథని ఎమ్మెల్యే

### నాది ఓటు..పదవితో సంబంధం కాదు..పేగు బంధమే

### దుద్దిళ్ల అరాచకాలను ఎండగట్టేలా చైతన్యం రావాలే

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని/ మహాదేవపూర్, జనవరి-04, నేటిశుభోదయ: ప్రజాస్వామ్యదేశంలో ఎప్పుడు పైసలే గెలుస్తాయనుకోవద్దని, డబ్బున్న ఎంతో మంది నాయకులు ఓటమిని చవిచూశారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం మహాదేవ్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మధన్న ఐదు వందలో వెయ్యో ఇస్తే గెలిచేవాడని అనేక మంది తనతో అంటుంటారని, కానీ ఎప్పుడు అలా పైసలు గెలువయని అన్నారు. గతంలో ఇందిరాగాంధీ, ఎన్టీరామారావు, చిరంజీవిలాంటి వాళ్లు ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారని, మరి వాళ్లకు డబ్బులు లేవా అని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలో మాత్రం అందుకు బిన్నంగా జరుగుతున్న తీరుపై ఆలోచన చేయాలన్నారు. ప్రజలను ప్రేమించాలని, వాళ్లతో ప్రేమించబడితే పైసలు లేకున్నా విజయం సాధించగలమని గ్రామపంచాయతీ ఎన్నికలే నిదర్శనమన్నారు. పదేండ్లు అధికారంలో లేకపోయినా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ గత అసెంబ్లీ ఎన్నికల్లో వంద కోట్ల మేర ఖర్చు చేశారని, రాబోయే ఎన్నికల్లో ఇంకా ఎన్నివేల కోట్లు ఖర్చు చేస్తాడో



ఊహించుకోవాలన్నారు. ఇప్పటికే హైదరాబాద్లో నాలుగు కంపెనీలు పెట్టి తన తమ్ముడిని కలెక్షన్ ఏజెంట్ పెట్టుకున్నాడన్నారు. వాళ్లు స్థానికంగా వ్యాపారాలు చేయరని, ఇండ్లు కట్టుకోరని, సింపుల్ ఉంటూ పై నుంచి డబ్బుల సంచులు తెచ్చుకుంటారని అన్నారు. గతంలో శ్రీపాదరావు సైతం మనోళ్ల కంటే ఆంధ్రోళ్లకే ఎక్కువ పని చేస్తారని చెబుతుండేవారని ఆయన గుర్తుచేశారు. తనది ఓటు, పదవితో సంబంధం కాదని, ప్రజలతో పేగుబంధమేనని, ఆ బంధంతోనే ఇరువై ఏండ్లుగా మీతో ఉంటున్నానని అన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ అరాచకాలను ఎండగట్టడంతో మనం విఫలం అవుతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈనాడు చిన్నకాళేశ్వరం ప్రాజెక్టుకు అడ్డు వస్తున్నారని ఎలికేశ్వరం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్గా ఎంపిక చేసి వంద ఇండ్లు మంజూరీ చేశారని, అయినా ప్రజలు మాత్రం మారలేదన్నారు. ప్రజలు చైతన్యం అయ్యే వరకు తన పోరాటం ఆగదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## మున్సిపల్ ఎన్నికలలో బిజెపి విజయం ఖాయం



గజ్వేల్ నియోజకవర్గం 04 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ పది , పన్నెండు వార్డులకు చెందిన బీజేపీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఏటీ గడ్డ కిష్టాపూర్ పన్నెండు వార్డుకు చెందిన రెడ్డి జేపీని సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దామరంచ కర్ణాకర్ రెడ్డి కండువా కప్పుకొని బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ లు మాట్లాడుతూ మల్లన్న సాగర్ బాధితులను కాంగ్రెస్ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మోసం చేశాయని, బిఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల ఆర్అండ్ఆర్ కాలనీ ప్రజల సమస్యలను గాలికి వదిలేసిందని, కావున ప్రజలు బిఆర్ఎస్ కు ఓటుతో బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కు అధికారం ఉన్న గజ్వేల్ మీద కక్ష సాధింపుతో ఎటువంటి ప్రజా సమస్యల పరిష్కారానికి దారి చూపడం లేదని, గత బిఆర్ఎస్ నేటి కాంగ్రెస్ నాయకుల చాతగానితనంతోనే ఆర్అండ్ఆర్ కాలనీకి ఇన్ని సమస్యలు వచ్చి పడ్డాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కూడ్యాల రాములు, సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సత్తి శివకుమార్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్, ఆర్అండ్ఆర్ కాలనీ బిజెపి నాయకులు బింగి లక్ష్మనారాయణ, దామరంచ దయాకర్ రెడ్డి, పవన్ కుమార్, వంజరి రమేష్, బి.రమేష్, జే.బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణకు సన్మానం



గజ్వేల్ నియోజకవర్గం 04 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ నంగునూరి సత్యనారాయణ ఇటీవల కొమురవెల్లి డైరెక్టర్ గా ఎన్నిక అయిన సందర్భంగా వారిని గజ్వేల్ లో ఆదివారం బాలల సంక్షమ సమితి చైర్మన్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింలు యువజన ప్రతినిధులతో కలిసి సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ఉప సర్పంచ్ గా కౌన్సిలర్ గా పనిచేసి సామాజిక సేవలో దార్మిక సేవలో ముందువరుసలో ఉండే నంగునూరి సత్యనారాయణ కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ గా నియామకమవ్వడం గజ్వేల్ కు గర్వకారణం అన్నారు వారు రాబోవు రోజుల్లో మహెూన్నతస్థితి కీ చేరుకోవాలని కోరుకుంటున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఇంద్రాగౌడ్, సాధుల్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ ల చే శ్రీరామ్ నగర్ సి బ్లాక్ కార్యాలయం ప్రారంభం..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : శేరిలింగంపల్లి డివిజన్ లోగల శ్రీరామ్ నగర్ సీ బ్లాక్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం ను శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ తో కలిసి ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ .ఈ సందర్భంగా కార్పొరేటర్ గ మాట్లాడుతూ.. శ్రీరామ్ నగర్ సి బ్లాక్ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, స్థానికంగా ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుంటానని అన్నారు. గత 10 ఏండ్ల కాలంలో ఎమ్మెల్యే సహకారంతో డివిజన్ అభివృద్ధిలో భాగంగా శ్రీరామ్ నగర్ కాలనీ అభివృద్ధికి అనేక నిధులు వెచ్చించి అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా ఇంకా ఏమైనా పనులు మిగిలి ఉంటే పరిష్కరిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, సీనియర్ నాయకులు రవి కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, చాంద్ పాషా, అనిల్ కుమార్ యాదవ్, బబ్లు, శ్రీరామ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ బాలగౌడ్, టెంపుల్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రవి సాగర్, వైస్ ప్రెసిడెంట్ ఈశ్వర్ గౌడ్, జనరల్ సెక్రటరీ రాజేందర్ గుప్తా, ట్రెజరర్ జైపాల్ రెడ్డి, టెంపుల్ జనరల్ సెక్రటరీ రంజిత్ సాగర్, అడ్వైజర్స్ దుర్గయ్య, చారీ, సంజీవ్ రెడ్డి, శైలజ, భూపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాజన్ బాబు, కృష్ణ సాగర్, నభి స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## దాసరి రామయ్య, పోచమ్మ దంపతుల విగ్రహావిష్కరణ



గజ్వేల్ జనవరి 04 జనవరి 2026 : నేటి శుభోదయ: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి శ్యామ్ మనోహర్ గారి తల్లిదండ్రులు దివంగత దాసరి రామయ్య, దాసరి పోచమ్మ గార్ల ప్రథమ వర్ధంతి (సంవత్సరికం) కార్యక్రమం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం సింగాటం గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సింగాటం గ్రామంలో ఏర్పాటు చేసిన వారి విగ్రహాలను పలువురు ముఖ్య నాయకులు ఆవిష్కరించి, పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ?ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ సమాజం పట్ల, కుటుంబం పట్ల రామయ్య-పోచమ్మ దంపతులు చూపిన మార్గం ఆదర్శనీయమని కొనియాడారు. వారి జ్ఞాపకార్థం విగ్రహాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ప్రెసిడెంట్ స్వామిదాస్, డివిజన్ అధ్యక్షులు కె సత్యం, ప్రధాన కార్యదర్శి వై. యాదగిరి, ఉపాధ్యక్షులు టి. యాదగిరితో పాటు పలువురు సంఘం నాయకులు, కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భర్తను కోల్పోయి దీన స్థితిలో వికలాంగురాలు

### ఆర్థిక సాయం కోసం ఎదురుచూపు

### నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలవండి



గజ్వేల్ నియోజకవర్గం 04 జనవరి 2026 నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గంగమొల్ల (వడ్ల) నర్సింలు(60) అనారోగ్యంతో ఆదివారం ఉదయం మరణించడం జరిగింది.అతని భార్య లక్ష్మ వికలాంగురాలు వారికి పిల్లలు లేరు,చిన్న గుడిసెలో నివాసం ఉంటున్నారు.కటిక పేదరికంతో జీవనం సాగిస్తున్న లక్ష్మ భర్తను కోల్పోవడంతో భర్తకు అంతిమ సంస్కారాలు చేయడానికి డబ్బులు లేక దిక్కుతోచని స్థితిలో ఆర్థిక సహాయాన్ని అర్థిస్తుంది.వికలాంగురాలు పరిస్థితి చూసి గ్రామ ప్రజలు తగినంత ఆర్థిక సహాయం చేశారు.నిరుపేద కుటుంబాలకు సహాయం అందించే ఆర్థిక సేవ సంస్థలు ముందుకు రావాలి.ప్రజా ప్రతినిధులు యువకులు పెద్ద మనసుతో ఈ క్రింది నంబర్ ఫోన్ పే,గూగుల్ పే నెంబర్ 9666553775 కు ఆర్థిక సహాయం అందించి నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలని గ్రామస్తులు కోరారు.



## కేసీఆర్ ఫామ్ హౌస్ ముందర ధర్నా చేయడం అవివేకం : ప్రతాప్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం 04 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మల్లన్నసాగర్ కొండపోచమ్మ సాగర్ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏటిగడ్డ కిష్టాపూర్ లో చేసిన దీక్షలో ఇచ్చిన హామీలు మరచారని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ముంపు గ్రామాల ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. గజ్వేల్ కాంగ్రెస్ నిరుద్యోగులు కెసిఆర్ ఫామ్ హౌస్ దగ్గర ధర్నా చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగం ఇస్తారని ముఖ్యమంత్రి మెప్పుకోసం రాజకీయ లబ్ధి కోసం గజ్వేల్ కాంగ్రెస్ నిరుద్యోగులు ధర్నా చేయడం చాలా విడ్డూరంగా హాస్యాస్పదంగా ఉందని నియోజకవర్గంలో కాంగ్రెస్ నిరుద్యోగులు ఖాళీగా ఉన్నారని, పదవులకోసం తాపత్రయపడే కాంగ్రెస్ నిరుద్యోగులు కెసిఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. గజ్వేల్ కాంగ్రెస్ నిరుద్యోగులకు ఉద్యోగం మీద ఉన్న సోయి గజ్వేల్ అభివృద్ధి మీద లేదని, మీరు చేసే ధర్నా ఎలా ఉందంటే ఆకాశానికి సున్నం వేసే విధంగా మీ వెర్రి వేషాలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న మొన్నటి వర్షాలకు గజ్వేల్ నియోజకవర్గంలో రోడ్లకు పడిన గుంతలు కూడా పూడ్చలేదని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధిలో జీరోగా కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని అభివృద్ధి చేయడంలో పూర్తిగా కాంగ్రెస్ విఫలమయ్యారని మండిపడ్డారు. అభివృద్ధి చేయడానికి చేతగాని దద్దమ్మ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే వెంటనే ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సిగ్గు లేకుండా గజ్వేల్ కాంగ్రెస్ నిరుద్యోగులు ధర్నా చేయడం సిగ్గుచేటని మీకు దమ్ము ధైర్యం ఉంటే మీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర మోకరిల్లి రద్దుచేసిన 180 కోట్ల రూపాయలను మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు రైతులకు సాగునీరు అందించాల్సిందిపోయి, పోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ ప్రాజెక్టుల కింద కాలువలు తవ్వాల్సింది పోయి రద్దయిన నిధులు ముఖ్యమంత్రి చేత మంజూరు చేయించాల్సింది పోయి రైతులకు సకాలంలో యూరియా అందుబాటులో ఉంచాల్సింది పోయి సిగ్గు లేకుండా ఫామ్ హౌస్ దగ్గర ధర్నాలు చేయడం మీ చేతకాని తనానికి మీ అవివేకానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులు చేసే ధర్నాలకు ప్రజలు ఎవరూ కూడా విశ్వసించరని అన్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మాజీ జెడ్పిటిసి పంగా మల్లేశం, పిఏసిఎస్ చైర్మన్ జేజేల వెంకటేష్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ జాకీయుద్దీన్ మాజీ కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, మరికంటి కనకయ్య, బొగ్గుల చందు, మామిడి శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్అండ్ఆర్ కాలనీ కిష్టాపూర్ సర్పంచ్ ప్రతాపరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి బొగ్గుల సురేష్ , సీనియర్ నాయకులు నర్సింగా రావు, విరాహత్ అలీ, భూపాల్ రెడ్డి, గోలి సంతోష్, పాల రమేష్ గౌడ్ , అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారిక విద్య, సాధారణ ఉపాధి వివరాల సేకరించిన విద్యార్థులు.

### ముఖ్యఅతిథిగా పాల్గొని అవగాహన కల్పించిన ఎస్సై కూచిపూడి జగదీష్




తిరుమలాయపాలెం జనవరి 4 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం, జాతీయ సేవా పథకం మూడవరోజు శిబిరం ఏర్పాటు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తిరుమలాయపాలెం గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో విద్యార్థులు అధికారిక విద్య, సాధారణ ఉపాధిలో లేని యువత వివరాలు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించారు . యువత వయస్సు, చదువు వివరాలు , ఉద్యోగ వ్యాపార వివరములు , వారి యొక్క ఆదాయ వివరములు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించారు . తిరుమలాయపాలెం ఎస్సై జగదీష్ అవేర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా విద్యార్థులతో మాట్లాడుతూ, చట్టాలు, సమాజం , విద్యార్థుల పాత్ర గురించి వివరించారు . మహిళలకు ఉన్న రక్షణ చట్టాలను గురించి వివరించారు . సమాజంలో ఉన్న వివిధ రకాల నేరాలను గురించి తెలిపారు. విద్యార్థినులు సమాజంలో ఏ విధంగా మంచి ప్రవర్తనను కలిగి ఉండాలో తెలిపారు. యువత డ్రగ్స్ కి







బానిస కాకూడదని తెలియజేశారు. మహిళలు సాధించిన విజయం లను గురించి తెలుపుతూ విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని వివరించారు. మధ్యాహ్నం భోజన కార్యక్రమం ముగిసిన తర్వాత మోటివేషన్ కార్యక్రమంలో భాగంగా ఏకాగ్రత , యోగాసనాలు గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి విద్యార్థులతో యోగాసనాలు వేయించి ఏకాగ్రత గురించి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం రామ కుమారస్వామి కళాశాల జువాలజీ అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థులకు చదువులో ధ్యానం ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యూనిట్ 1 శ్యామల దేవి, కళాశాల సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ ఆవిర్భావ ముగింపు సభ చరిత్రలో నిలిచిపోతుంది

### సిపిఐ జిల్లా నాయకులు సింగ్ నరసింహారావు, దంతాల బాలరాజు, బత్తుల రాధాకృష్ణ,



తిరుమలాయపాలెం జనవరి 4 (నేటి శుభోదయ): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 18న ఖమ్మంలో జరుగు ముగింపు సభను సిపిఐ రాష్ట్ర కమిటీ కనివిని ఎరగని అబశ్రీశ్రీరీతిలో ఖమ్మంలో జరగబోతుందని దీనికి గ్రామ గ్రామాన సిపిఐ పార్టీ కార్యకర్తలు నాయకులు సానుభూతిపరులు భారీ సంఖ్యలో హాజరుకావాలని సిపిఐ జిల్లా నాయకులు సింగు నరసింహారావు సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, జిల్లా సమితి సభ్యులు దంతాల బాలరాజు కోరారు. తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి, జూపెడ, బచ్చోడు, బీరోలు, తాళ్లచెరువు, తిమ్మకపేట, ఎర్రగడ్డ, కొక్కిరేణి, తిరుమలాయపాలెం గ్రామాలలో ప్రచార జాత కొనసాగింది ఈ ప్రచార జాత కళాకారులు గ్రామాలలో తమ ఆటపాటలతో ప్రజలను అలరింపజేశారు. జనవరి 18న





ఖమ్మంలో జరుగు ఆవిర్భావ ముగింపు సభకు భారీ సంఖ్యలో ప్రజల హాజరుకావాలని ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నుండి మేధావులు హాజరవుతున్నారని వారన్నారు. సోషలిస్ట్ దేశాల ప్రతినిధులు భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో ఉన్న కమ్యూనిస్టు మేధావులు హాజరవుతారని ప్రపంచ దేశాల్లో నెలకొన్న పరిస్థితులు భారతదేశంలో పాలిస్తున్న మతతత్వ బిజెపి వైఖరిని ఎండగడతారని వారన్నారు ప్రతి ఒక్కరు ఆవిర్భావ ముగింపు సభను విజయవంతం చేయాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు సింగ్ నరసింహారావు, దంతాల బాలరాజు, సీతామహాలక్ష్మ, మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ, కొలిశెట్టి వేణు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 04 నేటి శుభోదయ: 60 వ డివిజన్ నాయకులు అలీ ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరం కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శిబిరాన్ని పరిశీలించి డాక్టర్లతో మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే పేషెంట్స్ ని పలకరిస్తూ వైద్య విధానం ఎలాగుందని ఆరా తీస్తూ మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు అక్కడున్న వారి కోరిక మేరకు తాను సైతం బీపీ పరీక్ష చేసుకోగా నార్మల్ గా ఉందని వైద్యులు తెలిపారు.ఉచిత ఆరోగ్య శిబిరాన్ని వృద్ధులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు అబుద్ బిన్ హందాన్,షాదాబ్,అంజద్,అష్రాఫ్,స్థానిక పెద్దమనుషులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం గురు రాఘవేంద్ర స్టడీ సర్కిల్ లో ఉచిత అవగాహన సదస్సు



నేటి శుభోదయ వికారాబాద్ 04 జనవరి : వికారాబాద్ పట్టణ కేంద్రంలో ఉన్న గురు రాఘవేంద్ర స్టడీ సర్కిల్ (జి ఆర్ వి) ఆధ్వర్యంలో జనవరి 5, 2026 (సోమవారం) ఉదయం 9:30 గంటలకు ఉచిత అవగాహనా సదస్సు నిర్వహించనున్నట్లు సంస్థ డైరెక్టర్ శ్రీ కోటయ్య తెలిపారు. ఈ సదస్సులో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతి గాంచిన అధ్యాపకులు పలు ముఖ్యమైన అంశాలపై మార్గనిర్దేశనం చేయనున్నారు. సయ్యద్ వహీద్ రీజనింగ్‌లో, గోపి సార్ ఆర్తమేటిక్‌లో, లింగస్వామి తెలంగాణ ఉద్యమ చరిత్రపై, సుధాకర్ జియోగ్రఫీ పై అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమం వికారాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఎంతో ఉపయోగపడనుంది. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ కోటయ్య సూచించారు. మరిన్ని వివరాల కోసం 9849773134 లేదా 7989630081 నెంబర్లకు సంప్రదించవచ్చు.

## అంబేద్కర్ యూత్ ఏర్పాటుచేసిన మెగా వాలీబాల్ టోర్నమెంట్ (సీజన్ 2 )

### ప్రారంభించిన ఎస్సై పవన్ కుమార్



నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం మండలం రంప ఎర్రం పాలెం గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ సీజన్ 2 రాత్రి 7 గంటలకు గోకవరం ఎస్సై పవన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల కు అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండి ఎలాంటి టోర్నమెంట్స్ ఏర్పాటు చేయడం ఎంతో ఆనందకరమని యువత తప్పుడు మార్గాల్లో కాకుండా ఇలాంటి ఆటలకు ప్రతి ఒక్కరూ సహకరించి సాంప్రదాయాల వద్ద ఈ పండగ సీజన్ జరుపుకోవాలని ఆయన సూచించారు. జూదం వద్దు - సాంప్రదాయం ముద్దు అనే నినాదంతో మీరు చేస్తున్న మంచి కార్యక్రమానికి మా పోలీసులు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఎవరైనా జూధాలు గంజాయి ఎవరైనా కంటబడితే వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు. అనంతరం వాలీబాల్ మ్యాచ్లో ఎస్సై పవన్ కుమార్ ఆడి టోర్నమెంట్ లో పాల్గొన్న జట్టులకు ఎంతో ఉత్సాహాన్ని నింపారు. అరగంటసేపు ఆయన వాలీబాల్ ఎంతో ఉత్సాహంగా ఆడారు ఈ కార్యక్రమంలో ఉంగరాల మణిరత్నం, పెనుగొండసత్యానందం, చింతపల్లి మహాలక్ష్మ, అంబేద్కర్ యూత్ గ్రామ పెద్దలు ఆయా గ్రామాల పోటీదారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు శాస్త్రీయ విద్యను అందించాలి

### ఎస్ఎఫ్ఐ జాతీయ కన్వెన్షన్ లో పాల్గొన్న

### ఎస్ ఎఫ్ ఐ వికారాబాద్ జిల్లా నాయకులు

### నూతన విద్యా విధానం 2020 మరియు వికాసిత్ భారత్ శిక్ష అధిష్ఠాన్ బిల్లును వెంటనే రద్దు చెయ్యాలి

### విద్యా కాశయీకరణ ఆపాలి

### విద్యార్థులకు శాస్త్రీయ విద్యను అందించాలి




నేటి శుభోదయ వికారాబాద్ 04 జనవరి : హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 3,4 తేదీల్లో జరుగుతున్న ఎస్ఎఫ్ ఐ జాతీయ స్థాయి సెమినార్,కన్వెన్షన్ లో ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు పాల్గొన్నారు ఈ కన్వెన్షన్ కు దేశం లోని అన్ని రాష్ట్రాల నాయకులు పాల్గొన్నారని ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కార్యదర్శి అక్బర్ తెలిపారు ముఖ్యముగా జాతీయ కన్వెన్షన్ ఉద్దేశం దేశం లో బీజేపీ ప్రభుత్వం సంస్కరణల పేరుతో విద్యను కషాయకరణ చేస్తూ పెట్టుబడిదారి ప్రైవేట్ వ్యక్తుల చేతిలో పెట్టే విధంగా నూతన చట్టాలు చేస్తుంది అని దేశం లో మతోన్మాద విధానం తీసుకొచ్చి రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా వ్యవస్థలను కూలదోసి ప్రజాస్వామ్య వ్యవస్థల పై దాడి చేస్తుందని దాంట్లో భాగంగానే 2020 నూతన విద్యా విధానం తీసుకొచ్చింది ఈ విద్యా విధానం వల్ల విద్యార్థులకు చిన్నపడి నుండే వృత్తివిద్యా అందిస్తామని చెబుతూనే వారు మధ్యలోనే చదువును ఆపేసే విధంగా విద్యా చట్టాన్ని మార్చారు ఈ నూతన విద్యా విధానం 2020 చట్టం ద్వారా బిజెపి ప్రభుత్వం విద్యను కషాయికరణ చేస్తూ చరిత్రను వక్రీకరిస్తూ భగత్ సింగ్ లాంటి మహనీయుల జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలను తొలగిస్తుంది, భారత స్వాతంత్ర ఉద్యమంలో ఎక్కడా లేని ఆర్ఎస్ఎస్ గురించి ఆర్ఎస్ఎస్ వారే దేశ ప్రేమికులుగా వారి వల్లే దేశానికి సాయంత్రం వచ్చినట్లుగా వారు చరిత్ర ను వక్రీకరిస్తున్నారు, అంతేకాకుండా ఇటీవల కాలంలో ఉన్నత విద్యను పేద ప్రజలకు దూరం చేసే విధంగా వికసిత భారత్ శిక్ష అధిష్టాన పేరుతో చట్టాన్ని చేసి యుజిసి ఐ సిటీని విలీనం చేస్తూ ఉన్నత విద్యకు నిధులు కొరత సృష్టించే విధంగా చట్టం చేసి యూనివర్సిటీ లను బలహీనం చేసే ప్రయత్నం చేస్తుంది ఈ చట్టాలతో కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్నీ నిర్వీర్యం చేస్తుంది ఈ చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని దేశం లో శాస్త్రీయ విద్య అందించాలని అప్పటి వరకు ఎస్ ఎఫ్ ఐ పోరాడుతుందని పేర్కొన్నారు ఈ కన్వెన్షన్ కు జిల్లా అధ్యక్షుడు రాజు,ఉపాధ్యక్షుడు తేజ,సహాయ కార్యదర్శి అనిల్ ,జిల్లా కమిటీ సభ్యులు శివ , అమెర్, పవన్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు గౌరవం



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: సంగెం గ్రామంలో శ్రీ బాలాజీ పొదుపు సంఘం ఆధ్వర్యంలో గ్రామ ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ బాలాజీ పొదుపు సంఘం అధ్యక్షురాలు యెన్నం అనసూయ రెడ్డి ఆధ్వర్యంలో, సంఘ పాలకవర్గ సభ్యుల సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా సంగెం గ్రామ సర్పంచ్ గన్నోజు వేణుగోపాల్ చారిని, డిప్యూటీ సర్పంచ్ మహమ్మద్ షకీల్ ని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అలాగే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న వార్డ్ సభ్యులను కూడా గౌరవించారు. 7వ వార్డు సభ్యుడు కుమ్మరి సాయిరాం , 4వ వార్డు సభ్యురాలు బెర్రీ రోజా , 10వ వార్డు సభ్యురాలు చాకలి బలమని , 06వ వార్డు సభ్యుడు శివ కి ప్రత్యేకంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ పొదుపు సంఘం సభ్యులు భారతమ్మ, చాకలి శాంతమ్మ, వెంకటేష్ యాదమ్మ, కడారి లక్ష్మమ్మ, యాదగిరి, ఎంకేపల్లి గోపాల్ రెడ్డి, లిగామయ్య, రవీందర్, వెంకటేష్, కడారి శ్రీను, బీమయ్య, గుండు నరేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు మరింత కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షంచారు.

## నల్లవెల్లి గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

### నూతన సర్పంచ్ కిషన్ నాయక్ శరవేగంతో అభివృద్ధి పనులు.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 4:: యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ సభావత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ, నల్లవెల్లి గ్రామ ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన అందుబాటులో ఉంటానని అన్నారు, నల్లవెల్లి గ్రామం నుండి తండా వరకు ఒక కిలోమీటర్ తారు రోడ్డు ప్రారంభించడం జరిగింది అన్నారు. అలాగే 250 మీటర్ల సిసి రోడ్డు అభివృద్ధి పనులకు ముందుండే ప్రారంభించారు. మన గ్రామంలో గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉన్న ముందు ముందు వాటర్ సమస్య డ్రైనేజీ సమస్యలు లేకుండా చూసుకుంటాను అని భరోసా కల్పించారు. ప్రజల ఒదరూ కూడా ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూసుకుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మపతి గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు కనమోని జంగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులాం అక్బర్, ఎమ్మా శ్రీశైలం గ్రామ పార్టీ అధ్యక్షులు, మోతిలాల్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, దేరంగుల కొండల్, ఎస్ భీమ్ లాల్, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని/ రామగిరి జనవరి-04, నేటిశుభోదయ:: రామగిరి మండలం, పన్నూర్ గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదివారం విస్తృతంగా పర్యటించి, పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. సెంటనరీ కాలనీ (వకీల్ పల్లి ప్లాట్స్) కి చెందిన



కొంద్ర అంజయ్య ఇటీవల మరణించగా, వారి నివాసానికి చేరుకున్న మధూకర్ మృతుని చిత్రపటానికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం పన్నూర్ గ్రామంలో ఇటీవల కన్నుమూసిన మాధరవేణి అయిలమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా, అనారోగ్యంతో బాధపడుతున్న బండి సారయ్యను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షస్తూ ధైర్యాన్ని నింపారు. ఈ పర్యటనలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పుట్ట మధూకర్ వెంట ఉన్నారు.

## సీఎం సహాయనిధితో పేద కుటుంబానికి ఊరట



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మంద మంజుల భర్త మంద కుమార్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైంది. ఆదివారం ఎమ్మెల్యే శంకర్ బాధిత కుటుంబానికి సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతోందన్నారు. దరఖాస్తు చేసిన వెంటనే ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేయడం అభినందనీయమని తెలిపారు. మండల అధ్యక్షులు గూడ వీరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, గ్రామ అధ్యక్షులు త్రిప్పి శెట్టి సుదర్శన్‌లతో కలిసి చెక్కును పంపిణీ చేశారు. పార్టీలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని, అన్ని రంగాల్లో అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వట్టెల లింగం యాదవ్, ఏర్పుల లింగం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కండక్టర్ పై దాడి చేసిన వ్యక్తులు అరెస్ట్

## రిమాండ్ కు తరలింపు



యాడికి జనవరి 04 అనంతపూర్ జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : విధి నిర్వహణలో ఉన్న కండక్టర్ పై దాడి చేసిన ఘటనలో నిందితులను అరెస్టు చేశామని యాడికి సిఐ ఆర్ శ్రీనివాస్ లో తెలియజేశారు. జనవరి 2 వ తేదీ శుక్రవారం రాత్రి 8.00 గంటలకు తాడిపత్రి డిపో కి చెందిన ఆర్టీసీ బస్సు లో యాడికి నుండి తాడిపత్రి పోవుచుండగా చాకలి ఈశ్వరయ్య బస్సు కండక్టర్ రమణయ్యతో గొడవపడి అతడిని నిట్టూరు గ్రామంలో బస్ స్టాప్ వద్ద బస్సు దిగే సమయంలో స్టాప్ వద్ద నిలబెట్టే విషయంలో వివాదం మొదలుపెట్టి కండక్టర్ రమణయ్య ను కాళ్లు చేతులతో కొట్టుగా అదే సమయంలో అతని సహచరులైన చాకలి బాలన్న, కొట్టం సురేష్, చాకలి బాల నరసింహుడు, చాకలి సుదర్శన్ అనువారు కూడా కాళ్లు చేతులతో కొట్టి మూగ గాయాలు కలుగజేసినారు. ఈ విషయమై 3వ తేదీ ఉదయం టి సి కండక్టర్ రమణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబడింది. ఈ కేసులోని ముద్దాయిలను ఆదివారం యాడికి యుపిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినారు.

# వాసవి క్లబ్ వివిధ దేశాల్లో విస్తరించింది

### వేల కోట్ల రూపాయలతో సేవా కార్యక్రమాలు

### వాసవి క్లబ్ వైభవం నూతన ప్రమాణ స్వీకారోత్సవం లో

### వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ చారు గుండ్ల శ్రీనివాసరావు

వైరా నేటి శుభోదయ: వైరా గత సంవత్సరం జిల్లా స్థాయిలోనే ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి జిల్లాకు మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేశారని వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ చారుగుండ్ల శ్రీనివాసరావు



అన్నారు స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు 2026 నూతన కమిటీ ప్రమాణ స్వీకారం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని వాసవి క్లబ్ వైభవం వైరా నూతన కమిటీ అధ్యక్షులుగా గుండెల రవికుమార్ కార్యదర్శిగా గుండెల శరన్ కోశాధికారిగా బండారు కృష్ణారావు సహాయ కార్యదర్శిగా చీకటిమల్ల చలపతిని జిల్లా అధికారిగా



పెనుగొండ ఉపేంద్రరావు జోన్ చైర్మన్ గా రాయల నాగేశ్వరరావును ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం



మాట్లాడుతూ వివిధ దేశాల్లో వాసవి క్లబ్స్ విస్తరించి ఉన్నాయని ప్రతి సంవత్సరం కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన తెలియజేసినారు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతాచంద్రరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఏ అవసరం ఉన్న తాను అందుబాటులో ఉంటానని అవసరం అయితే సమస్యను మంత్రులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఆయన తెలియజేసినారు భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎంతోమంది నిరుపేద ఆర్యవైశ్య చిరు వ్యాపారస్తులకు తమ బ్యాంకు ద్వారా లోన్లు ఇవ్వటం జరిగిందని ఎల్లప్పుడూ ఆర్యవైశ్యులకు అండగా ఉంటామని ఆయన అన్నారు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇంచార్జ్ గ్రంధి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిరుపేద ఆర్యవైశ్యులకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా అతి తక్కువ ఖర్చుతో వైద్యాన్ని విద్యను అందిస్తామని నిరుపేదల దహన సంస్కారం ఖర్చులు భరిస్తామని నిరుపేదలకు కళ్యాణ ఖర్చులను కొంత చెల్లిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి రాఘవరావు, మిట్టపల్లి నాగేశ్వరరావు (నాగి) కోడుమూరు దయాకర్ కోడుమూరు కోటేశ్వరరావు అను మోలు భాస్కరరావు మిట్టపల్లి శ్రీనివాసరావు తాడికొండ రాము శ్రీనివాసరావు వాసవి క్లబ్ జిల్లా



బాధ్యులు చింతల వినోద్. రేపాక మనోహర్ ఉడత అశోక్. రామ్మోహన్ రాయల ఈశ్వరి మిర్యాల నాగశ్రీలత చీమకుర్తి మనోహర్ దుపకుంట్ల అనిల్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పాల్గొని వాసవి క్లబ్ విశిష్టతను చేయవలసిన కార్యక్రమాలను వివరించి కొత్త కమిటీ కి శుభాకాంక్షలు తెలియజేసినారు

## వైరా మున్సిపాలిటీ అభివృద్ధి నా లక్ష్యం ఎమ్మెల్యే రాందాస్ నాయక్

### మున్సిపాలిటీ అభివృద్ధికి ఎన్ని కోట్ల నిధులైన తీసుకొస్తా

### వైరా మున్సిపాలిటీని రాష్ట్రంలోనే మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలనేదే నా లక్ష్యం



వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీలోని 20 వార్డులలో సుమారు 17 కోట్ల రూపాయల నిధుల మంజూరుతో మునిసిపాలిటీలోని 20 వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాలు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నిర్వహించారు. శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమాల ప్రారంభోత్సవానికి ముందు వైరా రింగ్ రోడ్డు సెంటర్ నందు స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పూలమాల వేశారు. అనంతరం వైరా రిజర్వాయర్ అలుగుల వద్ద దాసాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి. రిజర్వాయర్ విద్యుత్ సబ్స్టేషన్ నుండి దాసాంజనేయ స్వామి దేవాలయం వరకు సుమారు కోటి రూపాయల నిధులు మంజూరు తో సిసి రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే రింగ్ రోడ్డు సెంటర్ నందు మినీ ఫౌంటైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే కూరగాయల మార్కెట్ వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు. అలాగే జాలాది రామకృష్ణ వాటర్ సర్వీసింగ్ సెంటర్ వద్ద నుండి కె వి సి యం డిగ్రీ కాలేజ్ మీదుగా కమ్మవారి కల్యాణ మండపం వరకు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు వైరా మున్సిపాలిటీలోని 20 వార్డులలో సిసి రోడ్లు సైడే నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే రామదాసు నాయక్ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ అభివృద్ధి తన లక్ష్యమని మున్సిపాలిటీ అభివృద్ధికి ఇన్ని కోట్ల రూపాయల నిధులైన తీసుకొస్తానని ఆయన హామీ ఇచ్చారు వైరా పట్టణాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది మునిసిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలనేదే తన లక్ష్యమని ఆయన అన్నారు..వైరా మున్సిపాలిటీలో మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి పనులు వేగంగా జరుగుతున్నాయని అలాగే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని యూనివర్సిటీ కంటే గొప్పగా పాఠశాల నిర్మాణం త్వరలో ప్రారంభం కాబోతుందని ఆయన అన్నారు. అలాగే వైరా రిజర్వాయర్ కు గతంలో నాగార్జునసాగర్





నుండి నీరు వచ్చిన ఎండాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఉండేవని త్రాగునీటికే అనేక ఇబ్బందులు పడ్డారని అటువంటి సమస్యలు ఉండకుండా ఉండేందుకే ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలనలో 100 కోట్లు ఖర్చు చేసి గోదావరి నుండి గోదావరి జలాలను వైరా రిజర్వాయర్కు తీసుకొచ్చామని ఆయన అన్నారు. దీనివల్ల



నియోజకవర్గంలోని 4 మండలాలకు త్రాగునీటి సమస్య సాగునీటి సమస్య ఉండదని ఎండాకాలంలో కూడా 16 17 అడుగుల నీరు నిలువ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. వైరా పట్టణంలోని రెండో పెద్ద రోడ్డుగా వాసవి కళ్యాణ మండపం నుండి కమ్మవారి కళ్యాణ మండపం వరకు నిర్మాణం చేపడుతున్న ఈ రోడ్డును ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు నాణ్యతలో ఎక్కడ రాజీ పడకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా వారం పది రోజులలో పనులను ప్రారంభించాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశించారు. వైరా టౌన్ లో నిరుపేదలైన లబ్ధిదారులకు 500 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని అలాగే అర్హత ఉన్న ప్రతి నిరుపేద లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత నాది అని ఆయన అన్నారు. త్వరలో రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. నిరంతరం ప్రజాక్షమం కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీ పక్షన ప్రజలు నిలబడాలని ప్రజలకు మేలు చేసే ప్రజా ప్రభుత్వాన్ని దీవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు. రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్. మండల కాంగ్రెస్



పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్. పొదిల హరినాథ్. వీరశెట్టి సీతారాములు రాశీపూడి రోశయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు. పాలేటి నరసింహారావు. పమ్మి అశోక్, కొప్పురావూరి శబరి, పనితీ శ్రీను,పనితీ సైదులు,.కట్ట సంతోష్, ధర్నా రాజశేఖర్. మిట్టపల్లి నాగి. గొల్లపూడి కృష్ణారావు కొల్లి రమేష్.సయ్యద్ అన్వర్. మాజీ మార్కెట్ చైర్మన్ బీడీ కే రత్నం. మాజీ జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ. రెండో వార్డ్ మాజీ కౌన్సిలర్ బత్తుల గీత,పల్లపు కొండలు. చెరుకూరి కిరణ్. మాజీ కౌన్సిలర్ సూర్యదేవర శ్రీధర్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐవి నాగేశ్వరరావు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేచర్ల మల్లేశ్వరి. ఆది ఆనందరావు. కంభంపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

**(నేటి శుభోదయ):** రాష్ట్రంలో రానున్న రోజులలో విద్యుత్ చార్జీలు మరింత తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. నూజివీడు లోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం పత్రికా విలేఖరుల సమావేశంలో మంత్రి పార్థసారధి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారులకు వస్తే చార్జీలు పెంచబోమని మాటకు తాము కట్టుబడి ఉన్నామని, అంతేకాక ప్రస్తుతం ఉన్నా విద్యుత్ చార్జీలు తగ్గించేందుకు సి ఎం చర్యలు తీకుంటున్నారన్నారు. ప్రజలకు మంచి చేసే తమ ప్రభుత్వం ట్రూ డౌన్ తో 4789 కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా తగ్గించిందన్నారు. 2019 ముందు తమ ప్రభుత్వ సమయంలో వేలాది కోట్ల రూపాయలతో సోలార్, విండ్ పవర్ ప్లాంట్లు నెలకొల్పి రూ. 2. 49 లకే విద్యుత్ అందిస్తామని కంపెనీలు ముందుకు వచ్చినా, కక్షపూరిత ధోరణితో గత ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. సోలార్, విండ్ విద్యుత్ సంస్థలు 2 రూపాయల 49 పైసలకే విద్యుత్ సరఫరాల చేస్తామన్నా గత ప్రభుత్వం వాటిని వ్యతిరేకించి , రూ. 5. 19, రూ.5. 50 రూపాయల అధిక రేట్లకు ఓపెన్ మార్కెట్ లో విద్యుత్ కొనుగోలుకు అగ్రిమెంట్ కుదుర్చుకుని, విద్యుత్ భారాన్ని ప్రజల నెత్తిన వేశారన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం కారణంగా ట్రూ అప్ పేరుతో 4789 కోట్ల రూపాయలు ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పడిందన్నారు. ఆ భారం ప్రజలపై వేయకుండా తమ ప్రభుత్వమే భరిస్తుందని , తమ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సుపరిపాలనకు ఇది నిదర్శనమన్నారు. ఒక విజనరీ



కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు నాయకత్వం లో ప్రజలకు సుపరిపాలన ఫలాలు అందుతున్నాయన్నారు. ప్రజలకు తమకు ఇచ్చిన అధికారాన్ని ఒక బాధ్యతగా భావించి రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి కస్టోడియన్ గా ఉన్నారన్నారు. గత నవంబర్ నుండి తమ ప్రభుత్వం విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేస్తున్నదని, యూనిట్ కి 13 చొప్పున తగ్గించామన్నారు. 2019 నాటికి తమ ప్రభుత్వం హయాంలో విద్యుత్ రంగంలో మిగులు విద్యుత్ తో ఉంటే దానిని గత ప్రభుత్వం లక్షన్నర కోట్ల రూపాయల అప్పుతో విద్యుత్ రంగాన్ని అదోగతి పాలు చేసిందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికంగా, పర్యాటకంగా, సాఫ్ట్ వేర్ రంగాలను అభివృద్ధి చేసి రాష్ట్రాభివృద్ధి ని గాడిలో పెట్టామన్నారు. సోలార్, విండో, బయో విద్యుత్ రంగాలలో 80 గిగావాట్ల విద్యుత్ ను తక్కువ ధరకు తీసుకునే విధంగా అగ్రిమెంట్ తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలిపేందుకు ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి బాటలో నిలిపేందుకు విదేశాల నుండి లక్షల కోట్ల రూపాయలతో పెట్టుబడి పెట్టేలా పారిశ్రామికవేత్తలను ఒప్పించి పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారని, వీటి ద్వారా రాష్ట్రంలోని లక్షలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు. సూర్య ఘర్ యోజన పథకం కింద పేదలకు సోలార్ విద్యుత్ యూనిట్లు అందిస్తున్నామని, ఎస్సీ, ఎస్టీ లకి నూరు శాతం సబ్సిడీ, బీసీ లకు అదనంగా 50 వేలు అదనంగా సబ్సిడీ అందిస్తున్నామన్నారు. రైతులు పొలాల్లో సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటుచేసుకుంటే ప్రోత్సాహం అందిస్తామన్నారు. మన రాష్ట్రం లో అభివృద్ధిని చూసి ఇతర రాష్ట్రాలు అసూయ ఫీల్ అవుతున్నాయన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, గంజాయి నిర్మూలన కు చర్యలు తీసుకుంటున్నామని, గంజాయి ని సరఫరా చేసేవారిపై కేసులు నమోదు చేసి, కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సరైన ప్రణాళిక లేకుండా పేదల గృహ నిర్మాణాలను పూర్తి చేయలేదన్నారు. రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను రాజముద్రతో జారీ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పంచాయతీల నిధులు పంచాయతీ సిబ్బందికి తెలియకుండానే మయంలో చేసిందన్నారు. ఉపముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని, రాష్టంలోని గ్రామాలలో 5 వేల కిలోమీటర్ల మేర రోడ్లు, ప్రతీ ఇంటికీ త్రాగునీటి పైప్ కనెక్షన్ అందిస్తున్నరన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# సేవంటే మమ అనిపించడం కాదు

## ఆర్యవైశ్య నిరుపేదలను ఆదుకోవాలి

## ప్రతి ఆర్యవైశ్య విద్యార్థులను ఆదుకుంటాం

## గ్రంధి ప్రవీణ్ కుమార్ జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇంచార్జ్




వైరా నేటి శుభోదయ: సమాజంలో సేవ చేయడమంటే మమ అనిపించడం కాదని ఫోటోలు దిగటం కాదని నిరుపేద ఆర్యవైశ్యులు ఆదుకోవడం లో కృషి చేయాలని ఆయన సూచించారు ప్రతి ఆర్యవైశ్య నిరుపేద కుటుంబంలో



చదువుకు దూరమైన విద్యార్థులను ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆదుకుంటుందని ప్రవీణ్ కుమార్ తెలిపారు. వాసవి క్లబ్ వైభవం ప్రమాణ స్వీకార మహోత్సవంలో ప్రవీణ్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ను పక్కన పడేసిన నాయకులు ఈరోజు మరలా పునర్దించటం మంచిదేనని కానీ చిత్తశుద్ధి లేని నాయకులు ఉండటం దురదృష్టకరమని అన్నారు. ప్రతి ఆర్యవైశ్య సభ్యత్వానికి 30 రూపాయలు చెల్లిస్తే 70 రూపాయలు ఆర్యవైశ్య కార్పొరేషన్ అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఏది ఏమైనా ఆర్యవైశ్య కుటుంబం ఆదుకోటమే మా కార్పొరేషన్ అని అన్నారు. మేము అన్ని సహించి ఉంటున్నామని పెద్ద తరహా మనుషులు పెద్ద తరహా ఉండటమే మంచిది అని అన్నారు. చెప్పుడు సలహాలతో తప్పుడు సూచనలతో ఆర్యవైశ్య కుటుంబ సభ్యుల మనోభావాలను దెబ్బతీయొద్దని సూచించారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా ఆర్యవైశ్య నాయకులు ఖచ్చితంగా పోటీ చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు

# దాసాంజనేయ స్వామి దేవాలయం వరకు సిసి రోడ్డు శంకుస్థాపన

## ఆంజనేయ స్వామి దీవెనలు అందరికీ ఉండాలి . రాందాస్ నాయక్



వైరా నేటి శుభోదయ: వైరా ప్రాజెక్టు అలుగుల వద్ద ఉన్నటువంటి దక్షిణ ముఖ దాసాంజనేయ స్వామి దేవాలయానికి వెళ్లే రహదారిలో ఈరోజు మిషన్ భగీరథ ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్ నుంచి స్వామి



దేవాలయం వరకు సిసి రోడ్ నిర్మాణము మరియు అలుగుల ప్రవాహం వద్ద కల్వర్టుల నిర్మాణానికి సుమారు కోటి రూపాయల అంచనా వ్యయంతో జరిగే కార్యక్రమానికి ఈరోజు వైరా నియోజకవర్గ శాసనసభ్యులు



మాలోత్ రామదాసు నాయక్ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు దేవాలయానికి వెళ్లే భక్తుల యొక్క కోరిక మేరకు అలుగుల ప్రవాహం ఉన్నప్పుడు దేవాలయానికి రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నటువంటి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో దాసాంజనేయ స్వామి కమిటీ చైర్మన్ చావా శ్రీనివాసరావు చింత నిప్పు వెంకటయ్య పెద్దప్రోలు లక్ష్మయ్య మన్నేపల్లి ప్రదీప్ బండారుపల్లి రవీంద్రబాబు ఊరుకొండ వెంకటేశ్వరరావు చెరుకూరి శ్రీనివాసరావు యనమల శ్రీనివాస్ రెడ్డి జాలాది కోటేశ్వరావు చాలా అది తిరుపతిరావు ఆళ్ల సత్యం తాళ్లపల్లి కృష్ణారావు ఏలూరు వెంకటేశ్వరరావు పెద్దిరెడ్డి రామకృష్ణ పైడిపల్లి రవి పైడిపల్లి జగన్ హరి రమేష్ మరియు ఐదవ వార్డ్ మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత మాజీ కో ఆప్షన్ సభ్యురాలు నూకల అన్నపూర్ణ రాయల అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు

# జూలపల్లి లో ఘనంగా శ్రీ గౌర్ - నితాయి వార్షికో బ్రహ్మోత్సవం

## ముఖ్యఅతిథిగా ఇస్కాన్ సాధువులు: ప్రణవానంద దాసు స్వామి ప్రవచనాలు

## జిల్లపల్లి గ్రామస్తులు పావనేశ్వర్ దాస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక శోభ

## పాల్గొన్న గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్





జనవరి 4 తలకొండపల్లి:నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం జులపల్లి గ్రామంలో పవనేశ్వర్ దాస్( కమ్మరి పాండు) కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ గౌర్- నీతాయ్ వార్షిక బ్రహ్మోత్సవము. శ్రీ శ్రీ శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది.మొదటగా శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి వారికి అభిషేకం,పుష్పార్చన,యజ్ఞోమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇస్కాన్ టెంపుల్ సాధువులు ప్రణవానంద దాసు స్వామి హాజరై భక్తులకు భగవద్గీత ప్రవచనాలు చెప్పడం జరిగింది. ప్రణవానంద దాసు స్వామి ఇస్కాన్ కు చెందిన ఆధ్యాత్మిక బోధకుడు,ఆయన భగవద్గీత మరియు శ్రీకృష్ణ తత్వాన్ని బోధించారు.ఆధ్యాత్మిక మార్గంలో ప్రజలకు సహాయం చేయడానికి జీవితాన్ని అంకితం చేశారు, తెలుగులో భగవద్గీత, భక్తి గీతాలు,మరియు ఆధ్యాత్మిక ప్రసంగాలు అందిస్తూ మరియు ఇతర వేదికల ద్వారా ప్రచారం చేస్తున్నారు,ముఖ్యంగా తెలుగు మాట్లాడే భక్తులకు ఆయన మార్గదర్శకత్వం అందిచారు.వీటితోపాటు ప్రధాన అతిథితులుగా 100 మంది సాధువులు, సన్యాసులు రావడంతో జులపల్లి గ్రామం ఆధ్యాత్మిక



వైభవంతో మారు మ్రారోగిపోయింది.హరినామ కీర్తనంతో గ్రామమంతా భక్తిమయంలో మునిగిపోయారు.గ్రామంలో స్వామివారి ఊరేగింపు మరింత ఉత్సాహాన్ని భక్తులలో నింపింది.గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్,పాలక మండలి సభ్యులు,గ్రామ పెద్దలు దైవ కార్యక్రమంలో పాల్గొని నేటి తరానికి భక్తి మార్గంలో నడవాలని మనస్ఫూర్తిగా మదిలో తలుచుకుంటూ దైవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు మహిళలు చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటును వినియోగించుకొన్నవారికి మున్సిపల్ ఎన్నికల్లో అవకాశం?




నేటి శుభోదయ వికారాబాద్ 04 జనవరి : వికారాబాద్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ పరిధిలో వేల సంఖ్యలో దొంగ ఓట్లు ఉన్నాయి. గ్రామ పంచాయతీ ఓటర్ల నుంచి మున్సిపల్ కౌన్సిల్ గా నామినేషన్ వేసే వారికి ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంది. వికారాబాద్ మున్సిపల్ పరిధిలో ఒక్క వార్డులో సుమారు వందకు పైగా దొంగోట్లు ఉన్నాయని అంచనా ఉంది. దొంగ ఓట్లు తొలగింపులు అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని చర్చ కొనసాగుతుంది. మున్సిపల్ పరిధిలో ఉన్న ఓటర్ల జాబితాని పక్కాగా తనిఖీ చేసిన తర్వాతే ఓటర్ లిస్ట్ ఫైనల్ చేయాలని పలువురు పట్టణవాసులు కోరుతున్నారు. ఇప్పటికే గ్రామాలలో ఓట్లు వేసి ఉన్న వారి వివరాలు సేకరించి వికారాబాద్ మున్సిపల్ పరిధిలో వాళ్ల ఓట్లని తొలగించాలని పట్టణ వాసులు కోరుతున్నారు. ఓటు ఉంటే చాలుః డబ్బులు వస్తాయని ఆశతో ఒక్కొక్కరికి రెండు రెండు ఓట్లు రాయించుకొని దొంగ ఓట్లు కొన్నవాడి రాజ్యమేలే పరిస్థితి వికారాబాద్ జిల్లా మున్సిపల్ పరిధిలో ఏర్పడింది.

# పేదలకు మౌళిక వసతుల కల్పన లక్ష్యంగా పటిష్ట చర్యలు

## -తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## ఆర్థిక ఇబ్బందులు ఉన్న అనేక సంక్షమ పథకాలను అమలు చేస్తున్నాం

## ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, ఏదులాపురం, నేటి శుభోదయ ::: పేదలకు మౌళిక వసతుల కల్పన లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకుంటు న్నామని, ఏదులాపురం మునిసిపల్ పరిధిలో గత రెండు సంవత్సరాలలో 56 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేసామని రాష్ట్ర రెవెన్యూ, గృహ




నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రివర్యులు, ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి టెంపుల్ సిటీలో 33 లక్షల 90 వేల రూపాయలతో, చిన్న తండాలో 20 లక్షల 33 వేల రూపాయలతో, సూర్యనగర్ లో 24 లక్షల 87 వేల రూపాయలతో, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో 24 లక్షల 87 వేల



రూపాయిలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఏదులాపురం పెద్దతండా గ్రామ పంచాయతీ పరిధిలో గత రెండు సంవత్సరాల కాలంలో 14 కోట్ల రూపాయలతో వివిధ మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేశామని అన్నారు. ప్రజలకు మౌళిక వసతుల కల్పన, సంక్షమ కార్యక్రమాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. పెద్దతండాలో నూతనంగా నివాసం ఉంటున్న ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రాబోయే ఏప్రిల్ నెలలో మరో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం ప్రారంభిస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ఉంటుందని మంత్రి తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడీ భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు



అందించాలని, ఇండ్లపై నుంచి విద్యుత్ తీగల తరలింపు పనులు త్వరలో ప్రారంభమవు తాయని అన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో ఏదులాపురం పాత గ్రామ పంచాయతీలో అభివృద్ధి కోసం 56 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో గతంలో వచ్చిన వరదలు దృష్ట్యా ప్రభుత్వం నష్టపోయిన కుటుంబాలకు కొంత సహాయం చేశామని భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా 580 కోట్ల రూపాయలతో మున్నేరు నదికి రిటైనింగ్ వాల్ యుద్ధ ప్రాతిపదికన రాబోయే వర్షాకాలం నాటికి పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం రాబోయే 10 రోజులలో కాలనీలో అవసరమైన మరమ్మత్తు పనులు కూడా చేపడతామని అన్నారు. సన్న బియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల పంపిణీ, పేదల గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, గురుకులాల్లో విద్యార్థులకు డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు సిసి రోడ్ల నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకుంటున్నామని, ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ కమీషనర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఏదులాపురం పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిందని, సీసీ రోడ్లు, డ్రైయిన్ ప్రతి వార్డులో కల్పించేందుకు చర్యలు చేపడుతూ పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా







మంత్రివర్యులు గుర్రాలపాడు తండా లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారు నునావత్ భారతి నిర్మించుకున్న ఇంటి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి డబ్బులు జమ అయినది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి సునీల్ దత్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ్ బాబు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నుంచే పెన్షనర్ల సమర శంఖం

## పోరాటం లేకుండా సమస్యలు పరిష్కారం కావు

## పెన్షనర్ల సంఘం జాతీయ కార్యదర్శి సుధాకర్

## పెన్షనర్ల డైరీ, క్యాలెండర్ విడుదల




ఖమ్మం, నేటి శుభోదయ ::: పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం నుంచే సమర శంఖం పూరించాలని ఆలిండియా స్టేట్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి. సుధాకర్ పిలుపునిచ్చారు. పోరాటం లేకుండా ఎక్కడ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని ప్రభుత్వాల వైఖరి మారాలంటే పోరాటమే శరణ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్ల సదస్సు ఆదివారం స్థానిక టిఎన్జీవో ఫంక్షన్ హాల్లో జరిగింది. జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో సుధాకర్ మాట్లాడుతూ పాలక వర్గాలు పెన్షనర్ల పై పెట్టే ఖర్చు ను వృధా ఖర్చుగా భావిస్తున్నాయని ఈ క్రమంలోనే ఓపిఎస్ ను రద్దు చేశారని ఆయన తెలిపారు. 2014లో రాంలీలా మైదానంలో 10 లక్షల మందితో ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఆ తర్వాత సుప్రీం




కోర్టు కూడా పెన్షన్ భిక్ష కాదని ఉద్యోగుల హక్కు అని తీర్పునిచ్చిన సంగతి ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత పెన్షన్ విధానంలో అనేక లోపాలు ఉన్నాయని పెరుగుదల ఉండదని ఆఖరి 12 నెలల వేతనంలో సగం మాత్రమే ఇస్తారని ఆయన తెలిపారు. పెన్షన్ వ్యాలిడేషన్ చట్టం వచ్చిందని రూల్సు మార్చారని 2026 జనవరి ఒకటి నుంచి ఎనిమిదవ వేతన కమిటీ సిఫారసులను అమలు చేసే అధికారం కేంద్రం తన చేతుల్లోకి తీసుకుందని సుధాకర్ తెలిపారు. కంట్రోల్ పే కమిషన్ను అనుసరించి 15 రాష్ట్రాలు పే రీవిజన్ను అమలు చేస్తున్నాయని దక్షణాది రాష్ట్రాలలో సొంత పిఆర్సి ఉన్నాయని అయినా కేంద్రం మనకు నష్టం చేసే విధంగా నియమాలను రూపొందిస్తే రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. ఎదుగుదల లేని పిఆర్సి, డిఏలు రాకుండా ఇలాగే కొనసాగిద్దామా అని ఆయన పెన్షనర్లను ప్రశ్నించారు. మార్చి 25ను విద్రోహ దినంగా పెన్షనర్లు పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. మహారాష్ట్రలో హెల్ప్ స్కిమ్ రూ.36వేల వరకే పరిమితమైందని పశ్చిమబెంగాల్ లో డిఏలు



కోర్టు ద్వారా పొందాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెన్షనర్లకు మద్దతు ఉందని చెప్పిన ప్రభుత్వాలు ఆ తర్వాత సమస్యలను పరిష్కరించ లేదని ఆయన అన్నారు. జేఏసి నాయకత్వంపై ఉద్యమ బాధ్యత ఉందని రాజస్థాన్, ఛత్తీస్ ఘఢ్ రాష్ట్రాలు పాత పెన్షన్ స్కీమును పునరుద్దరించాయని ఈ రాష్ట్రంలో కూడా ఓపిఎస్ అమలయ్యేవిధంగా పోరాటం కొనసాగించాలన్నారు. సభలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు అర్విణిరాజేంద్రబాబు మాట్లాడుతూ ఐక్య ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని తమిళ నాడులో పాత పెన్షన్ స్కీమును అమలు చేస్తున్నట్లే తెలంగాణలో కూడా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో అనేక ఉద్యమాలు పురుడుపోసుకున్నాయని పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఖమ్మం వేదికగా ఉద్యమం ఉధృతం చేయాలని రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. ఐక్య కార్యాచరణకు తమ సంఘం సంపూర్ణ మద్దతునిస్తుందని ఆయన తెలిపారు. ఈ సభలోజాతీయ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి జయభారతి, తెలంగాణ మహిళా పెన్షనర్ల సంఘం చైర్పర్సన్ వి. రమాదేవి, సంఘం నాయకులు నాగమణి, శంకరలింగం రామమనోహర్, పురుషోత్తం, టిజివో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, ఖమ్మం ఎస్టీఓవేలాద్రి, జిల్లా నాయకులు రాయల రవికుమార్, ఐవి భాస్కరాచారి, కనపర్తి వెంకటేశ్వర్లు, గుర్రాల శ్రీనివాసరావు, మేరీ ఏసుపాదం, తాడిఅంజలి,పెదమళ్ల సత్యనారాయణ, శరత్ బాబు, ఊడుగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




### డైరీ ఆవిష్కరణ, సన్మానం :

సదస్సు అనంతరం పెన్షనర్ల సంఘం డైరీని, క్యాలెండర్ను అసోసియేషన్ నాయకులు ఆవిష్కరించారు. సదస్సు సందర్భంగా వివిధ శాఖలకు చెందిన పలువురిని సీనియర్ పెన్షనర్లను ఘనంగా సన్మానించారు.

# తండ్రీఉకొడుకుల మృతితో శోకసంద్రంలో ఉన్న బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ



మంథని/రామగిరి, జనవరి-04 నేటి శుభోదయ: మంథని నియోజకవర్గం లోని రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంలో తండ్రి కొడుకులు నూతన సంవత్సరం రోజున ఒకే కుటుంబంలో వరుసగా చోటుచేసుకున్న తండ్రీఉకొడుకుల మృతి ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. అనారోగ్యంతో తండ్రి ఎరుకల రాజేశం మృతి చెందగా, అదే రోజున ఆకస్మిక గుండె నొప్పితో కొడుకు ఎరుకల శ్రీకాంత్ కూడా కన్నుమూయడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఈ హృదయ విదారక ఘటనకు సంబంధించి విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎంపీ వంశీకృష్ణ, ఈ దుర్ఘటన పట్ల తన తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ, తండ్రీఉకొడుకుల ఆకస్మిక మృతి తీరని లోటని అన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అందాల్సిన సహాయంపై అధికారులతో మాట్లాడతామని హామీ ఇచ్చారు.

## సుబ్లేడు మాకుల తండా కు ఐదు కోట్ల వ్యయంతో బీటీ రోడ్డుకి శంకుస్థాపన

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, సర్పంచ్ సంఘ బత్తుల స్వాతి రెడ్డి



తిరుమలాయపాలెం జనవరి 4 (నేటి శుభోదయ): కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పాలేరు శాసనసభ్యులు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి అన్నారు. సుబ్లేడ్ నంది కాలువ నుంచి మాకుల తండా కు పంచాయతీరాజ్ నిధులతో సుమారు 5 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన స్థానిక సర్పంచ్ సంఘ బత్తుల స్వాతి రెడ్డి తో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో నడుస్తుందని గ్రామాల్లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో మౌలిక వసతులు కల్పన బీడీ రోడ్లు సిసి రోడ్లు గ్రామపంచాయతీ నూతన భవనాలు అంతర్ జిల్లాల రోడ్లు అన్ని పూర్తవుతున్నాయని ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధికంగా గెలుపొందారని ఈ సందర్భంగా వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నూతన సర్పంచులు మంత్రి పొంగులేటి ఆశీస్సులతో గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంఘ బత్తుల స్వాతి సుమన్ రెడ్డి,ఉపసర్పంచ్ భూక్యా అనీల్ కుమార్, వర్డ్ మెంబర్స్ బట్టి సరిత నాగరాజు, గంధసిరి శ్రీనివాస్, గండమళ్ళ అభిలాష్,భూక్యా అచ్చమ్మ సతీష్,వనవాసం నరసింహ రెడ్డి,వనవాసం అమృత రెడ్డి,మాజీ సర్పంచ్ లు ఉపసర్పంచ్ బత్తుల వెంకట్ నారాయణ,భూక్యా వీరన్న, మాజీ వర్డ్ మెంబర్స్, తాళ్ల మల్లయ్య,గోల్కొండ శ్రీను,బండారు వెంకటేష్, నర్ర సాయి, మొట్టమర్రి లింగయ్య సాయి, భూక్యా అచ్చ, బట్టి వెంకటేశ్వర్లు,తోట వెంకన్న,గంధసిరి నవీన్,బోడ రమేష్, మెట్టు అనిల్ కుమార్, గంట రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ వేధాద్రి బ్రహ్మోత్సవాలకు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కి ఆహ్వానం అందజేత

ఆలయ ధర్మకర్త జి శ్రీనివాసమూర్తి



జనవరి 4 తలకొండపల్లి: నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో 9,10,11, తేదీలలో జరిగే శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మ నరసింహ స్వామి బ్రహ్మోత్సవలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించిన వేదాద్రి లక్ష్మనరసింహస్వామి ఆలయ ధర్మకర్త జి శ్రీనివాసమూర్తి మరియు,గ్రామం లో 10 పడకల ఆసుపత్రిని మంజూరు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు డోకూరి ప్రభాకర్ రెడ్డి, గ్రామస్తులు పి అశోక్ బాబు బి.నర్సింలు, ఎం.ఏ. అజీజ్ మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి ఆరిఫ్ ,తది తరులు పాల్గొన్నారు.

## బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు





విస్సన్నపేట : నేటి శుభోదయ (ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట మండల బహుజన ఐక్యవేదిక అధ్యక్షలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పూలే దంపతుల విగ్రహాలకు పూల మాలలు వేసి జయంతి వేడుక లో ఘన నివాళి అర్పించిన బహుజన ఐక్యవేదిక విస్సన్నపేట సభ్యులు ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేట మండల నడిబొడ్డున రెడ్డీగూడెం రోడ్డులో ఏర్పాటు చేసిన పూలే దంపతుల విగ్రహాల వద్ద ముత్తం శెట్టి శ్రీనివాసరావు కొండా రాజకుమార్ అధ్యక్షతన భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా దళిత బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో పూలే దంపతులు విగ్రహాలకు పూలాభిషేకం చేసి దంపతులకు ఘనమైన నివాళి అర్పించారు ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు వక్తలు మాట్లాడుతూ ఈ సుదినం రోజును జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవటం గర్వించదగిన అంశం అని తమ సందేశం వినిపించారు ముఖ్య అతిథిగా ఎంపీపీ గద్దల మల్లయ్య పాల్గొనగా,గొర్రె లాజర్,పల్లెపాలెం లక్ష్మయ్య,సిరసాని ప్రకాష్(లీగల్ సెల్),సూర్రాజు,ముంగా జయరాజు,వెంకటస్వామి, నాగరాజు విస్సంపల్లి,మేకల జ్ఞాన రత్నం,మేకల కిరణ్,మేడా కమలాకర్,మల్లయ్య స్వామి(అమ్మా ల్యాబ్),ధనరాజు,యేసు రత్నం,కోపల్లి జైకర్,చిరంజీవి,రాజేంద్రప్రసాద్, వెలిశల నాగేశ్వరరావు,బోట్ల శివ సత్యనారాయణ,లాము కొండలరావు,తిరుమల శ్రీనివాసరావు,రాము,బాలస్వామి, రావ ణ బ్రహ్మ తదితరులు అనంతరం ఈ కార్యక్రమంలో అనంతరం మరియు బాలికల హాస్టల్ నందు మరియు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ నందు సావిత్రిబాయ్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి చిన్నారులకు స్వీట్స్ పంచడం జరిగింది.

## సుబ్లేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొంది విజయం సాధించిన సర్పంచ్, ఉపసర్పంచ్ ను

శాలువాతో సన్మానించిన అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మ, అంగన్వాడీ టీచర్లు



తిరుమలాయపాలెం: జనవరి 4 (నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామలో నూతన సర్పంచ్ గా,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ రామసహాయం నరేష్ రెడ్డి ఆశీస్సులతో గెలిచిన సందర్భంగా, సంగబత్తుల స్వాతి సుమన్ రెడ్డి, ఉపసర్పంచ్ భూక్యా కానీల్ కుమార్ నాయక్ కు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసిన, సూపర్వైజర్ లక్ష్మ, అంగన్వాడీ టీచర్స్ నెలూట్ల పుష్పవతి, గండమల్ల పద్మ, వశపొంగు గాయత్రి, భూక్యా దస్మా, భూక్యా లలిత, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాహినిలో పరివార్ వన మహోత్సవం

## (ఫ్యాకల్టీ గార్డెన్ పార్టీ)



విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్) : తిరువూరు నియోజక వర్గంలోని శ్రీ వాహిని ఇజనీరింగ్ కళాశాలలో తరపున పరివార్ వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించిన కళాశాల యాజమాన్యం అధ్యాపక బృందం ఈ రోజు కుటుంబ సమేతంగా ఉత్సాహంగా చక్కని ఐక్యత పూర్వక సమ్మేళనంలో పాల్గొన్న అధ్యాపక సిబ్బంది కుటుంబసమేతంగా పాల్గొని ఉల్లాసంతో సరదాగా సాగిన కార్యక్రములో ఆట పాటలతో సరదా సరదాగా సంతోషంగా కలిసిమెలసి గడిపారు శ్రీ వాహిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పరివార్ ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ గార్డెన్ పార్టీ కార్యక్రమం ఈ



రోజు బొడ్డు శ్రీను మామిడి తోటలో ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు వరకు వివిధ వినోదాత్మక కార్యక్రమాలతో సందడిగా సాగిన ఈ వేడుకలో బోధనా,బోధేతర సిబ్బంది కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించటం జరిగింది కార్యక్రమాన్ని కాలేజ్ కారస్పాండెంట్ శ్రీ పోట్రు నాగేశ్వరరావు ప్రారంభించగా సంబంధిత కార్యక్రమాలకు ప్రిన్సిపల్ డా.ఆర్.నాగేంద్రబాబు,ట్రెజరర్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ ముత్యాల కిశోర్ బాబు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు శ్రీ శేషగిరి,శ్రీ పి యల్ జి కె మూర్తి,వైస్ ప్రెసిడెంట్ ఎస్.మురళి,డైరెక్టర్ శ్రీమతి ఆర్.శ్రీలత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ కార్యక్రమ ఉద్దేశం



సంస్థలో పని చేసే ప్రతి ఒక్కరు కుటుంబ బంధాలను,సిబ్బంది ఐక్యతను బలోపేతం చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో తోడ్పడుతాయని యాజమాన్యం వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీ వాహిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరివార్ క్లబ్ కన్వీనర్ రెవ్. డా. వి.జె. మోసెస్,డీన్ అకడమిక్స్ డా. కె. కిరణ్,వివిధ విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్టంప్ బౌలింగ్,టగ్ ఆఫ్ వార్,బాల్స్ ఇన్ ద బిన్,త్రో బాల్ ఈజీ చైర్ వంటి ఆటలు అందరినీ ఆకట్టుకున్నాయి,పురుషులు, మహిళలు, పిల్లలు వేర్వేరు విభాగాలుగా పాల్గొనేలా ఆటలు నిర్వహించగా విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల కోసం అల్పాహారం,మహా విందు భోజనం మరియు సాయంత్రం టీ-స్నాక్స్ వంటి పసందైన వంటకాలతో విందు భోజనం ఏర్పాటు చేశారు, పచ్చని వాతావరణంలో మామిడి తోటలో కుటుంబ సమేతంగా గడిపిన సంతోష క్షణాలు అందరికీ చిరస్థాయిగా నిలిచిపోయే మధుర స్మృతులు అందించటం స్థిరతాయిగా నిలిపోయేలా నిర్వహించారు, అనంతరం వోటు ఆఫ్ థ్యాంక్స్ అనంతరం జాతీయ గీతంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది,ఈ ఫ్యాకల్టీ గార్డెన్ పార్టీ శ్రీ వాహిని పరివార్ సభ్యుల మధ్య ఐక్యతను మరింతగా పెంపొందించిందని నిర్వాహకులు తెలిపారు.

# విధి నిర్వహణలో మానవత్వం

## దారి తప్పిన వయోవృద్ధుడికి ఆపద్బాంధవుడిగా మారిన డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్

## 75 ఏళ్ల వయోవృద్ధుడికి అప్పనహస్తం తక్షణ స్పందనతో ప్రాణాలు కాపాడిన జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి

ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా విధి నిర్వహణలో ఉన్నా మానవత్వాన్ని మరువని వ్యక్తిగా జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. వైరా అయ్యప్ప స్వామి గుడి



ప్రాంతంలో దారి తప్పి రెండు మూడు రోజులుగా తిరుగుతున్న సుమారు 75 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధుడిని గమనించి, అతడికి తక్షణ వైద్యం అందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు.

### టీ కొట్టు మహిళ సమాచారం, వెంటనే స్పందన

వైరా వెళ్తున్న సమయంలో అక్కడి కిరాణా షాపు నిర్వాహకులు దారి తప్పి తిరుగుతున్న వయోవృద్ధుడి పరిస్థితిని డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. సమాచారం అందగానే ఆలస్యం చేయకుండా వయోవృద్ధుడి వద్దకు స్వయంగా వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. ఆ వయోవృద్ధుడు కనీసం మాట్లాడలేని స్థితిలో, తీవ్ర



నీరసంతో ఉన్నట్లు గమనించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్, పరిస్థితి విషమంగా ఉందని అర్థం చేసుకుని వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు.

### 108 సిబ్బంది అనూహ్య స్పందన

సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది అతి వేగంగా సంఘటన స్థలానికి చేరుకున్నారు. అంబులెన్స్ వచ్చేలోపు, అలాగే అంబులెన్స్‌లో కూడా డాక్టర్ రాజశేఖర్ గౌడ్ స్వయంగా ఫస్ట్ ఎయిడ్ చికిత్స అందించడం విశేషం.

### గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలింపు

వయోవృద్ధుడిని తక్షణమే ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ గౌడ్, గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ గారికి ఫోన్ ద్వారా పూర్తి ఆరోగ్య వివరాలు తెలియజేశారు.

### సూపరింటెండెంట్ అలర్ట్ , మెరుగైన వైద్యం

డాక్టర్ నరేందర్ వెంటనే స్పందించి ఆస్పత్రి సిబ్బందిని అలర్ట్ చేశారు. వారి టీమ్ డాక్టర్లతో సమన్వయం చేసుకుని వయోవృద్ధుడికి తక్షణం మెరుగైన వైద్యం అందించారు. ప్రస్తుతం ఆ వ్యక్తి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు.

### పోలీస్ శాఖకు సమాచారం, వివరాల సేకరణ

వయోవృద్ధుడు ఎక్కడి నుంచి వచ్చాడు, కుటుంబ సభ్యులు



ఎవరు అనే విషయాలపై తెలుసుకునేందుకు పోలీస్ డిపార్ట్మెంట్‌కు సమాచారం ఇచ్చి, ఆస్పత్రి సిబ్బందితో కలిసి వివరాలు సేకరించే ప్రయత్నం కొనసాగిస్తున్నారు.

### ప్రజల ప్రశంసలు

గతంలో కూడా మార్గమధ్యలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గాని , ఆయా సందర్భాల్లో అనారోగ్య కారణాలవల్ల ఇబ్బంది పడుతున్న వారికి గాని , తన వంతుగా సాధ్యమైనంత వరకు సహాయ సహకారాలు అందించేవారు. ఇలా విధి నిర్వహణతో పాటు మానవత్వాన్ని చాటుకున్న డాక్టర్ కేశగాని రాజశేఖర్ గౌడ్ చర్యపై ప్రజలు, వైద్య వర్గాలు ప్రశంసలు కురిపిస్తున్నాయి. “ఇలాంటి అధికారులే సమాజానికి ఆదర్శం” అంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అంబులెన్సు వ్యవస్థ చక్కగా పనిచేస్తుంటే పిచ్చి ప్రేలాపనలు

## చేస్తున్న వైసిపి నాయకులు

## 108, 104 వాహనాలను పరిశీలించిన కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షలు వీరంకి గురుమూర్తి



మచిలీపట్నం, జనవరి 4 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) అంబులెన్స్ వాహనాల వ్యవస్థ చక్కని పని విధానంతో నడుస్తుంటే వైసిపీ నాయకుల పిచ్చి ప్రేలాపనలకు ప్రజలు నవ్వుకుంటున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి ఏద్దేవా చేశారు. కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నం ప్రభుత్వ హాస్పిటల్లో ఆదివారం 104 ,108 అంబులెన్స్ లను గురుమూర్తి తోపాటు పలువురు కూటమి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడున్న అంబులెన్సును పరిశీలించి పనిచేసేవిధానంపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. 104,108 అంబులెన్స్ లను తమ హయాంలో నిర్లక్ష్యం చేసి ఇప్పుడు శ్రీరంగనీతులు చెబుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక ఈ అంబులెన్సును ఎంతో పటిష్టం చేశామని సిబ్బందికి మెరుగైన తర్ఫీదు ఇచ్చామని తెలిపారు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని కూటమి ప్రభుత్వం ఏ రోజు నిర్లక్ష్యం చేయలేదన్నారు. 108, 104 వాహనాలు ఎంతో సజావుగా పనిచేస్తుంటే వాటిపై సాక్ష సహా మరికొన్ని మీడియా సంస్థలు తప్పుడు రాతలు రాస్తున్నాయన్నారు.జగన్మోహన్ రెడ్డి అర్థాత, ఆలోచనలేని మాటలతో రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం ఎంతో మెరుగుపడిందన్నారు. ఫలితంగా ఆరోగ్యాన్ని ప్రదేశ్ గా ఇప్పుడు అవతరించిందన్నారు. ఇంతకు ముందు అరకొర సేవలు అందించే 108 ,104 అంబులెన్సు ఇప్పుడు ఎంతో సురక్షతంగా నిరంతరంగా పనిచేస్తున్నాయన్నారు అంబులెన్సు నిర్వహణలో కనీస అనుభవం లేని అస్మదీ కంపెనీ అరబిందోకు ఏడేళ్ల పాటు 104 ,108 వాహనాల టెండర్లను అప్పణంగా కట్టబెట్టిన ఘనుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఆరోపించారు. ఆ బందిఖానా నుంచి అంబులెన్సుకు విముక్తి కలిగించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన యాడాదిన్నర కాలంలోనే అంబులెన్స్ వ్యవస్థను గాడిలో పెట్టి పనికిరాని అంబులన్స్ లకు మరమ్మత్తులు చేసి అవసరమైన చోట కొత్త వాహనాలు ఏర్పాటు చేసి జిపిఎస్, రియల్ టైం ట్రాకింగ్, మెడికల్ ఎక్విప్మెంట్ను అప్ డేట్స్ చేశామన్నారు .108 కాల్ సెంటర్ ఇప్పుడు పూర్తిగా ప్రొఫెషనల్ గా పనిచేస్తుందన్నారు. అంబులెన్స్ వాహనాల వ్యవస్థ ఎంతో చక్కటి పని విధానంతో నడుస్తుంటే వైసిపి పిచ్చిప్రేలాపనలకు ప్రజలు నవ్వుకుంటున్నారని వీరంకి గురుమూర్తి అన్నారు. కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ బోయిన రాజు రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బచ్చుల సుబ్రహ్మణ్యం కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు మోటు మర్రి వెంకట బాబా ప్రసాద్ గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శౌంఠి శివరామ ప్రసాద్ గౌడ్ మచిలీపట్నం పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాసు తదితరులు పాల్గొన్నారు



## వైరా 5 6 వార్డులలో సీసీ రోడ్లకు భూమి పూజ చేసిన రాందాస్ నాయక్





వైరా నేటి శుభోదయ: వైరాలోని వైరా జగ్గయ్యపేట ఆర్ అండ్ బి పాత కూరగాయల మార్కెట్ వద్ద నుండి వాసవి కళ్యాణ మండపం రోడ్డు వరకు రూ 85 లక్షల అంచనాతో సిసి రోడ్డు మరియు డ్రైన్ నిర్మాణానికి పాత కూరగాయలు మార్కెట్ ప్రాంతంలోరూ 45 లక్షల అంచనా తో కూరగాయలు మార్కెట్ షెడ్డు నిర్మాణానికి వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ ఆదివారం భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో ఈరోజు కాంగ్రెస్ అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు వార్డు మాజీ కౌన్సిలర్లుకార్యకర్తల సూచనల మేరకు ఈ అభివృద్ధి కార్యక్రమాలకు ఈరోజు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టామని అన్నారు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షమ పథకాలు అమలుపరుస్తూ దేశంలోనే ముందుందని ఆయన అన్నారు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించి గెలిపించాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు వైరా సొసైటీ మాజీ చైర్మన్ బోర్ర రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకటరెడ్డి నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములుటీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పురావురి శబరి నాథ్ వీరంశెట్టి సీతారాములు చెరుకూరి కిరణ్ కాంపాటి శేషగిరిరావు ఐదో వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ సూర్యదేవర వింధ్యరాణి రెండో మాజీ కౌన్సిలర్ బత్తుల గీత తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రాచమల్ల కవిత,భాస్కర్ జన్మదిన వేడుకలు



జనవరి 4 తలకొండపల్లి: నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామపంచాయతీలో స్థానిక ఎన్నికల్లో 1వ వార్డు సభ్యురాలుగా గెలిచిన రాచమల్ల కవిత,భాస్కర్ భారీ మెజారిటీతో గెలవడం జరిగింది. ఆదివారం కవిత జన్మదిన సందర్భంగా భాస్కర్ నివాసంలో దంపతులను ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేసిన వెల్జాల్ గ్రామ వార్డు సభ్యులు గోదా శ్రీరామ్,నాయకులు గోవర్ధన్ గౌడ్,అవినాష్ గౌడ్,రాఘవేదర్ గౌడ్ భాస్కర్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల బకాయిలను ఏక మొత్తంలో చెల్లించాలి

### పి ఆర్ పి ఏ టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మోతుకూరి మధు




ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులుగా పని చేసి ఉద్యోగ విరమణ చెందిన పెన్షనర్ల బకాయిలను ఏక మొత్తంలో చెల్లించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ పెన్షనర్ల అసోసియేషన్ ( పి ఆర్ పి ఏ టిఎస్) రాష్ట్ర అధ్యక్షులు మోతుకూరి మధు, ప్రధాన కార్యదర్శి కందుల వెంకట నరసయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఖమ్మంలో పిఆర్టియు భవన్లో ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ పెన్షనర్లకు చట్టబద్ధంగా రావాల్సిన గ్రాట్యూటీ, కమ్యుటేషన్, జిపిఎఫ్, జిఐఎస్ బకాయిలను గత ఏడాదిన్నరగా చెల్లించకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులతో సుమారు 35 మందికి పైగా చనిపోవడం బాధాకరమన్నారు. తీవ్ర అనారోగ్యం పాలైన వారు వైద్య చికిత్సకు డబ్బులు లేక, పిల్లలకు పెళ్లిళ్లు చేయలేక, కనీసం సొంత ఇల్లు కూడా కట్టుకోలేక మానసికంగా పెన్షనర్లు కుంగిపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఐదు డిఏలు పెండింగ్ లో ఉన్నాయని, పి ఆర్ సి ఊసే లేదని, ఆరోగ్య కార్డుల జారీ ఎండమావిగా మారిందని వారు పేర్కొన్నారు. పెన్షనర్ల బకాయిలు చెల్లించేందుకు తక్షణం గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పి ఆర్ పి ఏ రాష్ట్ర, జిల్లా బాధ్యులు కొండలరావు, యలమద్ది వెంకటేశ్వర్లు, సాధు లక్ష్మణరావు, ఎం సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడులు చేసిన ఎస్ఐ పుష్పాల రామారావు

వైరా నేటి శుభోదయ: వైరా ఇందిరమ్మ కాలనీ లో పేకాట స్థావరంపై స్థానిక ఎస్సై పుష్పాల రామారావు దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను మరియు రూ 3350/-నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ దాడులలో వైరా ఎస్సై రామారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో రోడ్డు భద్రతపై పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు

### -ట్రాఫిక్ ఏ సి పి వెంకట్ రెడ్డి







శామీర్ పేట, జనవరి 4:(**నేటి శుభోదయ**): రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రాణనష్టం తగ్గించాలనే లక్ష్యంతో, అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని షామీర్‌పేట, జగన్‌గూడ, తుమ్ముంట గ్రామాల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ట్రాఫిక్ ఏ సి పి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇటీవల చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాల వివరాలను ప్రజలకు తెలియజేస్తూ, ప్రమాదాలకు కారణమయ్యే నిర్లక్ష్య ధోరణులపై అవగాహన కార్యక్రమం చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రమాద దృశ్యాల వీడియోలు, చిత్రాలు, సమాచార ఫ్లెక్సీలను ప్రదర్శించి, వేగంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ వినియోగం వంటి తప్పిదాలు ఎంతటి ప్రమాదాలకు దారితీస్తాయో స్పష్టంగా వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి కారణమవుతుందని, రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తేనే కుటుంబాలు సురక్షతంగా ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో సీఐ శంకరయ్య, ఎస్సైలు కిషోర్, రాజశేఖర్, నవీన్ రెడ్డి పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు. గ్రామస్తులు తమ అనుమానాలను పోలీసులకు తెలియపరచి నివృత్తి చేసుకున్నారు .

# సంపద కోసమే వెనుజులా పై దాడి

### అమెరికా వైఖరిపై దేశ వ్యాప్త నిరసనలు
### కార్పొరేట్ల కోసమే ఎన్ఆర్ జిఈఎస్ లో మార్పు
### సభకు వెళ్లకపోతే రాజీనామా చేయాల్సిందే
### 18న చారిత్రిక సభ
### విలేకరుల సమావేశంలో సిపిఐ నేత డాక్టర్ కంకణాల నారాయణ




ఖమ్మం, నేటి శుభోదయ ::: సంపద కోసమే అమెరికా వెనుజులా పై దాడి చేసిందని ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వాలపై ట్రంప్ దాడి చేయటాన్ని యావత్ ప్రజలు ఖండించాలని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ కంకణాల నారాయణ కోరారు. మాదక ద్రవ్యాలు సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలు పస లేనివని వెనుజులాలోని ఆయిల్ సంపదను తమ వశం చేసుకునేందుకే ట్రంప్ వెనుజులా అధ్యక్షన్ని, ఆయన భార్యను బంధీలుగా చేశారన్నారు. ఆదివారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగిన మీడియా సమావేశంలో నారాయణ మాట్లాడుతూ వెనుజులాలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వం ఉందని చర్చించే అవకాశం ఉన్నా ఆ పని చేయకుండా ట్రంప్ ప్రపంచ పోలీస్ గా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. గతంలో అణు ఆయుధాల పేరు చెప్పి ఇరాక్పై దాడి చేసి సద్దాం హుస్సేనన్ను చంపేశారని ఆ తర్వాత అణు ఆయుధాల గురించి ఎందుకు వెల్లడించడం లేదని నారాయణ ప్రశ్నించారు. వెనుజులాపై దాడి భారత దేశానికి నష్టమని దీనిపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఆయిల్ ఎగుమతిని అడ్డంపెట్టుకుని భవిష్యత్తులో అమెరికా ఒత్తిడి తెచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రజాస్వామ్య దేశాలపై విదేశీ శక్తులు దాడి చేసే హక్కు లేదన్నారు. బిజెపి, గాంధీ, నెహ్రూలను చరిత్ర నుండి చెరిపివేయాలని చూస్తుందన్నారు. కార్పొరేట్ సంస్థల కోసమే కమ్యూనిస్టులు పోరాడి సాధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మార్పు చేయడం వెనక కుట్ర దాగి ఉందని ఆరోపించారు. గాంధీజీని భౌతికంగా చంపేసిన సంఘ్ పరివార్ అనుకూలురు ఇప్పుడు గాంధీ పేరు మార్చారన్నారు. 40 కుటుంబాల కోసం 28 లక్షల కోట్ల రూపాయల రాయితీ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం 85 కోట్ల మందికి 10 లక్షల కోట్లు ఖర్చు చేసేందుకు జంకుతుందని ఆయన తెలిపారు. 40 శాతం రాష్ట్రాలు భరించడం సాధ్యం కాదని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాలు చేతులు ఎత్తేశాయని తెలిపారు. జిఎస్టి రూపంలో దోపిడీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎన్ఆర్ఈజిఎస్ పథకం మార్పును ఉపసంహరించుకోవాలన్నారు. చంద్రబాబు నాయుడు సమర్థింపుతో ఉన్న కేంద్ర ప్రభుత్వాన్ని దెబిరించడం సరికాదని నిధుల కోసం డిమాండ్ చేయాలన్నారు. మూసీనది కలుషితంపై వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సిపిఐ ఆందోళన చేసిందని మూసీ ప్రక్షాళన ఇండ్లు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. శాసన సభను బైకాట్ చేసిన వారు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను చర్చించకుండా వేతనాలు పొందటం ఎలా సాధ్యమవుతుందన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంచాయతీ తగదని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చుని చర్చించాలని కోరారు. పోలవరం, బనకచర్ల సాధ్యం కాదని చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి ల గురుశిష్యుల కథ ముగిసిందన్నారు. తెలంగాణకు ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామాలను వదిలివేయాలని దీని వల్ల రెండు రాష్ట్రాలకు నష్టం లేదన్నారు.

### జనవరి 18న చారిత్రిక సభ

జనవరి 18న సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా చారిత్రిక సభ జరుగుతుందని నారాయణ తెలిపారు. లక్షలాది మందితో జరిగే ఈ సభలో దేశ విదేశీ ప్రతినిధులు హాజరు కానున్నారని 15 రోజుల పాటు ప్రచార కార్యక్రమాల్లో భాగంగా సభలు, సమావేశాలు, సదస్సులు జరుగుతాయన్నారు. కమ్యూనిస్టులు పురోగమించక తప్పదని మతోన్మాద శక్తులను అడ్డుకునే శక్తి కమ్యూనిస్టులకు మాత్రమే ఉందన్నారు. కమ్యూనిస్టులను అంతం చేయడం, సిద్ధాంతాన్ని కనుమరుగు చేయడం ఎవరి తరం కాదన్నారు. మతోన్మాదులకు కమ్యూనిస్టులంటే భయమని నారాయణ తెలిపారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే భూ పంపిణీ జరిగిందని, ప్రజలకు సంక్షమ కార్యక్రమాలు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. కమ్యూనిస్టులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జర్నలిస్టుల ఐక్యతకు మరింత బలం

### టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్- 2843) నగర కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు
### యూనియన్ కార్యాచరణపై విస్తృత చర్చ
### ఏకగ్రీవంగా కొత్త బాధ్యతల ఎంపిక

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్లూజేఎఫ్) ఉ హెచ్ 2843 ఖమ్మం నగర కమిటీ సమావేశం, జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి ఆధ్వర్యంలో, స్థానిక









బైపాస్ రోడ్ కార్యాలయం లో నిర్వహించబడింది. ఈ సమావేశంలో యూనియన్ కార్యాచరణ, సభ్యుల సమస్యలు, జర్నలిస్టుల హక్కులు, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు.



సంస్థను మరింత బలోపేతం చేసే దిశగా పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

### పలు కమిటీలకు ఏకగ్రీవ ఎన్నిక

సమావేశానంతరం వివిధ విభాగాలకు సంబంధించిన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా వీడియో గ్రాఫర్ అధ్యక్షులుగా అమరబోయిన ఉపేందర్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులుగా గంటెల కుమార్, టీబీజేఏ నగర అధ్యక్షనిగా వెంకట్, ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షుడిగా ఆంతోటి శ్రీనివాస్ ను సభ్యులు ఎన్నుకున్నారు.

### త్వరలో పూర్తిస్థాయి కమిటీల ప్రకటన

త్వరలోనే అన్ని విభాగాలకు సంబంధించిన పూర్తిస్థాయి కమిటీలను ప్రకటించనున్నట్లు యూనియన్ నాయకత్వం వెల్లడించింది. కొత్త కమిటీలతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మరింత దూకుడుగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

### కొత్త నాయకత్వానికి శుభాకాంక్షలు

బాధ్యతలు స్వీకరించిన నాయకులకు సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల సంక్షమం, హక్కుల సాధన కోసం సమిష్టిగా, ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సమావేశం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్ , టిబిజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, కాసోజు శ్రీధర్, సుధాగాని కరుణాకర్, కప్పల మధు గౌడ్, కందరపోయిన నాగకృష్ణ, వంగ పుంగమ గౌడ్, కొండల్, వెలుగోటి వెంకట్, కరాటే వేణు, నాయిని స్వాతి, రాంబాబు, తుమ్మలపల్లి శ్రీనివాస్, షేక్ సోందుమియా, మల్లెల శిల్ప, కుంభం రవికుమార్, గౌరవరపు జగదీష్, దుంపటి సందీప్, రమేష్, మందాడపు మనోహర్, సంతోష్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ లో ఈ నెల 11న మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్?

### రెండు వారాల్లో 125 మున్సిపాలిటీలకు ఎలక్షన్స్
### రిజర్వేషన్లపై డెడికేషన్ కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగా నిర్ణయం
### ఈ నెల 25వ తేదీ నాటికి ఎన్నికలు పూర్తయ్యే ఛాన్స్
### తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మున్సిపాలిటీలకు ఎన్నికల నిర్వహణ దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది

హైదరాబాద్, నేటి శుభోదయ ::: అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఈ నెల 11వ తేదీన ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం మెండుగా కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 125 మున్సిపాలిటీల్లో పాలక వర్గాల గడువు ముగియడంతో, అక్కడ వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు. షెడ్యూల్ విడుదలైన నాటి నుండి కేవలం రెండు వారాల వ్యవధిలోనే పోలింగ్ ప్రక్రియను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో అత్యంత కీలకమైన రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ ప్రస్తుతం తుది దశలో ఉంది. వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల పై అధ్యయనం చేస్తున్న డెడికేటెడ్ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం ముందడుగు వేయనుంది. ఈ కమిషన్ నివేదిక అందిన వెంటనే ఏయే స్థానాలను ఏ వర్గాలకు కేటాయించాలో నిర్ణయిస్తారు. రిజర్వేషన్ల విషయంలో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది. సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా రిజర్వేషన్లు కేటాయించడమే ఈ కమిషన్ ప్రధాన ఉద్దేశం. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే, ఈ నెల 25వ తేదీ నాటికి మొత్తం ప్రక్రియను ముగించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒకవేళ 11న నోటిఫికేషన్ వస్తే, నామినేషన్ల స్వీకరణ, ఉపసంహరణ, ప్రచారానికి తక్కువ సమయం కేటాయించి, నెలాఖరు లోపు కొత్త పాలక వర్గాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల స్థానిక సంస్థల్లో పాలన గాడిలో పడటమే కాకుండా, అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా ఉంటుందని భావిస్తున్నారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు వంటి ఏర్పాట్లలో యంత్రాంగం నిమగ్నమై ఉంది.

## ప్రజలంతా ఆనందోత్సవాలతో ఉండాలి

### కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



నేటి శుభోదయ: ప్రజలంతా ఆనందోత్సవాల మధ్య సుఖసంతోషాలతో జీవించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ మైలార్‌దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షులు గోద పాండు యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం తోకల శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నవ యూత్ క్లబ్ అధ్యక్షులు కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్‌రెడ్డి, కిరణ్, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నాయకత్వలోపం ఉంటే పార్టీ మనుగడకు ప్రమాదం..

### అభివృద్ధి పనులు..సేవలు అందిస్తే ఓట్లు వేయరా
### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని/మల్హరావు, జనవరి- 04 నేటి శుభోదయ: నాయకత్వలోపం ఉంటే పార్టీ మనుగడకే ప్రమాదంఏర్పడుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. మల్హర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మల్హర్ మండలానికి ఒక మంచి పేరు ఉందని, ఆనాడు మల్హర్‌రావు ప్రజల కోసం పని చేసి ప్రాణాలు అర్పించిన నాయకుడి పేరుగా నిలిచిపోయిందన్నారు. ఆనాడు టీడీపీకి కంచుకోటగా ఉన్న మల్హర్ మండలం బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగామారిందన్నారు. అయితే నాయకత్వలోపం మూలంగా ఈనాడు కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అనేక చోట్ల బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను బరిలో నిలుపలేదని, ఎక్కడైనా నిలిపితే వారికి వెన్నుపోటు పొడిచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు మల్హర్ మండలానికి సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాలు మంథనిలో ఉంటే కనీసం వాటిని తరలించడంలో అప్పటి పాలకులు విఫలం అయ్యారని, ప్రభుత్వ పనుల కోసం నిత్యం ఈ మండల వాసులు అనేక ఇబ్బందులు పడుతుండే వారని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మండల ఆఫీసులను ఇక్కడకు తరలించామన్నారు. అలాగే ఒక్క ఆరెవాగుపై బ్రిడ్జి తప్ప ఈనాడు నిర్మించిన అన్ని బ్రిడ్జిలు బీఆర్ఎస్‌హయాంలోనే నిర్మించామన్నారు. అభివృద్ధిపనులు, పథకాలు, సేవలు చేస్తే ఈ మండలంలో ఓట్లు వేయరా అని ఆయన ప్రశ్నించారు. తాడిచర్లను నిర్వీర్యం చేసి డేంజర్



జోన్ అంశాన్ని పట్టించుకోకుండా ఆ సమస్యకు పరిష్కారం చూపకుండా అధికారులతో మాట్లాడని స్థానిక ఎమ్మెల్యేకు ఓట్లు వేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. తాను అనేక గ్రామాలను అనుసంధానం చేస్తూ ఖమ్మంపల్లి బ్రిడ్జి నిర్మాణం చేసి కిషన్‌రావుపల్లి మీదుగా రోడ్డు నిర్మాణం చేసి భూపాలపల్లికి రవాణా సౌకర్యం కల్పించిన విషయం వాస్తవం కాదా అన్నారు. తాను అందుబాటులో ఉండటం లేదా లేక మీ సమస్యలను పట్టించుకోవడం లేదా అని ఆయన వాపోయారు. నాయకులు ఖచ్చితంగా పార్టీని కాపాడుకోవాలని, ఆ దిశగానే పనిచేయాలని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# దీక్షలా నిరుపేదల ఆరోగ్య రక్ష..

**సీఎం సహాయ నిధి చెక్కులు అందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కేశంపేట, కొత్తూరు, నందిగామ మండలాల్లో 114 మందికి పంపిణీ..**

**రూ.18,120000 చెక్కులు అందించిన ఎమ్మెల్యే**

**పేదల ఆరోగ్యానికి నిరంతరం భరోసాగా ఉంటామని హామీ**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 04: పేదల ఆరోగ్య రక్ష ఒక దీక్షల కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని, నిరంతరం పేదల ఆరోగ్యానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున సీఎం సహాయ నిధి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోట్ల రూపాయలు అందిస్తున్నారని ఆయన వెల్లడించారు.షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలో ఎవరికి ఏ ఆరోగ్య సమస్య వచ్చినా సహాయ నిధి కింద డబ్బులు చెల్లించామని, భవిష్యత్తులను ఇదే విధంగా కొనసాగుతామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేశంపేట పరిధిలో 46 మంది లబ్ధిదారులకు 18 లక్షల 80 వేలు, కొత్తూరు మండలంలో 32 మంది లబ్ధిదారులకు 13 లక్షల 95వేలు, నందిగామ మండలంలో 36 మంది లబ్ధిదారులకు 14 లక్షల 84 వేల 500 కలుపుకొని మొత్తం 18 లక్షల 12 వేల రూపాయలను చెక్కుల రూపంలో ఆయన చెల్లించారు. ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## సూదిని జైపాల్ రెడ్డి ఫ్యూచర్ సిటీని జిల్లాగా ప్రకటించాలి

**తలకొండపల్లి మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి.ఆరిఫ్**



జనవరి 4 తలకొండపల్లి:నేటిశుభోదయ: మాజీ కేంద్ర మంత్రి సూదిని జైపాల్ రెడ్డి ఫ్యూచర్ సిటీని జిల్లాగా ప్రకటించాలనీ తలకొండపలి మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి.ఆరిఫ్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ వెల్జాల్,ఇర్వేన్, గ్రామాలని మండలాలుగా ప్రకటించి జయపాల్ రెడ్డి పేరు మీద ఫ్యూచర్ సిటీ నీ జిల్లాగా ప్రకటించాలి ఆమనగల్ తాలూకా చేయాలి హైదరాబాదు నుంచి శ్రీశైలం,మరియు తిరుపతి,ఇలా వివిధ రాష్ట్రాలను, పట్టణాలకు వెళ్లే దారిలో కేంద్రీకృతమై ఉన్నది ఏర్పడితే మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందుతాయి, ఇక్కడున్న పేద బడుగు బలహీన గిరిజన విద్యార్థులు విద్యకు దగ్గరవుతారుఅభివృద్ధి చెందుతారు,ఆర్థికంగా ,రాజకీయంగా సామాజికంగా ఎదగడానికి దోహదపడుతుంది.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన వ్యక్తి అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు.ఈ అవకాశం ఉన్నప్పుడే మన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనీ మాజీ కేంద్రమంత్రి సూదిని జైపాల్ రెడ్డి ఫ్యూచర్ సిటీ జిల్లాగా ప్రకటించాల ఆరిఫ్ తెలిపారు.

## మంత్రి పొంగులేటికి శుభాకాంక్షల వెల్లువ



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల నుంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.



పాలేరు నియోజకవర్గ పర్యటన నిమిత్తం ఆదివారం హెలికాప్టర్‌లో విచ్చేసిన మంత్రికి ఐడీవోసీలోని హెలిపాడ్ వద్ద జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్ సాదర స్వాగతం పలికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికారులతో పాటు పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేయడంతో హెలిపాడ్ పరిసరాలు సందడిగా మారాయి.

## యాదగిరి కుటుంబానికి పరామర్శ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని సీనియర్ జర్నలిస్టులు కట్టెకోల నాగార్జున, మల్లికార్జున్ తండ్రి కట్టెకోల యాదగిరి ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారం యాదగిరి నివాసానికి వెళ్లి ఆయన



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాగార్జున, మల్లికార్జున్ ను పరామర్శించిన టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, ఖమ్మం సిటీ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, ఖమ్మం నగర కార్యదర్శి నంచర్ల జనార్ధనా చారి, జిల్లా నాయకులు మాధవరావు యెగినాటి తదితరులు ఉన్నారు.

## మంత్రి పొంగులేటి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు

**పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ, హౌసింగ్ శాఖ ల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఆదివారం మధ్యాహ్నం ఖమ్మం కలెక్టరేట్ లో హెలిపాడ్ వద్ద టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామనారాయణ, జిల్లా కార్యదర్శి మైసా పాపారావు, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, కార్యదర్శి నంచర్ల జనార్ధన చారి, జిల్లా నాయకులు మాధవరావు యెగినాటి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా బకాయిలపై సర్కార్ ఉక్కుపాదం, కట్టకపోతే ఆస్తులు జప్తు

**స్త్రీనిధి రుణ బకాయిలపై ప్రభుత్వం కఠిన నిర్ణయం**

**వసూళ్ల కోసం రెవెన్యూ రికవరీ చట్టం అమలుకు ఉత్తర్వులు**

**అప్పు కట్టని వారి ఆస్తులు జప్తు చేసి వేలం వేసే అధికారం**

**సభ్యురాలు కట్టకపోతే గ్రూప్‌లోని అందరిపైనా భారం**

హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణలో డ్వాక్రా సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కీలక హెచ్చరిక జారీ చేసింది. ముఖ్యంగా ః్త్రీనిధిః ద్వారా రుణాలు పొంది, నెలవారీ వాయిదాలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై కఠిన చర్యలకు సిద్ధమైంది. పేరుకుపోయిన మొండి బకాయిల వసూలు కోసం ప్రభుత్వం తనకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఃరెవెన్యూ రికవరీ చట్టాన్నిః అమలు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ అంశం ప్రాధాన్యత సంతరించుకుంది.

### ఏమిటీ ఃరెవెన్యూ రికవరీః చట్టం?

ప్రభుత్వానికి రావాల్సిన బకాయిలను వసూలు చేసేందుకు ఈ చట్టాన్ని ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగిస్తారు. దీని ప్రకారం రుణం చెల్లించని వారి ఆస్తులను జప్తు చేసే అధికారం అధికారులకు లభిస్తుంది. ఇళ్లు, భూములు వంటి స్థిరాస్తులతో పాటు ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకుని, వాటిని బహిరంగంగా వేలం వేస్తారు. ఆ వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని ప్రభుత్వం తన బకాయి కింద జమ చేసుకుంటుంది. ఈ చట్టం అమలుతో బకాయిదారులపై ఒత్తిడి పెంచి, వసూళ్లను వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

### జగిత్యాల జిల్లాలో తీవ్రమైన పరిస్థితి

ప్రస్తుతం జగిత్యాల జిల్లాలో ఈ సమస్య తీవ్రంగా ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు 60 వేల మందికి పైగా డ్వాక్రా సభ్యులు ఉండగా, వారికి ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 475 కోట్ల రుణాలు అందించింది. చాలామంది మహిళలు తమ వ్యాపారాల కోసం రూ. 30 వేల నుంచి రూ. 3 లక్షల వరకు రుణాలు తీసుకున్నారు. అయితే, జిల్లాలో వసూలు కావాల్సిన రూ. 101 కోట్లకు గాను కేవలం రూ. 78 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. దాదాపు రూ. 23 కోట్లు మొండి బకాయిలుగా పేరుకుపోవడంతో ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.

### ఒక్కరు కట్టకపోయినా అందరికీ చిక్కులు

ఈ చట్టంలో అత్యంత కీలకమైన అంశం ఒకటుంది. రుణం తీసుకున్న సభ్యురాలి పేరు మీద ఎలాంటి ఆస్తులు లేకపోతే, ఆ అప్పును తీర్చే బాధ్యత గ్రూప్‌లోని మిగిలిన సభ్యులపై పడుతుంది. అంటే, ఒకరు చేసిన పొరపాటుకు సంఘంలోని అందరూ బాధ్యత వహించాల్సి వస్తుంది. అవసరమైతే ఇతర సభ్యుల ఆస్తులను కూడా జప్తు చేసేందుకు ఈ చట్టం వీలు కల్పిస్తుంది. ఈ నేపథ్యంలో, సంఘంలోని మహిళలు పరస్పర సహకారంతో సకాలంలో రుణాలు చెల్లించేలా చూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే సెర్ప్, మెప్మా అధికారులు గ్రామాల్లో పర్యటించి బకాయిల చెల్లింపుపై అవగాహన కల్పిస్తున్నారు. అయినప్పటికీ స్పందన ఆశించిన స్థాయిలో లేకపోవడంతో, ప్రభుత్వ ఆదేశాల మేరకు కఠినంగా వ్యవహరించనున్నట్లు డీఆర్డీఏ అధికారులు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ల నుంచి కూడా అనుమతులు రావడంతో, త్వరలోనే జప్తు ప్రక్రియ ప్రారంభం కానుందని తెలుస్తోంది.

# ప్రభుత్వ అంబులెన్స్ ప్రైవేటు సన్మానాలకా?

**షాద్‌నగర్‌లో 108 డ్రైవర్ అత్యుత్సాహం!**

**షాద్‌నగర్‌లో బరితెగించిన అంబులెన్స్ డ్రైవర్**

**రోగి కోసం కాదు.. 'రాజకీయ' సత్కారం కోసం**

**అంబులెన్స్‌ను వ్యక్తిగత వాహనంగా మార్చేసిన డ్రైవర్!**

**వైద్య సేవలకు వెళ్లాల్సిన అంబులెన్స్..**

**నాయకుడు ముందు శాలువాతో ప్రత్యక్షం!**

**ప్రభుత్వ వాహనం దుర్వినియోగంపై**

**ప్రజల మండిపాటు.**

**ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడాల్సిన**

**అంబులెన్స్.. నేతగారి సేవలో తరించిన వైనం.**

**షాద్‌నగర్ పట్టణంలో చర్చనీయాంశంగా మారిన**

**డ్రైవర్ గణేష్ 'అతి' ఉత్సాహం.**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 04: ప్రాణాలను కాపాడాల్సిన 108 అంబులెన్స్, ఒక రాజకీయ నాయకుడిని సన్మానించడానికి వాహనంగా మారడం షాద్‌నగర్ పట్టణంలో చర్చనీయాంశమైంది. అత్యవసర సేవలకు వినియోగించాల్సిన ప్రభుత్వ వాహనాన్ని తన సొంత అవసరాలకు వాడుకుంటూ ఓ అంబులెన్స్ డ్రైవర్ వ్యవహరించిన తీరుపై స్థానికులు మండిపడుతున్నారు.

### అసలేం జరిగింది?....

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో గణేష్ అనే 108 అంబులెన్స్ డ్రైవర్, స్థానికంగా ఉన్న ఒక కాంగ్రెస్ నాయకుడిని శాలువాతో సత్కరించి పూలమాల వేయాలని నిర్ణయించుకున్నాడు. అయితే, దీనికోసం అతను ఎంచుకున్న మార్గం విస్మయానికి గురిచేసింది. విధుల్లో ఉండాల్సిన ు+ 08 ు 5082 నెంబర్ గల ప్రభుత్వ అంబులెన్స్‌ను తీసుకొని నేరుగా షాద్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నాడు. సదరు నాయకుడిని కలిసి సన్మానం చేసేందుకు ప్రయత్నించగా, అక్కడ ఉన్న నాయకుడు cఇక్కడ వద్దు తమ్ముడు, నేను నందిగామ గ్రామానికి వస్తాను, అక్కడే కలుద్దాంc అని చెప్పడంతో.. డ్రైవర్ గణేష్ తిరిగి అంబులెన్స్‌ను తీసుకొని అక్కడి నుండి వెళ్లిపోయాడు.

### వ్యవస్థపై విమర్శల జడివాన

నిమిషాల వ్యవధిలో ప్రాణాలు కాపాడాల్సిన అంబులెన్స్, ఇలా రాజకీయ పనుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగడం డ్రైవర్ యొక్క బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోంది , అంబులెన్స్ ఇలా ప్రైవేటు పనులకు వెళ్లిన సమయంలో ఎవరికైనా ప్రమాదం జరిగి ఉంటే బాధ్యత ఎవరిది? ప్రభుత్వ ఇంధనాన్ని, వాహనాన్ని సొంత పనులకు వాడుకోవడం నిబంధనలకు విరుద్ధం. 108 సేవలను పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవైపు అంబులెన్స్‌లు సకాలంలో రాక రోగులు ఇబ్బంది పడుతున్న తరుణంలో, ఇలాంటి ఘటనలు 108 సేవలపై ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సదరు డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమంలో విద్యార్థినులు






ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ సాంఘిక సంక్షమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం వారు ఎన్ ఎస్ ఎస్ -యూనిట్ - స్పెషల్ క్యాంపు లో భాగంగా ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో క్యాంపు ప్రారంభ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సునీత, కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ టి.శశికళ, ఎన్ఎస్ఎస్ సభ్యులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశానికి సేవ చేయడానికి ప్రతిఒక్కరు ముందుకు రావాలని, సేవా భావాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ అవకాశం కల్పించిన కాకతీయ యూనివర్సిటీ కి, తమ విద్యార్థులకు ఆతిథ్యం ఇచ్చిన ఎదులాపురం జడ్పీఎస్ఎస్ పాఠశాల వారికి, ఎదులాపురం గ్రామ కమిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## శీలం మధు గారిని పరామర్శించిన

**గాదె వెంకటేశ్వరరావు(జీవిఅర్)**



విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేట మండల పుట్రెల గ్రామపంచాయతీ మెయిన్ రోడ్ నందు నివాసం ఉంటున్న శీలం మధు గారు ఆరోగ్యసమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారిని కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారితో కొంతసేపు ముచ్చటించి ప్రభుత్వం మీకు అన్ని రకాలుగా అండగా ఉంటుందని మీరు ఆరోగ్యంగా ఉండాలని మీరు త్వరగా కోలుకొని మా అందరిలో కలిసిమెలిసి తిరగాలని ధైర్యం చెప్పి కుటుంబం సభ్యులు అధైర్యపడవద్దాన్ని భరోసా ఇచ్చిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు విసన్నపేట మండలం తెలుగుదేశం పార్టీ కోశాధికారి గాదె వెంకటేశ్వరరావు(జీవిఅర్), మరియు సత్యనారాయణ, గాదె శ్రీనివాసరావు,శ్యాము తదితరులు పాల్గొన్నారు

## 18న ఖమ్మంలో సిపిఐ భారీ సభ : దొండపాటి రమేష్



కొణిజర్ల, నేటి శుభోదయ ::: ఈనెల 18వ తారీకు ఖమ్మంలో జరిగే సిపిఐ 100 ఏళ్ళ వసంతాల భారీ బహిరంగ సభ ను కొణిజర్ల మండలం నుంచి భారీ ఎత్తున ప్రజలు జయప్రదం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ జడ్పిటిసి సభ్యులు దొండపాటి రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దగోపతి గ్రామంలో పిడియాల శీను అధ్యక్షతన జరిగిన సిపిఐ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఒకే ఎరుపురంగు ఒకే కొడవలి గుర్తు వందేళ్ళ నుండి ఎలాంటి మార్పు లేకుండా ఎంతో ఆదర్శంగా ఎన్నో పోరాటాలు త్యాగాలతోని అనేక విజయాలు సాధించి సిపిఐ దేశవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రజలతోని ఈనెల 18న ఖమ్మం లో కదం తొక్కుతూ సిపిఐ గొప్ప సభ జరుగుతుందని వారు తెలిపారు. రైతులు వ్యవసాయ కార్మికులు నిరుద్యోగులు మహిళలు విద్యార్థులు అసంఘటిత రంగ కార్మికులు కల్లుగీత కార్మికులు ఆదివాసులు రిటైర్మెంట్ ఉద్యోగులు అవుట్సోర్స్ ఉద్యోగులు ఉపాధి హామీ కూలీలు అన్ని వర్గాల ప్రజలు ఈ సభలో పాల్గొని తమ తమ సమస్యలను ఈ సభ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి కళ్ళు తెరిపించే విధంగా కదిలి తరలి రావాలని వారు పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటింటికి వెళ్లి సిపిఐ వందేళ్ళ సభకు ఆహ్వానించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు పిట్టల రాంబాబు, పిడియాల శ్రీను, సెలవరాజు నాగేశ్వరరావు, చింతల మల్లయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర ను జెండా ఊపి స్వాగతం పలికిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరా నేటి శుభోదయం : శ్రీ భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని అఖిల భారత దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న భగవాన్ సత్యసాయి ప్రేమ ప్రవాహినిరథయాత్ర ఉదయం 12 గంటలకు వైరాకు చేరుకుంది. ఇ రథయాత్రను స్థానిక శాసన సభ్యులు రాందాస్ నాయక్ శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ జిల్లా సమితి సభ్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ జండా ఊపి స్వాగతం పలికారు. అంగరంగ వైభవంగా కోలాటాలుతో బతుకమ్మలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ సత్యసాయి సేవలు మరువలేనివని ప్రజల అవసరాలు నిమిత్తం ఆయన చేసిన అనేక సేవా కార్యక్రమాలు మర్చిపోలేనివని ఈ సందర్భంగా పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆశీర్వాదాలు ప్రజలందరికీ కలగాలని తద్వారా ఆయన బోధనలు ప్రవచనాలను ప్రచారాలకు తీసుకురావాలని సూచించారు ఈరోజు ఈ మహా రథయాత్ర ప్రారంభించి ఇటువంటి పుణ్య కార్యక్రమం చేపట్టటం నా అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శతజయంతి ఉత్సవాల రోజున రాష్ట్ర ప్రభుత్వం కూడా బాబా వారి శత జయంతి ఉత్సవాలను అధికారికంగా చేపడతామని తెలియజేశారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ రథయాత్ర శ్రీ హరి హర సుత అయ్యప్ప క్షేత్రం నుండి మధిర క్రాస్ రోడ్డు వరకు కొనసాగింది ఈ రథయాత్రలో సత్య సాయి సేవ సమితి కార్యవర్గ సభ్యులు సమితి కన్వీనర్లు సమితి కార్యవర్గ సభ్యులు భజన మండల కన్వీనర్లు యాక్టివ్ సభ్యులు యూత్ సభ్యులు మహిళా సభ్యులు మరియు శ్రీ సత్య సాయి జిల్లా సంస్థల నిర్వాహకులు భక్తులు కన్యధారి హనుమాయమ్మ వేద పాఠశాల మాత రాధికా కామేశ్వరి ముళ్ళపాటి సీతారాములు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు చింతలపూడి వెంకటేశ్వరరావు తోటకూర శ్రీకాంత్ చింతోజు నాగేశ్వరరావు చెరుకూరి శ్రీనివాసరావు కన్యధారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు







Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620